RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
# లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి
LGTV
ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,217 | పేజీలు -12 | మంగళవారం - 01 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

## 1,000 రోజుల ప్రజాపాలనపై సర్కారు ప్రగతి నివేదిక

### యువతకు ఉద్యోగాలు-నైపుణ్యాలకు కొత్త వేదిక

- ★ సామాజిక న్యాయానికి పెద్దపీట
- ★ రైతులు, మహిళలు, యువతకు భరోసా
- ★ 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ★ ఆర్థిక ప్రగతి.. వ్యవసాయంలో నం.1
- ★ ప్రభుత్వ బడులకు కొత్త రూపం




హైదరాబాద్: '2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యం. క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధి వలయాలతో హైదరాబాద్ నుంచి గ్రామీణ తెలంగాణ వరకు సమగ్ర అభివృద్ధి దిశగా మిగతా 2 లో

## హుస్నాబాద్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

### రూ. 15 కోట్లతో నిర్మించనున్న వసతి గృహ భవనాలకు మంత్రి శంకుస్థాపన

- ఏడాది క్రితం ప్రారంభించిన ఈ కళాశాలలో ప్రవేశాల సంఖ్య 175కు పెరిగింది
- మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త కోర్సులను తీసుకొస్తున్నారు
- వచ్చే విద్యా సంవత్సరంలో కళాశాల హాస్టల్ భవనాల నిర్మాణాలను పూర్తి చేస్తాం



హుస్నాబాద్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దన్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ సమీపం ఉమాపూర్‌లోని శాతవాహన ఇంజినీరింగ్ కళాశాలకు సంబంధించి మిగతా 2 లో




## మోదీకి ఉజ్బెకిస్థాన్ పురస్కారం.. బాబర్‌ను గుర్తుచేసిన ఒవైసీ

ప్రధాని మోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పురస్కారం
మొఘల్ చక్రవర్తి బాబర్ పుట్టిన దేశమే ఇదని గుర్తుచేసిన ఒవైసీ
బాబర్‌ను విమర్శించే బీజేపీకి ఇదే నా అభినందనలంటూ వ్యంగ్యం
ఇరు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంపై ఒప్పందం



### ఆ ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున సాయం సీఎం చంద్రబాబు

- చిలకలూరిపేట రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం
- సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ మిగతా 2 లో

### విశాఖకు ఏఐజీ.. రూ.2,000 కోట్లతో వెయ్యి పడకల హాస్పిటల్.. మంత్రి లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన



- విశాఖలో ఏఐజీ హాస్పిటల్ నిర్మాణానికి మంత్రి లోకేశ్ శంకుస్థాపన
- ఈ ప్రాజెక్టు ద్వారా 9 వేల మందికి ఉపాధి అవకాశాలు
- రెండు దశల్లో నిర్మాణం.. 2028 నాటికి తొలి దశ పూర్తి మిగతా 2 లో

## ప్రజాచైతన్యం పేరుతో మరో ఉద్యమానికి సన్నద్ధం కావాలి

### సెప్టెంబర్ 2 నుంచి కాంగ్రెస్ మోసాలపై నిరసనలు

- పార్టీ శ్రేణులకు మాజీమంత్రి హరీశ్ దిశానిర్దేశం
- కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల్లో చేసిన మోసాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకుపోవాలి
- మళ్లీ కేసీఆర్ రావాలి అని ప్రజలు కోరుకుంటున్నారు



సిద్దిపేట: సిద్దిపేట గడ్డ నుంచి కాంగ్రెస్ వెయ్యి రోజుల మోసపాలనపై ప్రజాచైతన్యం పేరుతో మరో ఉద్యమానికి సన్నద్ధం కావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం మిగతా 2 లో




### నిర్మలా సీతారామన్ జీ20 పర్యటన

ఇరాన్, చైనా అంశాలపై దృష్టి

- అమెరికాలో జరుగుతున్న జీ20 సమావేశాల్లో పాల్గొంటున్న నిర్మలా సీతారామన్
- ఇరాన్ సంక్షోభం, ఇంధన భద్రతపై భారత్ ప్రధానంగా దృష్టి
- అంతర్జాతీయ వాణిజ్య ఉద్రిక్తతలు, చైనా దిగుమతులపై ఆందోళన
- భారత్‌ను ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా ప్రమోట్ చేసే ప్రయత్నం

## నల్లమల గిరుల నుంచి పరుగులు పెట్టిన కృష్ణమ్మ

### వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించిన సీఎం చంద్రబాబు..

- 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న మూడు జిల్లాల ప్రజల కల సాకారం
- పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు తొలిదశను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- దోర్నాల వద్ద కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు, జలహారతి
- తొలి దశలో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు
- ప్రారంభోత్సవానికి భారీగా హాజరైన రైతులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు



అమరావతి: ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల మూడు దశాబ్దాల కల సాకారమైంది. పశ్చిమ ప్రకాశంలోని కరవు పీడిత ప్రాంతాలకు జీవనాడిగా భావిస్తున్న పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా మిగతా 2 లో

### నేపాల్‌లో వరద విలయం.. 900 దాటిన మృతుల సంఖ్య





వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు సామూహికంగా మృతదేహాల ఖననం
దాదాపు 4,200 మంది గల్లంతు.. వారిలో 592 మంది విదేశీయులు
జల విద్యుత్ ప్రాజెక్టు టన్నెళ్లలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు తీవ్ర యత్నాలు

## వెలిగొండతో వెలుగులు.. ఇది నినాదం కాదు, మా విధానం

### 30 ఏళ్ల కలను సీఎం చంద్రబాబు నిజం చేశారని ప్రశంస

- వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభంపై మార్కాపురం ప్రజలకు మంత్రి లోకేశ్ అభినందనలు
- కరవు, ఫ్లోరైడ్ సమస్యలకు ఈ ప్రాజెక్ట్‌తో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ధీమా
- ప్రాజెక్ట్ కోసం త్యాగాలు చేసిన నిర్వాసితులకు ప్రత్యేక ధన్యవాదాలు



అమరావతి: దశాబ్దాల కల సాకారమవుతున్న చారిత్రక సందర్భంలో మార్కాపురం జిల్లా ప్రజలకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి మిగతా 2 లో

## నేపాల్ విపత్తుకు కారణం ఇదే..




నేపాల్‌లో కుప్పకూలిన భారీ హిమానీనదం
డ్రోన్ వీడియోలో రికార్డైన ప్రళయ దృశ్యాలు
వరదల కారణంగా నేపాల్, టిబెట్‌లో వందల మంది మృతి
వేలాది మంది గల్లంతు, కొనసాగుతున్న సహాయక చర్యలు
హిమాలయాల్లో పెరుగుతున్న ప్రమాదాలకు ఇదో సంకేతమన్న నిపుణులు

లోకల్ గైడ్
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
ద్విభాషా దినపత్రిక



# 1,000 రోజుల ప్రజాపాలనపై సర్కారు ప్రగతి నివేదిక

హైదరాబాద్: '2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యం. క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధి వలయాలతో హైదరాబాద్ నుంచి గ్రామీణ తెలంగాణ వరకు సమగ్ర అభివృద్ధి దిశగా కార్యాచరణను అమలుచేస్తున్నాం' అని నివేదికలో స్పష్టంచేసింది. అంతర్జాతీయ ప్రగతిని ప్రస్తావించింది. "1,000 రోజుల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యమిచ్చాం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను పునర్నిర్వచించడం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేయడం, రైతులు-మహిళలు-యువతకు భరోసా కల్పించడం, రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావడం, భవిష్యత్తు తెలంగాణకు ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడంలో".. కొత్త అధ్యాయాన్ని నమోదు చేశాం" అని ప్రభుత్వం పేర్కొంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో.. ప్రజా ప్రభుత్వం సెప్టెంబరు 1న 1,000 రోజుల మైలురాయిని చేరుకుంటున్న నేపథ్యంలో.. 'ప్రగతి నివేదిక'ను ఆదివారం విడుదల చేసింది.

మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత ప్రయాణాలతో మహిళలకు దాదాపు రూ.11 వేల కోట్ల ప్రయాణ వ్యయం ఆదా అయింది. గృహజ్యోతి కింద 53 లక్షలకుపైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్, 4.54 లక్షల మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.60,487 కోట్ల రుణాలు, రూ.1,900 కోట్ల వడ్డీ రాయితీ అందించాం. 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులిచ్చాం. నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నాం. కొత్తగా 2.25 లక్షల మందికి పింఛన్లు ఇచ్చాం. తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తున్నాం.అర్హులకు ఇంటినిర్మాణానికి రూ.5 లక్షల సహాయం ఇస్తున్నాం.

రాష్ట్రవ్యాప్తంగా సర్వే నిర్వహించి కులాల వారీ సామాజిక స్థితిగతులు వెల్లడించాం. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం 59 ఎస్సీ ఉపకులాలను 3గ్రూపులుగా వర్గీకరించి, ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ ఘనత వహించింది. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42% రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. 12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల సవరణతో కోటి 11 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం చేకూరింది. గిగ్ కార్మికుల కోసం ప్రత్యేక చట్టం తెచ్చాం.

2025-26లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరింది. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే దాదాపు 91 శాతం అధికం. సంక్షేమాన్ని కొనసాగిస్తూనే పెట్టుబడులు, ఉపాధి, మౌలిక సదుపాయాలు, సాంకేతిక రంగాల విస్తరణతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వచ్చింది. రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీ చేసి 25 లక్షలకుపైగా రైతు కుటుంబాలకు ఊరటనిచ్చాం. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకుపైగా పెట్టుబడి సాయం అందించాం. రైతు సంక్షేమానికి రూ.1.68 లక్షల కోట్ల వ్యయం చేశాం. వరి సాగు, ఉత్పత్తిలో దేశంలో నంబర్-1గా నిలిచింది తెలంగాణ. కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర న్యాయమైన వాటా కోసం రాజీలేని పోరాటం చేస్తున్నాం.

72 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టాం. యువతలో నైపుణ్యం పెంపొందించే లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని స్థాపించాం. 65 ప్రభుత్వ ఐటీఐలు, 57 పాలిటెక్నిక్ కాలేజీలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. గోషామహల్‌లో నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టాం. 2023 డిసెంబరు 7 నుంచి 2026 ఆగస్టు 12 వరకు ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా 5,18,186 మందికి రూ.2,526.12 కోట్ల సాయం అందించాం. సీఎంఆర్ఎఫ్ వైద్య రీయింబర్స్‌మెంట్ ద్వారా 4,78,789 మంది పేద రోగులకు రూ.1,635.34 కోట్లు.. 39,712 మందికి రూ.798.41 కోట్ల ఎల్‌ఓసీలు ఇచ్చి ఆదుకున్నాం. కేంద్రం ప్రకటించే పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో తెలంగాణ 28వ స్థానం నుంచి 18వ స్థానానికి పురోగతి సాధించింది. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మిస్తున్నాం. ఇప్పటికే 105 మంజూరుచేశాం. 22 లక్షలకుపైగా విద్యార్థులకు అల్పాహారం, పాలు, పోషకాహారం ఇస్తున్నాం.

# విశాఖకు ఏఐజీ.. రూ.2,000 కోట్లతో వెయ్యి పడకల హాస్పిటల్..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ వైద్య రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ఆసియాలోనే ప్రసిద్ధి గాంచిన ఏఐజీ (ఏఐజీ) హాస్పిటల్స్ ఇప్పుడు విశాఖపట్నంలో కొలువుదీరనుంది. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ మెగా హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విశాఖ ఆనందపురం మండలం ఎండాడ వద్ద ఏఐజీ హాస్పిటల్స్ ఛైర్మన్, ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డితో కలిసి మంత్రి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

**రూ.2,000 కోట్ల పెట్టుబడి, 9,000 ఉద్యోగాలు**

విశాఖలో నెలకొల్పనున్న ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కోసం ఏఐజీ యాజమాన్యం ఐదేళ్లలో దశలవారీగా రూ.2,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. నిర్మాణం పూర్తయితే వెయ్యి పడకల సామర్థ్యంతో ఇది ఉత్తరాంధ్రలోనే అతిపెద్ద వైద్య కేంద్రాల్లో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 9,000 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇది ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడగలదని అంచనా వేస్తున్నారు.

**రెండు దశల్లో నిర్మాణం.. ప్రపంచ స్థాయి సేవలు**

హాస్పిటల్ నిర్మాణాన్ని రెండు దశల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశలో 650 పడకల సామర్థ్యంతో 2028 అక్టోబర్ నాటికి సేవలు ప్రారంభించాలని భావిస్తున్నారు. మిగిలిన 350 పడకలను రెండో దశను ఆ తర్వాత రెండేళ్లలో పూర్తి చేస్తారు. మొత్తం 9 ఎకరాల విస్తీర్ణంలో హాస్పిటల్ క్యాంపస్, 2.5 ఎకరాల్లో నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏఐజీ తరహాలోనే ఇక్కడ కూడా 8 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, 50కి పైగా వైద్య విభాగాలతో ప్రపంచ స్థాయి సేవలు అందించనున్నారు. కేవలం వైద్య సేవలే కాకుండా ఒకేచోట శిక్షణ, పరిశోధన, రోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సదుపాయాలతో ఒక సంపూర్ణ హెల్త్ కేర్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయనున్నారు.

**ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం**

శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి లోకేశ్‌కు ఏఐజీ హాస్పిటల్స్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం భూమి పూజ నిర్వహించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆసుపత్రి నిర్మాణ ప్రణాళికలు, భవిష్యత్ సేవలకు సంబంధించి రూపొందించిన ప్రత్యేక ఆడియో విజువల్ (ఏవీ)ను మంత్రి వీక్షించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే గణబాబు, ఏఐజీ వైస్ ఛైర్మన్ పీవీఎస్ రాజు, డైరెక్టర్ జీవీ రావు, సీఈవో సామ్ రిజ్వీ, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చీ సహా పలువురు ఉన్నతాధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.


## వెలిగొండతో వెలుగులు.. ఇది నినాదం కాదు,
# మా విధానం: మంత్రి నారా లోకేశ్

అమరావతి: దశాబ్దాల కల సాకారమవుతున్న చారిత్రక సందర్భంలో మార్కాపురం జిల్లా ప్రజలకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నేడు వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంత దశ, దిశ మారబోతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "వలసల కష్టాలకు సెలవు చెబుతూ, అభివృద్ధికి స్వాగతం పలుకుతున్న మార్కాపురం జిల్లా ప్రజలకు వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు" అని తన సందేశాన్ని ప్రారంభించారు. దాదాపు 30 ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న కలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిజం చేస్తున్నారని కొనియాడారు. తీవ్ర కరవుతో అల్లాడుతున్న ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడంతో పాటు దశాబ్దాలుగా ప్రజలను పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్ భూతం నుంచి విముక్తి కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని వివరించారు. "వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కేవలం సాగునీరే కాకుండా ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతాం. తాగు, సాగు నీటి లభ్యతతో ఈ ప్రాంతంలో ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించి రైతుల ఆదాయాన్ని పెంచుతాం" అని లోకేశ్ తెలిపారు. ఈ బృహత్తర ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించి, తమ భూములను, గ్రామాలను త్యాగం చేసిన నిర్వాసితులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో ప్రజా ప్రభుత్వం ఉక్కు సంకల్పంతో పనిచేస్తోందని లోకేశ్ స్పష్టం చేశారు. "ప్రజలకు మంచి చేయడం ద్వారా వారి అభిమానాన్ని పొందడమే మేం కోరుకునే అసలైన క్రెడిట్. 'వెలిగొండ జలసిరులు-అభివృద్ధికి రెక్కలు' అనేది కేవలం నినాదం కాదు, అది కూటమి ప్రభుత్వ విధానం" అంటూ ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. వెలిగొండ జలాలతో ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## మోదీకి ఉజ్బెకిస్థాన్ పురస్కారం..
# బాబర్‌ను గుర్తుచేసిన ఒవైసీ

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పురస్కారం లభించడంపై ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మొఘల్ సామ్రాజ్య స్థాపకుడు బాబర్ పుట్టిన దేశం నుంచి ప్రధానికి ఈ గౌరవం దక్కడాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ బీజేపీ, సంఘ్ పరివార్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ పరిణామంపై బీజేపీకి శుభాకాంక్షలు తెలుపుతున్నానని, ఇది వారికి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయమని ఒవైసీ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. "భారత్‌కు బాబర్ ఏ దేశం నుంచి వచ్చాడో, అదే దేశం ఇప్పుడు మన ప్రధానమంత్రికి పురస్కారం ఇచ్చి గౌరవించింది. దీనికి బీజేపీకి నా అభినందనలు" అని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఉజ్బెకిస్థాన్‌లోని ఫెర్గానా లోయకు చెందినవాడే బాబర్ అని ఒవైసీ గుర్తుచేశారు. తరచూ తమ రాజకీయ విమర్శల్లో బాబర్ పేరును ప్రస్తావించే సంఘ్ పరివార్, ఆరెస్సెస్ మద్దతుదారులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. "మీరు బాబర్ పేరుతో ఎన్నో రకాలుగా దూషించారు, అవమానించారు. కానీ ఇప్పుడు అదే దేశ ప్రజలు మీకు అవార్డు ఇచ్చి గౌరవిస్తున్నారు. ఇకనైనా బాబర్ పేరుతో చేసే విమర్శలు ఆగిపోతాయని ఆశిస్తున్నా" అని ఒవైసీ పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఉజ్బెకిస్థాన్ వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీకి ఆ దేశ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్ 'ఓలీ దరజలీ దోస్తిక్' (ఆర్డర్ ఆఫ్ ఫ్రెండ్‌షిప్) పురస్కారాన్ని ప్రదానం చేశారు. విదేశీ నేతలకు ఇచ్చే ఇది ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పౌర పురస్కారం. ఈ అవార్డును భారత్-ఉజ్బెకిస్థాన్ మధ్య ఉన్న బలమైన స్నేహ బంధానికి అంకితమిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఈ పర్యటనలో ఇరు దేశాల సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచడంతో పాటు వాణిజ్యం, ఇంధనం వంటి రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి గుర్తింపుగా ప్రధాని మోదీ గతంలోనూ పలు దేశాల నుంచి అత్యున్నత పురస్కారాలు అందుకున్న విషయం తెలిసిందే.

# ప్రజాచైతన్యం పేరుతో మరో ఉద్యమానికి సన్నద్ధం కావాలి



సిద్దిపేట: సిద్దిపేట గడ్డ నుంచి కాంగ్రెస్ వెయ్యి రోజుల మోసపాలనపై ప్రజాచైతన్యం పేరుతో మరో ఉద్యమానికి సన్నద్ధం కావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. సెపటటంబర్ 2 నుంచి పార్టీ ఆధ్వర్యంలో వారంపాటు చేపట్టనున్న నిరసన కార్యక్రమాల గురించి చర్చించారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల్లో చేసిన మోసాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని, ఇదే విషయాన్ని ప్రజల్లో ఎండగట్టేలా ప్రతీ కార్యకర్త ఒక సైనికుడి తరహాలో ముందుకు రావాలని సూచించారు. మళ్లీ కేసీఆర్ రావాలి అని ప్రజలు కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆచరణ కాని హామీలను ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించి ప్రజలను మోసం చేసిందని హరీశ్ మండిపడ్డారు. హామీల అమలు విఫలంతోపాటు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అవినీతి అక్రమాలపై ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హామీల బకాయిలను మరోసారి బాకీ కార్డుల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. 3న వ్యవసాయ రంగంలో కాంగ్రెస్ వైఫల్యాలను, 4న పెన్షన్ మహిళలకు రూ.2,500 హామీ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర అంశాలపై వంటావార్పు, 5న జాబ్ కేలండర్, నిరుద్యోగం అంశంపై నిరసన, విద్యార్థులకు రూ.12 వేల కోట్ల ఫీజు బకాయిలు, ప్రభుత్వ నిర్లక్ష్యం, తదితర అంశాలపై విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళ్లాలని పిలుపునిచ్చారు. 6న సిద్దిపేట పట్టణంలో భారీ ఆటో ర్యాలీ, 7న ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు చేయాలని సూచించారు. నిరసన కార్యక్రమంలో అన్ని వర్గాలను భాగస్వామ్యం చేయాలని హరీశ్ స్పష్టం చేశారు.

# కుటుంబ పాలన నుంచి ప్రజా పాలన వైపు..

హైదరాబాద్: గత భారాస పాలనలో అధికారం ఒక వ్యక్తి, ఒక కుటుంబం చేతుల్లో కేంద్రీకృతమై ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనపడ్డాయనీ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాపాలనను పునరుద్ధరించామని భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకోవడం ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గత పదేళ్లలో మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రతిపక్షాలు, సామాన్య ప్రజల గొంతుకకు విలువ లేకుండా పోయిందనీ.. సచివాలయాన్ని ప్రజలకు అందుబాటులో లేకుండా చేశారని, ప్రశ్నించే వారిని శత్రువులుగా చూశారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.42 కోట్ల మందికి ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచిత సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. సంక్షేమానికి ప్రాధాన్యం: 'మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు వంటి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రూ.5 లక్షల చొప్పున సాయం అందిస్తున్నాం. రూ.2 లక్షల వరకు పంటరుణాల్ని మాఫీ చేసి దాదాపు 25 లక్షల మంది రైతులను రుణవిముక్తులను చేశాం. రైతు భరోసాను ఎకరానికి రూ.12 వేలకు పెంచాం. భారీగా ధాన్యం కొనుగోళ్లతోపాటు సన్నవడ్లకు బోనస్ అందించాం. దాదాపు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. గత ప్రభుత్వం మిగిల్చిన భారీ అప్పులు, బడ్జెట్ వెలుపలి రుణాలు, పెండింగ్ బకాయిలు, అసంపూర్తి ప్రాజెక్టులతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒత్తిడిలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తోంది' అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు.

# నాన్న స్వప్నం సాకారం కావడం సంతోషంగా ఉంది..

అమరావతి: నాన్నగారి స్వప్నమైన వెలిగొండ ప్రాజెక్టు సాకారం కావడం ఎంతో సంతోషంగా ఉంది. ఆ మహాయజ్ఞంలో భాగస్వామిని కావడం.. మా ప్రభుత్వ హయాంలో అత్యంత క్లిష్టమైన జంట సొరంగాలను పూర్తిచేసి జాతికి అంకితం చేయడం.. ఇవాళ వాటి ద్వారా కృష్ణా జలాలు ప్రవహించడం నాకు ఎంతో సంతృప్తినిస్తోంది. రక్షిత మంచినీరు లేక ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్న లక్షలాది కుటుంబాలకు, సాగునీటి కోసం ఎదురు చూస్తున్న రైతులకు వెలిగొండ ఒక సంజీవని. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ చరిత్రను మార్చేలా కొన్నాళ్లుగా సీఎం చంద్రబాబు చేస్తున్న ప్రచారం, ఎల్లో మీడియా చేస్తున్న హడావుడి.. క్రెడిట్ చోరీ యత్నాలపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు చరిత్ర చాలా స్పష్టం.. శిలాఫలకం మాత్రమే మీది.. సంకల్పం, సమగ్ర నిర్మాణం వైఎస్సార్ గారిది.. కీలక జంట సొరంగాలు పూర్తి చేసిన ఘనత మా ప్రభుత్వానిది.. ఇప్పుడు జరుగుతున్నది మీ క్రెడిట్ చోరీ' అంటూ సీఎం చంద్రబాబుపై ధ్వజమెత్తారు.

మీరు, మీ అనుకూల మీడియా ఎంతగా చరిత్రను వక్రీకరించినా వాస్తవాలు మారవు.. మీ మీడియాలో మీకు భజన చేయించుకున్నంత మాత్రాన నిజాలను దాచలేరంటూ సీఎం చంద్రబాబుకు చురకలంటించారు. నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రచార ఆర్భాటాన్ని పక్కన పెట్టి.. నల్లమలసాగర్‌ను నింపి.. రైతులకు సాగునీరు, ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు రక్షిత మంచినీరు అందించాలని హితవు పలికారు. పెద్దదోర్నాల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మార్కాపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రభుత్వ రంగంలో పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ తన 'ఎక్స్' ఖాతాలో వైఎస్ జగన్ ఆదివారం పోస్టు చేశారు. అందులో ఆయన ఏమన్నారంటే.. కానీ వెలిగొండపై చంద్రబాబు, ఆయన ఎల్లో మీడియా చేస్తున్న హడావుడి చూస్తే ఆశ్చర్యమేస్తోంది. కొన్ని రోజులుగా చేస్తున్నవన్నీ వెలిగొండ నిర్మాణ చరిత్రను మార్చే పబ్లిసిటీ ఫీట్లు, క్రెడిట్ చోరీ ప్రయత్నాలే. చంద్రబాబు గారూ వెలిగొండ చరిత్ర చాలా స్పష్టం. శిలాఫలకం మాత్రమే మీది. సంకల్పం, సమగ్ర నిర్మాణం వైఎస్సార్ గారిది.. కీలక జంట సొరంగాల పూర్తి ఘనత మా ప్రభుత్వానిది.. ఇప్పుడు జరుగుతున్నది మీ క్రెడిట్ చోరీ. చంద్రబాబు గారూ మీరు, మీ అనుకూల మీడియా ఎంతగా చరిత్రను వక్రీకరించినా వాస్తవాలు మారవు. మీ మీడియాలో మీకు భజన చేయించుకున్నంత మాత్రాన నిజాలను దాచలేరు. 1996లో హడావుడిగా, అప్పట్లో ఎన్నికల ముందు శంకుస్థాపన రాయి వేసి చేతులు దులుపుకొన్నారు. ఆ తర్వాత 2004 వరకూ ఎనిమిదేళ్లు అధికారంలో ఉన్నా ప్రాజెక్టును ఒక్క అడుగూ ముందుకు తీసుకెళ్లలేదు. ఆ ఎనిమిదేళ్లలో మీరు ఖర్చు చేసింది కేవలం రూ.10 లక్షలు. అదీ శంకుస్థాపన, సభ ఏర్పాట్లకే. వెలిగొండపై మీ చిత్తశుద్ధి ఏమిటో ఈ ఒక్క వాస్తవమే చెబుతోంది.

వైఎస్సార్ గారు ముఖ్యమంత్రి అయ్యాక జలయజ్ఞంలో భాగంగా వెలిగొండకు సమగ్ర రూపమిచ్చారు. జంట సొరంగాలు, నల్లమలసాగర్, మూడు డ్యామ్‌లు, ఫీడర్ ఛానల్, ప్రధాన కాలువల నిర్మాణాన్ని చేపట్టి ప్రాజెక్టును సాకారం చేశారు. వెలిగొండకు ప్రాణం 37.587 కిలోమీటర్ల జంట సొరంగాలు. అవి లేకపోతే కృష్ణా జలాలు రావు. వైఎస్సార్ గారు ప్రారంభించిన నిర్మాణ దశలో 20.333 కిలోమీటర్లు పూర్తయ్యాయి. 2014--19 మధ్య మీ హయాంలో జరిగింది కేవలం 6.686 కిలోమీటర్లు. ఒక్క సొరంగానికి కూడా బ్రేక్‌త్రూ సాధించలేకపోయారు. మా ప్రభుత్వ హయాంలో కరోనా, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే మిగిలిన అత్యంత క్లిష్టమైన 10.568 కిలోమీటర్ల తవ్వకాన్ని పూర్తి చేశాం. టన్నెల్--1ను 2021 జనవరిలో, టన్నెల్--2ను 2024 జనవరిలో పూర్తిచేశాం. 2024 మార్చి 6న జంట సొరంగాలను జాతికి అంకితం చేశాం. హెడ్ రెగ్యులేటర్లు, కాలువల అనుసంధాన పనులు చేపట్టి నీటి తరలింపునకు మార్గం అప్పుడే మేం సిద్ధం చేశాం. మరి మొత్తం ప్రాజెక్టును మీరే నిర్మించినట్లు ఎలా చెప్పుకుంటారు? ఏ కాంట్రిబ్యూషన్ లేకుండానే మొత్తం క్రెడిట్‌ను కాజేయాలనుకోవడం మీ సహజ నైజానికి మరో నిదర్శనం కాదా? మరోవైపు మీరు అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారు. మేం చేపట్టిన పెద్దదోర్నాలలోని 131 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులను ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదు? వెనుకబడిన ప్రాంత ప్రజలకు అత్యుత్తమ వైద్యం అందించేందుకు మేం ప్రారంభించిన మార్కాపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని ఎందుకు ఆపేశారు? ప్రభుత్వ రంగంలో పూర్తిచేయాల్సిన మెడికల్ కాలేజీని ప్రైవేటు పేరుతో మీ వాళ్ల చేతుల్లో పెట్టేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నారు? వెనుకబడిన ప్రాంతాలపై మీకున్న నిర్లక్ష్యానికి ఇంతకంటే నిదర్శనం కావాలా? జంట సొరంగాలను మేం 2024లోనే సిద్ధం చేస్తే, 26 నెలలపాటు నిర్వాసితుల పునరావాసాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? నల్లమలసాగర్‌కు నీటిని ఎందుకు తరలించలేదు? రెండేళ్లపాటు ప్రజలకు అందాల్సిన సాగు, తాగునీటి ప్రయోజనాలను ఎందుకు ఆలస్యం చేశారు? మరోవైపు నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీని కూడా పూర్తిగా చెల్లించలేదు. ఇప్పటికే వందలాది కుటుంబాలు తమకు పునరావాస ప్యాకేజీ కింద అందాల్సిన డబ్బులు అందలేదని, అయినా బలవంతంగా ఊళ్లు ఖాళీ చేయిస్తున్నారని, తమ ఊళ్లకు కరెంటు కట్ చేశారని, తాగునీటి సరఫరాను ఆపేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇవేమీ మీకు కనిపించడం లేదా? చంద్రబాబు గారూ ప్రచార ఆర్భాటాన్ని పక్కన పెట్టండి. నల్లమలసాగర్‌ను నింపండి. రైతులకు సాగునీరు ఇవ్వండి. ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు రక్షిత మంచినీరు అందించండి. పెద్దదోర్నాల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని, మార్కాపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రభుత్వ రంగంలో పూర్తిచేయండి.

# నల్లమల గిరుల నుంచి పరుగులు పెట్టిన కృష్ణమ్మ

అమరావతి: ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల మూడు దశాబ్దాల కల సాకారమైంది. పశ్చిమ ప్రకాశంలోని కరవు పీడిత ప్రాంతాలకు జీవనాడిగా భావిస్తున్న పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. దోర్నాల మండలం గంటవానిపల్లె వద్ద ప్రాజెక్టు సొరంగాల నుంచి ఉరకలేస్తూ వచ్చిన కృష్ణా జలాలకు ఆయన భక్తిశ్రద్ధలతో జలహారతి ఇచ్చి స్వాగతం పలికారు. ఈ చారిత్రక ఘట్టానికి ఆ ప్రాంత రైతులు, ప్రజల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. ఈ సందర్భంగా గంటవానిపల్లె ఫీడర్ కెనాల్ గట్టుకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్వయంగా నీళ్లలోకి దిగి కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు, కుంకుమ, చీర సమర్పించి హారతి ఇచ్చారు. అంతకుముందు, జలహారతి ప్రదేశానికి విచ్చేసిన ముఖ్యమంత్రికి గిరిజన మహిళలు తమ సంప్రదాయ నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పండితులు ముఖ్యమంత్రికి శ్రీశైలం మల్లికార్జున స్వామి చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు. నల్లమల కొండలను తొలుచుకుంటూ నిర్మించిన రెండు భారీ సొరంగాల నుంచి కృష్ణా జలాలు గంటవానిపల్లె అక్విడక్టుకు చేరుకుని, అక్కడి నుంచి నల్లమల సాగర్ రిజర్వాయర్‌లోకి పరుగులు తీశాయి. ఈ దృశ్యాన్ని సభా ప్రాంగణం నుంచి వీక్షించిన మార్కాపురం రైతులు, మహిళలు పులకించిపోయారు. తమ ప్రాంతానికి కృష్ణమ్మ రావడంతో వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ ద్వారా 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, సుమారు 4 లక్షల మందికి తాగునీరు అందనుంది. ఈ చారిత్రక కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు నిమ్మల రామానాయుడు, ఆనం రామనారాయణ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, డీబీవీ స్వామి, అనగాని సత్యప్రసాద్, పార్థసారథి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దశాబ్దాల నిరీక్షణకు కూటమి ప్రభుత్వం తెరదించిందని, ఇచ్చిన మాట ప్రకారం వెలిగొండను పూర్తి చేసిందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నేపాల్ విపత్తుకు కారణం ఇదే..

ఢిల్లీ: హిమాలయ పర్వతశ్రేణుల్లోని లాంగ్‌టాంగ్ లిరుంగ్ శిఖరం వద్ద ఓ భారీ హిమానీనదం, దాని కింద ఉన్న రాతి పొరలు సహా కుప్పకూలింది. ఈ ప్రళయానికి సంబంధించిన భయానక దృశ్యాలు డ్రోన్ కెమెరాలో రికార్డయ్యాయి. ఈ ఘటన కారణంగానే గత వారం నేపాల్-టిబెట్ సరిహద్దు ప్రాంతాల్లో భీకర వరదలు సంభవించి వందలాది మంది ప్రాణాలు కోల్పోయినట్లు శాస్త్రవేత్తలు నిర్ధారించారు. చైనాకు చెందిన ఒక ఫోటోగ్రాఫర్ సుమారు 7,200 మీటర్ల ఎత్తు నుంచి ఈ విపత్తును తన డ్రోన్ కెమెరాలో చిత్రీకరించారు. భారీ మంచు ఫలకం, రాళ్లతో కూడిన పర్వత భాగం ఒక్కసారిగా విరిగిపడటం, ఆ తర్వాత పర్వతాల నుంచి దట్టమైన ధూళి మేఘాలు పైకి లేవడం ఈ వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. విరిగిపడిన భాగం సుమారు 1,200 మీటర్ల దిగువన ఉన్న లోయలో పడటంతో మంచు, రాళ్లు, బురదతో కూడిన ఉప్పెన సృష్టించింది. ఈ ప్రళయం కారణంగా ఆగస్టు 26న భోటేకోశి, త్రిశూలి నదులు ఉగ్రరూపం దాల్చి భారీ విధ్వంసం సృష్టించాయి. ఈ వరదల వల్ల నేపాల్, టిబెట్ ప్రాంతాల్లో వందలాది మంది మరణించగా, వేలాది మంది గల్లంతయ్యారు. గల్లంతైన వారిలో ఎక్కువ మంది నేపాల్‌కు చెందినవారే. ఈ విపత్తు "ఊహకందనిది, హృదయ విదారకమైనది" అని నేపాల్ ప్రధాని బాలేంద్ర షా ఆవేదన వ్యక్తం చేశారు. క్లిష్టమైన భౌగోళిక పరిస్థితుల వల్ల నష్టాన్ని అంచనా వేయడం సవాలుగా మారిందని ఆయన తెలిపారు. శాటిలైట్ చిత్రాలు, భూకంప డేటాను విశ్లేషించిన శాస్త్రవేత్తలు... లాంగ్‌టాంగ్ లిరుంగ్ ఉత్తర భాగంలో భారీ స్థాయిలో మంచు, రాళ్లు విరిగిపడటమే వరదలకు కారణమని తేల్చారు. హిమానీనదం కూలినప్పుడు భూకంప లేఖినిపై 5.2 తీవ్రతతో ప్రకంపనలు నమోదయ్యాయని వెల్లడించారు. హిమాలయాల్లో ఇలాంటి విపత్తులు ఇటీవలి కాలంలో తరచుగా జరుగుతున్నాయని, ఎత్తైన ప్రదేశాల్లోని అస్థిరమైన మంచు, రాళ్ల వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గల్లంతైన వారి కోసం అధికారులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

# నేపాల్‌లో వరద విలయం.. 900 దాటిన మృతుల సంఖ్య

ఢిల్లీ: పొరుగు దేశం నేపాల్‌ను భారీ వరదలు అతలాకుతలం చేశాయి. ఈ జల ప్రళయంలో మృతుల సంఖ్య 900 దాటింది. ఈరోజు నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డీఆర్ఆర్ఎంఏ) విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. ఇప్పటివరకు 903 మృతదేహాలను వెలికితీశారు. నదీ తీరాల్లో కొట్టుకొచ్చిన మృతదేహాలతో విపత్తు తీవ్రత స్పష్టమవుతోంది. ఈ విపత్తులో అత్యధికంగా దక్షిణ చిత్వాన్ జిల్లాలో 272 మృతదేహాలు లభ్యమయ్యాయి. పెద్ద సంఖ్యలో లభిస్తున్న మృతదేహాలను నిర్వహించడం అధికారులకు పెను సవాలుగా మారింది. వ్యాధులు ప్రబలకుండా నివారించేందుకు, కాళీ గండకి, త్రిశూలి నదుల సంగమ స్థలమైన దేవఘాట్‌లో చాలా మృతదేహాలను సామూహికంగా ఖననం చేశారు. భవిష్యత్తులో గుర్తింపు ప్రక్రియ కోసం, ఖననం చేయడానికి ముందు మృతదేహాల నుంచి డీఎన్ఏ నమూనాలను సేకరించినట్లు చిత్వాన్ జిల్లా యంత్రాంగం తెలిపింది. మరో 21 గుర్తుతెలియని మృతదేహాలను వివిధ ఆసుపత్రుల్లో ఉంచామని, బంధువులు వచ్చి గుర్తించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ వరద విపత్తులో సుమారు 4,247 మంది ఆచూకీ గల్లంతైందని ఎన్‌డీఆర్ఆర్ఎంఏ వెల్లడించింది. వీరిలో 592 మంది విదేశీయులు ఉండటం ఆందోళన కలిగిస్తోంది. భోటేకోశి, త్రిశూలి నదీ తీరాల్లోని జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న 933 మంది కార్మికుల ఆచూకీ కూడా తెలియరాలేదు. నేపాల్-చైనా సరిహద్దు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న నేపాల్ ఆర్మీ, పోలీసులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు కూడా గల్లంతైన వారిలో ఉన్నారు. సహాయక చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు 252 మంది విదేశీయులు సహా మొత్తం 10,451 మందిని సురక్షితంగా కాపాడారు. నేపాల్ ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా 3,344 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. జలవిద్యుత్ ప్రాజెక్టుల టన్నెళ్లలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు భారత, చైనా సాంకేతిక బృందాల సహాయం తీసుకుంటున్నారు. మొత్తం 20,819 మంది సైన్యం, పోలీసులు, ఇతర భద్రతా సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ఈ విపత్తులో 267 మంది గాయపడగా, వారిలో 156 మంది చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు.

# ఆ ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున సాయం సీఎం చంద్రబాబు

అమరావతి: పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా నిలిచారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ మేరకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 27వ తేదీన చిలకలూరిపేట సమీపంలో ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుంది. విజయవాడ నుంచి తిరుపతి వెళుతున్న ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సు, ఎదురుగా వస్తున్న ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు ఆటో నుజ్జునుజ్జయి, అందులో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులంతా చిలకలూరిపేట మండలం, వేలూరు గ్రామానికి చెందినవారని అధికారులు గుర్తించారు. ఒకే గ్రామానికి చెందిన ఎనిమిది మంది మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.

## నిర్మలా సీతారామన్ జీ20 పర్యటన
# ఇరాన్, చైనా అంశాలపై దృష్టి

ఢిల్లీ: అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రం, ఆష్‌విల్‌లో నిర్వహిస్తున్న జీ20 దేశాల ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశంలో భారత్ పలు కీలక అంశాలను లేవనెత్తనుంది. ముఖ్యంగా ఇరాన్‌పై అమెరికా విధిస్తున్న ఆర్థిక ఆంక్షలు, అంతర్జాతీయ వాణిజ్య ఉద్రిక్తతలు, ఇంధన భద్రత వంటి అంశాలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఈ సమావేశాల్లో పాల్గొనే నిమిత్తం నిర్మలా సీతారామన్ నిన్న సౌత్ కరోలినాలోని గ్రీన్‌విల్-స్పార్టన్‌బర్గ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. అమెరికాలో భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా ఆమెకు సాదర స్వాగతం పలికారు. రెండు రోజుల పాటు సాగే ఈ సదస్సుకు అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ ఆతిథ్యమిస్తున్నారు. ప్రపంచ ఆర్థిక వృద్ధి పునరుద్ధరణ, ఆర్థిక అసమతుల్యతలను తగ్గించడం, సరఫరా గొలుసులను బలోపేతం చేయడం వంటి అంశాలపై ఈ భేటీలో కూలంకషంగా చర్చించనున్నారు. అయితే, ఇరాన్ సంక్షోభం కారణంగా ఇంధన భద్రతకు వాటిల్లే ముప్పుపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. ముడి చమురు, సహజవాయువు ధరలు పెరిగితే, అది భారత దిగుమతి వ్యయాన్ని పెంచడమే కాకుండా.. ద్రవ్యోల్బణం, రూపాయి విలువపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తుందని భారత్ భావిస్తోంది. మరోవైపు, చౌకగా లభించే చైనా ఉత్పత్తుల వల్ల దేశీయ పరిశ్రమలకు కలుగుతున్న నష్టాన్ని ఎత్తిచూపుతూనే, ఏకపక్ష సుంకాల విధింపును భారత్ వ్యతిరేకించనుంది. అంతర్జాతీయ సంస్థలకు భారత్‌ను ఒక ఆకర్షణీయమైన ప్రత్యామ్నాయ ఉత్పాదక, పెట్టుబడుల కేంద్రంగా ప్రమోట్ చేసేందుకు నిర్మలా సీతారామన్ ఈ వేదికను వినియోగించుకోనున్నారు. డిసెంబర్‌లో మయామిలో జరగనున్న జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశానికి ఈ భేటీ ఒక సన్నాహక వేదికగా నిలవనుంది.

# హుస్నాబాద్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

హుస్నాబాద్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దన్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ సమీపం ఉమాపూర్‌లోని శాతవాహన ఇంజినీరింగ్ కళాశాలకు సంబంధించి సుమారు రూ. 15 కోట్లతో నిర్మించనున్న వసతి గృహ భవనాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది క్రితం ప్రారంభించిన ఈ కళాశాలలో ప్రవేశాల సంఖ్య 175కు పెరిగిందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త కోర్సులను తీసుకొస్తానన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో కళాశాల హాస్టల్ భవనాల నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. హుస్నాబాద్లో ఇంజినీరింగ్ కళాశాల మండలంలో ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనం నిర్మాణం జరుగుతోందని తెలిపారు. చిగురుమామిడి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, సైదాపూర్ మండలంలో అదనంగా మరో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభించనున్నట్లు మంత్రి పొన్నం చెప్పారు. భీమదేవరపల్లి మండలంలో నవోదయ పాఠశాల ఎల్కతుర్తి మండలంలో ట్రిపుల్ ఐటీ బ్రాంచ్ రాబోతున్నాయన్నారు. హుస్నాబాద్‌లో కబడ్డీ అకాడమీ, మరో స్టేడియాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని, రేపటి భవిష్యత్తులో మంచి ప్లేస్మెంట్స్ సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ సతీష్ కుమార్, ప్రిన్సిపల్ తిరుపతి రెడ్డి, పుర అధ్యక్షురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేడు నిజామాబాద్ ఓల్డ్ కలెక్టరేట్ గ్రౌండ్ లో తెలంగాణ రక్షణ సేన పాంచజన్య సంకల్ప సభ

ఏర్పాట్లు పూర్తి చేసిన ౨=ా పార్టీ ఆవిర్భావం తరవాత తొలిసారి నిజామాబాద్ కు వస్తున్న ౨=ా చీఫ్ కల్వకుంట్ల కవిత కు గ్రాండ్ వెల్కమ్ చెప్పనున్న పార్టీ శ్రేణులు, అభిమానులు మాధవ నగర్ సాయి బాబా గుడి వద్దనుండి సభాస్థలి వరకు భారీ ర్యాలీ

కల్వకుంట్ల కవిత గారి పర్యటన షెడ్యూల్

సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఇందల్వాయి మండలం గన్నారంలో తెలంగాణ రక్షణ సేన జెండా ఎగురవేస్తారు మధ్యాహ్నం 2.45 గంటలకు మాధవ నగర్ సాయిబాబా గుడి వద్ద నుంచి ర్యాలీగా నిజామాబాద్ పట్టణానికి బయల్దేరుతారు.

ర్యాలీ రూట్ మ్యాప్

మాధవ నగర్ సాయిబాబా ఆలయం నుంచి పులాంగ్ చౌరస్తా, రాజ రాజేంద్ర చౌరస్తా, పెద్ద బజార్, నెహ్రూ పార్క్, గాంధీ చౌక్, బస్టాండ్ మీదుగా ఓల్డ్ కలెక్టరేట్ గ్రౌండ్ మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 3.45 గంటల మధ్య సమావేశ వేదిక వద్దకు కవిత చేరుకుంటారు. సాయంత్రం 6.30 గంటలకు నందిపేట మండలం సీహెచ్ కొండూరులోని శ్రీ రాజ్యలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేస్తారు

# ఒంటికాలిపై నిలబడి ముక్రాకె రైతుల నిరసన



నిరసన తెలుపుతున్న రైతులు

ఆదిలాబాద్ ఇచ్చోడ, ఆగస్టు 31 (లోకల్ గైడ్) : కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులుగా రైతులను మోసం చేస్తుంది అంటూ 6 గ్యారంటీలు,420 హామీల ప్లకార్డులు పట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వాని నమ్మి మోసపోయామని పంట పోల్లాలో ము క్రాకె రైతులు ఒంటికాళ్లపై నిలబడి గుంజిలు తీసి నిరసన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బోథ్ శాసన సభ్యులు అనిల్ జాధవ్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒం టి కాళ్లపై నిలబడి గుంజిలు తీసిన రైతులు, రైతులు మా ట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో 6 గ్యారంటీ లు అమలు చేస్తానని చెప్పి అధికారంలో వచ్చి 1000 రోజు లు అవుతున్న 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేస్త లేదని, రైతుభరోసా ఎకరానికి 15000 గోవిందా అని.) మహాలక్ష్మి ప్రతి నెల మహిళలకు 2500 గోవిందా, తులం బంగారం గోవిందా కేసీఆర్ కిట్ గోవిందా, న్యూట్రిషియన్ కిట్ గోవిందా 4000 పింఛన్ గోవిందా, వికలాంగులకు 6000 పింఛన్ గోవిందా అంబేద్కర్ అభయ హస్తం 12 లక్ష లుగోవిందా,రైతు భీమా గోవిందా డిగ్రీ చేసిన ఆడపిల్లలకు స్కూటీలు గోవిందా 2 లక్షల నోటిఫికేషన్లు గోవిందా, 4000 నిరుద్యోగ భృతి గోవిందా 60శాతం మంది రైతులకు రైతు రుణమాఫీ గోవిందా.... రైతులకు 24 గంటల కరెంట్ గోవిందా.... కాంగ్రెస్ వస్తే పథకాలనీ గోవిందా అంటూ, రైతులందరికి 2లక్షల రుణమాఫీ అని చెప్పి 40శాతం మందికే రుణమాఫీ చేసి మిగిత వారికి మోసం చేసిందని, ఎకరానికి 15000 రైతుభరోసా చెప్పి 3 సార్లు రైతు భరోసా ఎగ్గొటిందని, 5 లక్షల రైతుభిమా బంద్ చేసిందని, వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12000 అని ఇవ్వకుండా మోసం చేసిందని, పెండ్లి అయినా ఆడబిడ్డకు కళ్యాణలక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి ఇ వ్వకుండా కేసీఆర్ ఇచ్చిన కళ్యాణలక్ష్మి బంద్ చేసి ఆడబి డ్డలను మోసం చేసిందని, 18 సంవత్సరాలు నిండిన మ హిళలకు నెలకు 2500 మహాలక్ష్మి ఇస్తానని చెప్పి 1000 రో జులు అయినా ఇవ్వకుండా మహిళలను మోసం చేస్తున్నా డని, కేసీఆర్ కిట్, న్యూటిషియాన్ కిట్ బంద్ చేసి గర్భిణీ మరియు బాలింతలకు మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. పింఛన్ 4000 కు పెంచుతా అని చెప్పి ఇవ్వకుండా పింఛన్ దారులను మోసం చేస్తున్నా డని, వికలాంగులకు 6000 ఇవ్వకుండా మోసం చేస్తున్నా డని. డిగ్రీ పూర్తి అయినా ఆడపిల్లలకు స్కూటీలు ఇవ్వకుం డా మోసం చేస్తున్నాడని, నిరుద్యోగులకు 4000 నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేస్తున్నాడని. 2లక్షల ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా మోసం చేస్తున్నాడని, రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు మోసం చేస్తున్నాడని వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చలని నీరసన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి, మాజీ ఎంపీ టీసీ గాడ్గే సుభాష్, తిరుపతి, విఠల్, దత్త, ప్రహ్లాద, జ్ఞా నేశ్వర్ వెంకటి, రైతులు పాల్గొన్నారు.

# పాఠకులకు, రిపోర్టర్లు, విజ్ఞప్తి

రాఖీ పండుగ సందర్భంగా అనివార్య కారణాల వల్ల డీటీపీ ఆపరేటర్లు, సబ్ ఎడిటర్స్ స్వగ్రామాలకు వెళ్లడంతో రోజు అందుబాటులోకి రాలేకపోయారు. అదేవిధంగా, నిన్న పత్రిక పనులు ఆలస్యంగా పూర్తికావడం, నెట్‌వర్క్ సమస్యలు తలెత్తడంతో పత్రిక ఫ్రాణఖీ తయారు చేయడం సాధ్యపడలేదు. దీంతో ఈరోజు లోకల్ గైడ్ దినపత్రిక ఫ్రాణఖీ అందుబాటులోకి రాలేకపోయినందుకు చింతిస్తున్నాము. ఈ అసౌకర్యానికి పాఠకులు, రిపోర్టర్లు, శ్రేయోభిలాషులు సహృదయంతో అర్థం చేసుకోవాలని కోరుతున్నాము.

--- యాజమాన్యం
లోకల్ గైడ్ దినపత్రిక

## బాహ్య మూల్యాంకన ఉత్తర్వుల ఉపసంహరించుకోవాలి.

**డిటిఎఫ్ లోకల్ గైడ్ కరీంనగర్ ఆగష్టు 31:** ప్రభుత్వ విద్యారంగాన్ని అనేక రకాల ప్రయోగాలతో మరింత సంక్షోభంలోకి నెట్టివేస్తున్నారని, 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు సమ్మేటివ్ పరీక్షల జవాబు పత్రాలను మండల వనరుల కేంద్రాల్లో బాహ్య మూల్యాంకనం చేయించాలన్న ప్రభుత్వ నిర్ణయం అనాలోచితమైనదని,ఇట్టి ఉత్తర్వులను వెంటనే ఉపసంవరించుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) కరీంనగర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అవాల నరహరి ,చకినాల రామ్మోహన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు నాన్-డిటెన్షన్ విధానం అమలులో ఉన్నందున, సమ్మేటివ్ పరీక్షల్లో విద్యార్థుల ఫలితాల ఆధారంగా ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం సరికాదన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా సమయం వివిధ శిక్షణలు, ప్రాజెక్టులు, రాతపనులు, ఇతర కార్యక్రమాల వల్ల తగ్గిపోతోందని పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో తగినంత మంది ఉపాధ్యాయులు లేక ఒకరిద్దరు ఉపాధ్యాయులతోనే అన్ని సబ్జెక్టులు బోధించాల్సి వస్తోందని, విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఎల్ఐపీ, ఎల్ఈపీ వంటి కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తోందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో సిలబస్ పూర్తి చేయడమే కష్టంగా ఉన్నప్పుడు, బాహ్య మూల్యాంకనం పేరుతో ఉపాధ్యాయులను బోధనకు మరింత దూరం చేయడం విద్యార్థుల ప్రయోజనాలకు విరుద్ధమన్నారు.జవాబు పత్రాల మూల్యాంకనాన్ని సంబంధిత ఉపాధ్యాయులు తమకు లభించే సమయానుసారం నిర్వహించగలరని, బాహ్య మూల్యాంకనం వల్ల అదనపు పని భారం పెరగడంతో పాటు బోధనాభ్యసన ప్రక్రియకు ఆటంకం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రధానోపాధ్యాయులు అదనపు బాధ్యతలు, ఎంఈవో బాధ్యతలతో తీవ్ర పని భారాన్ని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన సమయంలో ఇటువంటి అనవసరమైన విధానాలను ప్రవేశపెట్టడం వల్ల విద్యార్థుల అభ్యసనపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని డిటిఎఫ్ నాయకులు తెలిపారు. కావున 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు సమ్మేటివ్ పరీక్షల జవాబు పత్రాల బాహ్య మూల్యాంకనానికి సంబంధించిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# హైదర్షా కోట్ డివిజన్ లో అగ్నిప్రమాదం

ఐదు ద్విచక్ర వాహనాలు దగ్ధం



గండిపేట , ఆగస్టు 31 (లోకల్ గైడ్ ): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్‌షాకోట్ డివిజన్ సాయిరాం నగర్ కాలనీలో ఆదివారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఇంట్లో పార్క్ చేసి ఉంచిన ఐదు బైక్‌లలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా మంటలు విస్తరించడంతో సుమారు ఐదు ద్విచక్ర వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. బైక్‌లలో పెట్రోల్ ఉండటంతో మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. దట్టమైన పొగలు అలుముకోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మంటల నుంచి తప్పించుకుని పలువురు సురక్షితంగా బయటకు వచ్చారు. అయితే ఎవరో కావాలనే బైక్‌లకు నిప్పంటించి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటనపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అగ్నిప్రమాదానికి కారణం ఏమిటి.. ఇది ప్రమాదవశాత్తు జరిగిందా.. లేక ఎవరైనా కావాలనే నిప్పంటించారా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. సీసీ ఫుటేజ్ లో ఎవరో గుర్తుతెలియని వ్యక్తి మూడున్నర సమయంలో వెళ్లినట్లు కనబడుతున్నాయి..

# తుమ్మిడి హెట్టి పైనే ఆశలన్నీ

**152 మీటర్ల ఎత్తులో బ్యారేజీకి సర్కారు పట్టు**

**చెప్రాల, శివుని ఏరియాలోనే 2,700 ఎకరాల్లో ప్రాజెక్టు ముంపు**

**పాత కాలువలకు గ్రావిటీ ద్వారా పునరుజ్జీవం**

**ప్రాణహిత ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి జిల్లాలో 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీళ్లు**

**రేపు ఢిల్లీలో తెలంగాణ, మహారాష్ట్ర ఉన్నతాధికారుల చర్చలు**



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 31 18 ఏళ్లుగా పెండింగ్ లో మగ్గుతున్న తుమ్మిడిహెట్టి అంతరాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుపై మళ్లీ కొత్త ఆశలకు ఊపిరి పోస్తున్నాయి. ఈప్రాజెక్టు పూర్తయితే ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో 2లక్షల ఆయకట్టుకు గ్రావిటీ ద్వారా సాగునీరు అందనుంది. కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి ప్రాణహిత జలాలను సాగు ఆయకట్టుకు వినియోగించుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాల కసరత్తు సాగిస్తుంది.

ఉమ్మడి ఆదిలాబాద్ ఆగస్టు 31(లోకల్ గైడ్): 18 ఏళ్లుగా పెండింగ్లో మగ్గుతున్న తుమ్మిడి హెట్టి అంతరాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుపై మళ్లీ కొత్త ఆశలకు ఊపిరి పో స్తున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే



ఇది లాబాద్ ఉమ్మడి జిల్లాలో 2లక్షల ఆయ కట్టుకు గ్రావిటీ ద్వారా సాగునీరు అంద నుంది.. కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తుమ్మిడి హెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి ప్రాణహిత జలాలను సాగు ఆయకట్టుకు వినియోగించుకునేం దుకు తెలంగాణ ప్రభుత్వం అన్నివిధాల కసరత్తు సాగిస్తుంది. ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి ప్రాణహితపై ద్యారేజీ నిర్మా ణానికి 182 మీ.ల ఎత్తు పెంపుకు అనును తులు ఇప్పించాలంటూ కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిలకు, కేంద్రజలవన రుల సంఘం ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. 2016లో మహారాష్ట్ర తెలంగాణ మధ్య జరిగిన చర్చల్లో 148 మీ.ల ఎత్తు లో బ్యారేజీ నిర్మాణానికి మాత్రమే మహా రాష్ట్రప్రభుత్వం ఒప్పుకుంది. మరో నా లుగు మీటర్లు ఎత్తు పెంచితే మహారాష్ట్ర పరిధిలో ముంపు ప్రభావం అధికంగా ఉంటుందని అక్కడి అధికారులు వాదన లు వినిపిస్తున్నారు. మధ్యేమార్గంగా ఉ భయరాష్ట్రాలకు పరిష్కార యోగ్యంగా 150 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించేలా కేంద్ర జలవ నరుల సంఘం అధికారులు కసరత్తు సా గిస్తున్నారు. 150 మీటర్ల ఎత్తులో బ్యా రేజీ నిర్మిస్తేనే విద్యుత్ వినియోగం లేకుం డా గ్రావిటీ ద్వారానే నీటి సరఫరాకు అవ కాశం ఉంటుందని తెలంగాణ ప్రభుత్వం భావిస్తుంది. ఇప్పటికే ఓ ప్రైవేటు సర్వే సంస్థద్వారా వార్ధ, వెనంగ కలిసే చోట 165 టిఎంసీల నీటి లభ్యత ఉన్నట్లు అంచనాలు రూపొందించింది. ఈమేర కు ప్రభుత్వానికి ఫిజిబిలిటీ రిపోర్టును కూడ నివేదించింది. సుందిళ్ల బ్యారేజీ లోకి ప్రాణహిత నీటిని పాత కాలువల ద్వారా గ్రావిటితో తరలించి అక్కడి నుం బి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు ఆపై మిడ్ మానే రుకు, అతర్వాత రాష్ట్రంలోని వివిధ జిల్లా లకు సాగు, తాగునీటిని తరలించేందుకు ఇరిగేషన్ అధికారులు ప్రణాళికలు రూ పొందించారు. చప్రాం, శివుని ప్రాంతాల్లో 2700ల ఎకరాల్లో ముంపు ప్రాణహితపై తుమ్మిడి హెట్టి ప్రాజెక్టును వైన్ గంగపై ఒకటి, వార్ధపై ఒకటి రెండు బ్యారేజీలుగా నిర్మించి వాటిని అనుసం ధానం చేసేలా కాంక్రీట్ బండ్ నిర్మాణం చేపట్టేందుకు ఇంజనీరింగ్ నిపుణులు ర్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఈరెండు బ్యారేజీలకు సంబంధించినీటి లభ్యతపై క్లారిటీగానే ఉన్నారు. వార్ధవైపు 30 టీఎంసీలు, వైనగంగతీరంలో 190 టీఎంసీల దాకా సాగు ఆయకట్టు వాడు కునేందుకు వీలు ఉంటుంది. ఇప్పటికే సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ అధికారులు కూడ ప్రాణహిత జలాల వినియోగంపై సమగ్ర ప్రణాళికను రూపొందించి నీడ బ్లుసికి నివేదించారు. ప్రాజెక్టు సాధ్యాసా ధ్యాలపై ఫిజిబులిటి రిపోర్టు ఆధారంగా చంద్రాపూర్ జిల్లా చపాల, శివుని గ్రామా లపరిసరాల్లో కేవలం 2700ల ఎకరాల్లో మాత్రమే ముంపుకు గురవుతుండనిన దీ తీర ప్రాంతాల్లో బీడు భూములే అధి కంగా ఉన్నందున మార్కెట్ విలువ ప్ర కారంచూ.12 లక్షల నుండి 14లక్షల వర కు ఎకరాకు పరిహారం అందించేందుకు తెలంగాణ సంసిద్ధత వ్యక్తం చేస్తుంది. ఆ యితే ఈ ప్రాంతంలోని భూములు కో ల్పోయే మహారాష్ట్ర రైతులు ఎకరాకు రూ. 15 లక్షల చొప్పున మధ్య దళారుల జోక్యం లేకుండా నేరుగా తమ తమ పాస్బుక్ ఖాతాలో వేయాలని ప్రభుత్వానికి విన్న విస్తున్నారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు ఆం తరాష్ట్ర పరిధిలోకి రావడంతో తెలం గాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రణలవ నరుల సంఘం జోక్యం చేసుకుని మహా రాష్ట్రను మధ్యేమార్గంగా 150 మీటర్ల ఎత్తులో నిర్మించేలా ఒప్పించనున్నట్లు తెలిసింది. పెద్దగా ముంపు ప్రభావం లే కపోవడం వల్ల మహారాష్ట్ర ప్రభుత్వం హైడ్రాలజీ రిపోర్టు ఆధారంగా 150 మే టర్లు ఎత్తుకు బ్యారేజీ నిర్మించేందుకు అంగీకరించే అవకాశం ఉంది. సామ రస్య పూర్వకంగా జరిగే చర్చల్లో కేంద్రం సూచన మేరకు మహారాష్ట్ర ప్రభుత్వం ఒ కమెట్టు దిగి సమస్య పరిష్కారానికి సా నుకూలత వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. గతజసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫాబాద్ జిల్లా లో పర్యటించిన ముఖ్యమంత్రి ఫడ్నవిస్ సాగు రైతులకు ఇబ్బందులు తలెత్తకుం డా తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరి స్తుందని హామీ కూడ ఇచ్చారు. ఈనేప థ్యంలో రూ.12వేల కోట్ల వ్యయంతో ని ర్మించే తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు కోసం గత పుష్కర కాలం కిందట నిర్మించిన పాత కాలువలను పునరుద్ధరించి అదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని రెండులక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు రాష్ట్రప్రభుత్వంపట్టుదలతో ఉంది. ముం పు నష్ట పరిహారంగా మహారాష్ట్ర నిర్వాసి తులకు రూ.50 కోట్ల వరకు పరిహారం అందందేలా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సెప్టెంబర్ ఒకటిన ఢిల్లీలో జరిగే ఇరు రా ష్ట్రాల ఉన్నతాధికారుల కీలక స మావే శంలో దీర్ఘకాలిక ప్రాజెక్టు సమస్య పరి ష్కారానికి నోచుకుంటే వెనుకబడిన రైతు లకు ప్రయోజనం చేకూరుతుంది.

# అదిలాబాద్ మున్సిపల్ కోర్షన్ సభ్యుల ఎన్నిక వేడి

నాలుగుస్థానాల్లో పాగా వేసేలా బీజేపీ ధీమా

ౢక వాయిదా పడేలా అధికార కాంగ్రెస్ కూటమి ఎత్తులు

నలుగురు ఇండిపెండెంట్లకు పెరిగిన డిమాండ్




**అదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 31 :** ఆదిలాబాద్ మున్సిపాలిటి లో కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ఉత్కంఠత రేపుతుంది. ఇదివరకే ఒకసారి సభ్యుల ఎన్నికపై గందరగోళం నెలకొని వాయిదా పడిన నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నాలుగు కోఆప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వహించేలా కమిషనర్ జగదీశ్వర్ నోటీసులు జారీ చేశారు. ఆదిలాబాద్ మున్సిపాలిటిలో సంఖ్యాబలం 21 మంది కౌన్సిలర్ల మద్దతు ఉన్న బిజెపి నలుగుర ఇండిపెండెంట్లతో కలిసి పాగా వేసేందుకు వ్యూహం రూపొందించింది. మొత్తం 51 మంది మున్సిపల్ సభ్యుల్లో 21 మంది బిజెపి కౌన్సిలర్లు ప్రాతినిధ్యం వహిస్తుండగా ఎంపీ, ఎమ్మెల్యేను కలుపుకుని ఇద్దరు ఎక్స్‌ఆఫిషియో సభ్యుల సంఖ్య 23కు లేరు కుంది. స్వతంత్రులుగా గెలిచిన నలుగురు కౌన్సిలర్లు బిజెపీ శిబిరంలోకి వెళ్లడంతో అన్ని రాజకీయ పార్టీలకు ఈ ఎన్నిక సవాళ్లను రేపే తుంది. మున్సిపాలిటిలో చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నుండి బండారి అనూష్, విఆర్ఎస్, ఎంఐఎం కూటమితో వ్యూహాత్మకంగా పావు లు కదుపుతున్నారు. చైర్ పర్సన్ అనూషకు అండగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న, కాంగ్రెస్ నియోజక వర్గ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి ఆరుగురు సభ్యులు గెలిచిన ఎంఐఎం పార్టీ నేతలు సైతం కూటమిగా ఏర్పడి బిజెపిని నిలువరించేందు కు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అయితే నాలుగు కోఆప్షన్ స్థానాల ఎన్నికలో ఇద్దరి సభ్యుల మద్దతు కోసం బిజెపి, కాంగ్రెస్ ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ తమ శిబిరంలో కలుపుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. ఒక్కో కౌన్సిలర్ రూ. 1కి నుండి 20 లక్షలు డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. అయితే సరిపడా మెజార్టీ లేకపోవడంతో కాంగ్రెస్ కూటమి ఎన్నికను వాయిదా వేసేందుకు ప్రయత్నం ముమ్మరం చేసింది. ఇప్పటికీ తమకు నోటీసులు అందలేదని చైర్ పర్సన్ హైకోర్టును ఆశ్రయించి ఎన్నిక వాయిదా వేయాలని పిటిషన్ దాఖలు చేశారు. ఇంచార్జి మంత్రి జూపిల్లి కృష్ణారావు. ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు కోలపన్ ఎన్నికలపై ఎత్తుకుపై ఎత్తులు వేస్తూ వ్యూహం రూపొందిస్తున్నారు.

గెలువపై బిజెపీ ధీమా..

23 మంది సభ్యుల సంఖ్యాబలం కలిగి ఉన్న బిజెపి నలుగురు స్వతంత్ర అభ్యర్థులతో రెండు రోజులుగా మంతనాలు సాగిస్తూ బేరసారాలకు దిగినట్లు తెలిసింది. బిజెపికి మద్దతు ఇస్తున్న నలుగురు ఇండిపెండెంట్ శిబిరంలో తమ మైనార్టీ వర్గానికి ఒకరికి కోఆప్షన్ సీట్ ఇవ్వాలనీ బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ పై ఒత్తిడి తెచ్చినట్లు తెలిసిం ది. ఒకసారి మున్సిపల్ కౌన్సిల్లో ఎన్నికైన సభ్యులకే కోఆప్షన్గా అవకాశం ఉండటంతో బిజెపీ సామాజిక సమీకరణ కోణంలో నాలుగు స్థానాలను కైవసం చేసుకునేలా ధీమాతో ఉంది. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి ఓటుబ్యాంకు అధికంగా ఉన్న వైశ్య కమ్యూ నీటి నుండి ఒకరికి కూడ టికెట్ దక్కకపోయిన

# ఏసీబీకి అవినీతి అధికారుల పట్టించినందుకే రైస్ మి ల్లును కూల్చారు.!!

**--- సీఎంఆర్ బకాయిలు ఉన్న మిల్లలపై అధికారుల నామ మాత్రపు చర్యలు.**

**--- సివిల్ సప్లై అధికారుల వేదింపులపై జాతీయ ఎస్టీ కమీషన్ కు ఫిర్యాదు..**

**--- తనకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తా .**

**-- సాంభశివ ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సుమన్ నాయక్..**





**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 31:** వనపర్తి జిల్లాలో రైస్ మిల్లుల కూల్చివేత రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది . సీఎంఆర్ వడ్ల బకాయిలతో పాటు జిల్లాలో పలు రైస్ మిల్లుల యజమానులు అనుమతులు లేకుండానే మిల్లులు నడుపుతున్నారంటూ వనపర్తి జిల్లా అధికారులు జేసీబీలతో కూల్చివేతలకు పని పెట్టారు . వనపర్తి జిల్లా కొత్తకోట మండలం విలియం కొండ గ్రామ శివారులో ఉన్న సాంభశివ ఇండస్ట్రీస్ రైస్ మిల్ యజమాని సుమన్ నాయక్ వనపర్తి జిల్లా ఉన్నతాధికారులతో పాటు సివిల్ సప్లై అధికారుల పని తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని అనుమతులు ఉన్నా కక్ష్య పూరితంగా జిల్లా యంత్రాంగం, సివిల్ సప్లై అధికారులు తనను టార్గెట్ చేసి తన రైస్ మిల్లును కూల్చేశారని ఆరోపించారు. ఎలాగైనా తనకు న్యాయం చేయాలని మీడియాతో సాంభశివ రైస్ యజమాని రమావత్ సమన్ నాయక్ తన బాదను వ్యక్తం చేశారు. తన రైస్ మిల్‌కు సంబంధించి ప్రభుత్వ శాఖల అవసరమైన అనుమతులు, పత్రాలు పొందినప్పటికీ అధికారులు అక్రమంగా కూల్చివేశారని ఆరోపించారు. రైస్ మిల్ ఏర్పాటుకు సంబంధించి నాలా కన్వెన్షన్ ఆర్డర్, డీటీసీపీ అనుమతి, ఫ్యాక్టరీస్ అనుమతి, కాలుష్య నియంత్రణ మండలి అనుమతి, జీ ఎస్ టీ రిజిస్ట్రేషన్, విద్యుత్ ఒప్పందం, ఎఫ్ ఎస్ఎస్ ఎఐ అనుమతి, సివిల్ సప్లైస్ శాఖ ఎన్ ఓసీ తదితర పత్రాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు.అయితే ఇన్ని శాఖల నుంచి అనుమతులు పొందినప్పటికీ అధికారులు తన రైస్ మిల్‌ను కూల్చివేశారని ఆయన బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా సివిల్ సప్లై అధికారులు, ఇతర జిల్లా ఉన్నత యంత్రాంగం రైస్ మిల్లులకు సీఎంఆర్ వడ్లు కేటాయించేందుకు రైస్ మిల్లర్లను వేదించడంపై తాను స్పందించానన్నారు. తన రైస్ మిల్లుకు 2025 -26 ఖరీఫ్ వడ్లు కేటాయించేందుకు అప్పటి సివిల్ సప్లై డీఎం చాలా రోజులుగా వేదించడంతో చివరికి రూ.లక్ష ఇస్తేనే వడ్లు కేటాయిస్తానని డిమాండ్ చేశాడన్నారు. దీంతో సివిల్ సప్లై అధికారుల వేధింపుల తట్టుకోలేక తాను ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో వారు వలపన్ని పట్టుకున్నారన్నారు. దీంతో పాటు సివిల్ సప్లై అధికారుల వేదింపులపై 2026 జూన్ 6 న జాతీయ ఎస్టీ కమీషన్ కు ఫిర్యాదు చేయగా ఎస్టీ కమీషన్ స్పందించి రాష్ట్ర సివిల్ సప్లై అధికారులకు నోటీసులు జారీ చేసిందన్నారు. దీంతో తనపై వనపర్తి జిల్లా అధికారులతో పాటు కొందరు రాజకీయ నాయకులు సైతం తనపై కక్ష్య గట్టారన్నారు . సివిల్ సప్లై అధికారులు వడ్లు కేటాయింపు పై చిన్న చిన్న కారణాలు చూపుతూ తన సాంభ శివ రైస్ మిల్ ను జేసీబీ లతో కూల్చారని ఆయన ఆరోపించారు. తాను ఎస్టీ సామాజిక వర్గానికి చెందినందున వ్యక్తిగతంగా, అధికారులు, రాజకీయ నాయకులు టార్గెట్ చేశారన్నారు. తనను అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై న్యాయ పోరాటం చేస్తానన్నారు. తనకు జరిగిన నష్టంపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, కూల్చివేతకు సంబంధించిన పూర్తి రికార్డులను పరిశీలించాలని ఆయన కోరారు. తనకు న్యాయం జరిగేలా ఉన్నతాధికారులు రైతం జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వనపర్తి జిల్లాలో అనేక మిల్లుల్లో సైతం సీఎంఆర్ బకాయిలు భారీగా ఉన్నాయని కొందరిని టార్గెట్ చేసి వేదింపులకు గురి చేయడం తగదన్నారు. తనకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తానని బాధితుడు తెలిపారు.




టీయూడబ్ల్యూజేయు జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి....

ప్రెస్ క్లబ్ కనగల్ మండల అధ్యక్షుడిగా సుంకి రెడ్డి జాగాల్ రెడ్డి

**.నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.** : వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి టి యు డబ్ల్యూజేయు ( ఐజేయు) నిరంతరం కృషి చేస్తుందని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అన్నారు. కనగల్ లో ఆదివారం టియుడబ్ల్యూజేయు మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులను ఇళ్లు ఇళ్ళ స్థలాలను మంజూరు చేయించేందుకు టీయూడబ్ల్యూజేయు పోరాడుతుందన్నారు. అనంతరం కనగల్ మండల ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజేయు) కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సుంకిరెడ్డి జాగాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మల్లెపల్లి నరసింహ ఉపాధ్యక్షులుగా దాసిరెడ్డి నవీన్ రెడ్డి,



మహేశ్వరం రమేష్ కుమార్, కోశాధికారిగా రాయల సునీల్ కుమార్, కార్యదర్శిగా పాలకూరి లింగస్వామి సహాయ కార్యదర్శి గా తొరకొప్పుల నాగయ్య కమిటీ సభ్యులుగా చీదేటి వంశీధర్ రెడ్డి, మాచర్ల లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను జిల్లా అధ్యక్షుడు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్, అక్షర కలం ఎడిటర్ పిట్టల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక




# ఫిర్యాదు బుట్టలో.. వ్యర్థాలు కుప్పల్లో!

**పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు.. సీఎంసీకి వినతి**

**నెల గడిచినా తొలగని వ్యర్థాలు.. జంతు కళేబరాలతో ప్రజారోగ్యానికి ముప్పు**






**శేరిలింగంపల్లి, ఆగస్టు 31(లోకల్ గైడ్):** ప్రజా సమస్యపై ఫిర్యాదు చేసి నెల రోజులు దాటినా పరిష్కారం కనిపించకపోవడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. కైలాష్‌నగర్‌లో నిర్మాణ వ్యర్థాలు, ఇతర చెత్తతోపాటు జంతు కళేబరాలను పడేస్తున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయి. పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదైనా.. మున్సిపల్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా వ్యర్థాల తొలగింపు, అక్రమ డంపింగ్‌కు అడ్డుకట్ట విషయంలో స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని స్థానికులు వాపోతున్నారు. దుర్వాసన, పారిశుద్ధ్య లోపాలతోపాటు ప్రజారోగ్యానికి ముప్పు పొంచి ఉన్నందున అధికారులు తక్షణం స్పందించాలని కోరుతున్నారు. మియాపూర్ సర్కిల్ పరిధిలోని కైలాష్‌నగర్‌లో సర్వే నంబర్ 169లోని స్థలంలో రాత్రివేళల్లో నిర్మాణ వ్యర్థాలను తరలించి పడేస్తున్నారంటూ ఫిర్యాదు చేశారు. జూలై 22న అర్ధరాత్రి 12.30 నుంచి తెల్లవారుజామున 4 గంటల మధ్య సుమారు 50 టిప్పర్ల నిర్మాణ వ్యర్థాలు, ఇతర వ్యర్థ పదార్థాలతోపాటు జంతు కళేబరాలను అక్కడ పడేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వ్యర్థాల కారణంగా పరిసరాల్లో కాలుష్యం, దుర్వాసన ఏర్పడటంతోపాటు నివాసితులు, అక్కడ వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కేసు నమోదైంది.. చర్యల కోసం ఎదురుచూపులుఈ వ్యవహారంపై చందానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ 796/2026 నమోదైంది. స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి వ్యర్థాలను పడేశారన్న ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఫిర్యాదులో బషెట్టి అశోక్, వేణుగోపాల్‌రావు, రాజేశ్ అలియాస్ బుల్లెట్ రాజాతోపాటు మరికొందరి పేర్లు ఉన్నాయి. సుమారు 40 నుంచి 50 మంది, టిప్పర్ డ్రైవర్లు కూడా అక్కడ ఉన్నట్లు ఫిర్యాదుదారు పేర్కొన్నారు.ఇదే స్థలానికి సంబంధించి గతంలో ఎఫ్ఐఆర్ 78/2021 నమోదైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్టు 2023 ఫిబ్రవరి 3న డబ్ల్యూపీ నం.3045/2023లో ఫిర్యాదుదారుడి ప్రశాంత స్వాధీనంలో జోక్యం చేసుకోవద్దని ఆదేశించినట్లు కూడా అందులో ప్రస్తావించారు.మరోవైపు నిర్మాణ వ్యర్థాలు, ఇతర చెత్త, జంతు కళేబరాలను తొలగించి స్థలాన్ని శుభ్రం చేయాలని కైలాష్‌నగర్ వాసులు సీఎంసీ మియాపూర్ సర్కిల్ అధికారులను కోరుతున్నారు. మళ్లీ అక్కడ వ్యర్థాలు పడేయకుండా అడ్డుకట్ట వేయాలని, అక్రమంగా వ్యర్థాలను తరలించే వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికే పోలీసు కేసు నమోదైన నేపథ్యంలో.. మున్సిపల్ అధికారులు స్థలాన్ని పరిశీలించి, పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతు ప్రయోజనమే ధ్యేయంగా ఫారం పాండ్ పనులకు శ్రీకారం... సర్పంచ్ మోతి వీరస్వామి

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అభివృద్ధి బాటలో రేగులగూడెం పంచాయతీలో అభివృద్ధి పనులు**




**కారేపల్లి : లోకల్ గైడ్ న్యూస్, ఆగస్టు 31 :** మండలంలోని రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో రైతు సంక్షేమానికి మరో ముందడుగు పడింది. రైతు వెన్నెబోయిన నాగేశ్వరరావు వ్యవసాయ భూమి వద్ద ఫారం పాండ్ పనులను గ్రామ సర్పంచ్ వీసం మోతీ వీరస్వామి ఆధ్వర్యంలో ప్రారంభించారు. వర్షపు నీటిని నిల్వ చేసుకుని అవసరమైన సమయంలో వ్యవసాయానికి వినియోగించుకునేందుకు ఫారం పాండ్‌లు ఎంతో ఉపయోగపడతాయని సర్పంచ్ మోతీ వీరస్వామి తెలిపారు. రైతుల అవసరాలను గుర్తించి వారికి ప్రయోజనం చేకూరే అభివృద్ధి పనులకు గ్రామపంచాయతీ తరఫున ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో మౌలిక వసతులతో పాటు రైతులకు ఉపయోగపడే పనులను కూడా చేపడుతూ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో సర్పంచ్ మోతీ వీరస్వామి చొరవను గ్రామస్తులు అభినందిస్తున్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా గ్రామ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే అభివృద్ధి దృక్పథానికి అనుగుణంగా..

వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నారని నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే అభివృద్ధి దృక్పథానికి అనుగుణంగా గ్రామస్థాయిలో కూడా ప్రజలకు, రైతులకు ప్రయోజనం చేకూరే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రేగులగూడెం గ్రామపంచాయతీలో సర్పంచ్ మోతీ వీరస్వామి నాయకత్వంలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి వీసం రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈసం భద్రంతో పాటు గ్రామ పెద్దలు పిట్టల వెంకటేశ్వర్లు, రెడ్డబోయిన చిన్న వెంకటేశ్వర్లు, అడపా వెంకటేశ్వర్లు, పిట్టల మధు, పోలెబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.ద

# రాజోలు గ్రామంలో నూతన శివాలయానికి శంకుస్థాపన. ఎమ్మెల్యే రామచంద్రనాయక్




**లోకల్ గైడ్ కురవి, ఆగస్టు 31:** కురవి మండలం రాజోలు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శివాలయానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణ పనులకు శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ.. రాజోలు గ్రామంలో నూతన శివాలయ నిర్మాణం చేపట్టడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. శివాలయం గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని, ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన సహకారం అందించేందుకు తన వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ గౌడ్ ,కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ--ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గొల్లపల్లి రజనీకాంత్, జిల్లా కోశాధికారి గార్లపాటి వెంకట్ రెడ్డి, రాజోలు సర్పంచ్ బానోత్ మంగమ్మ--దేవేందర్, ఉప సర్పంచ్ కొక్కు శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండెల సంజీవ రెడ్డి,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గోప నాయక్, దిశ కమిటీ సభ్యుడు మలోత్ రాజ్ పుత్, పొలంపల్లి గ్రామ సర్పంచ్ బానోత్ లాల్సింగ్, మండల, జిల్లా నాయకులు, గ్రామ నాయకులు, యూత్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే ప్రజలకు ఇబ్బందులే

**చర్లలో సీపీఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కి వినతి**



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంఆర్వోకు వి న తి ప ్ర త ం అందజేశారు. చర్ల ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రత్యేక అంబులెన్స్ ఏర్పాటు చేయాలని నాయకులు కోరారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు అర్హులైన వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బస్టాండ్ నుంచి సాయిబాబా ప్రాంతం వరకు డ్రైనేజీ నిర్మించి రహదారిని పునరుద్ధరించాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని త్వరితగతిన చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు.

# మీరు తాగుతున్నది విస్కీ కాదా!?



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 31 :** ఇన్నాళ్లూ గ్లాసులో పడింది ఒట్టి ఫ్లేవర్ నీళ్లేనా?! రమ్ పేరిట కెమికల్ మిశ్రమం? ఆహార భద్రతా సంస్థ కొత్త రూల్తో తయారీదారులకు బిగ్ షాక్! బాటిళ్ళపై రాబోతున్న ఆ కొత్త లేబుల్ ఏంటి మనం రోజూ చూసే విస్కీ, రమ్ బాటిళ్ల లేబుళ్ల వెనుక ఇన్నాళ్లూ ఒక పెద్ద రహస్యం దాగి ఉంది. దశాబ్దాలుగా మీరు తాగుతున్నది అసలైన మద్యమేనా? లేక కేవలం రుచుల కోసం కలిపిన కెమికల్ మిశ్రమమా? ఈ ఒక్క ప్రశ్నే ఇప్పుడు మద్యం ప్రపంచంలో పెద్ద తుఫాను రేపుతున్నది. సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) తీసుకున్న ఒక సంచలన నిర్ణయం దేశంలోని దిగ్గజ మద్యం కంపెనీలను భయాందోళనకు గురి చేస్తున్నది. ఇన్నాళ్లూ 'ప్రీమియం' అని నమ్మి కొంటున్న పాపులర్ బ్రాండ్లకు ఇకపైఆ పేరు వాడే అర్హతే లేకుండా పోయే ప్రమాదం వచ్చింది. అసలు విస్కీ అంటే ఏంటి? మన దేశంలో తయారవుతున్నది ఏంటి? ఒకే ఒక్క నిబంధనతో మద్యం కంపెనీల ఫార్ములాలు ఎందుకు మారబోతున్నాయి? అసలైన తయారీ విధానం బయటపడితే మద్యం ధరలు ఎందుకు ఆకాశాన్ని తాకుతాయి? మద్యం ప్రియులకు, దిగ్గజ కంపెనీలకు నిద్ర లేకుండా చేస్తున్న ఆ షాకింగ్ రూల్స్.విస్కీ, రమ్ తయారీలో ఆల్కహాల్ను ఏండ్ల తరబడి నిల్వ ఉంచి నేచురల్గా రుచి, సువాసన రప్పించడానికి బదులు కొన్ని కంపెనీలు ఆర్టిఫిషియల్ ఫ్లేవర్స్ వాడుతున్నారు. దీనిపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ ఎస్ఏఐ) అభ్యంతరం తెలిపింది. ఈ నేపథ్యంలో కొన్ని కంపెనీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. కంపెనీలు తమ బాటిళ్ల లేబుళ్లను మార్చాలి (ఉదాహరణకు "ఔష్ట్రఅంఎఎ–టశ్రీఖజశీబతీవఎ ంజూఅతీఓ/=బఎ–టశ్రీఖజశీబతీవఎ ంజూఅతీఓ ?? ) లేదా తయారీ విధానాన్ని సవరించుకోవాలి. దీని కోసం ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులు 90 రోజుల గడువు ఇచ్చారు. ఫలితంగా మద్యం తయారు చేసే కంపెనీలకు ఖర్చులు పెరిగాయి. ముడిసరుకు కొరత ఉండటం, లేబులింగ్ విధానంలో మార్పు తీసుకురావడంతో ప్రొడక్ట్ తయారీలో సవాళ్లు ఎదురవుతున్నాయి.వాసన, రుచికి ఆర్టిఫిషియల్ ఫ్లేవర్లు దేశంలో చాలా మద్యం కంపెనీలు చీప్ గా దొరికే 'న్యూట్రల్ ఆల్కహాల్' (ఈఎన్ఏ)కు ఆర్టిఫిషియల్ ఫ్లేవర్స్ కలిపి విస్కీ, రమ్ తయారుచేస్తుంటాయి. ఈఎన్ఏఏకు ఎలాంటి వాసన, రుచి ఉండదు. ఇదొక నార్మల్ ఆల్కహాల్, చాలా తక్కువ డబ్బులతో దీన్ని తయారు చేయొచ్చు. ఈ నార్మల్ ఆల్కహాల్ కు విస్కీ, రమ్ వాసన, రుచి వచ్చేందుకు ఆర్టిఫిషియల్ ఫ్లేవర్లు కలుపుతున్నారు. ఏండ్ల తరబడి బారెళ్లలో మగ్గబెట్టకుండా... ఈఎన్ కు ఫ్లేవర్లు యాడ్ చేసి తక్కువ ఖర్చుతో.. తక్కువ టైమ్లో విస్కీ/రమ్ తయారు అమ్మేస్తున్నారు. ఈ తరహా కల్తీ విస్కీ, రమ్ తయారీపై ఎఫ్ఎస్ఎస్ఏఐ అభ్యంతరం చెప్పడంతో దశాబ్దాలుగా నడుస్తున్న వ్యాపారానికి బ్రేక్ పడింది.ఆర్టిఫిషియల్ ఫ్లేవర్ల స్థానంలో ప్యూర్ మ్యాచుర్డ్ స్పిరిట్ వాడితే.. ఇన్నాళ్లూ జనాలు తాగుతున్న బ్రాండ్ల పాత రుచి మారిపోతుంది.సాధారణ ఆల్కహాల్ (ఈఎన్ఏ) తయారు చేయడం చాలా చౌక (లీటరు సుమారు రూ.65). అదే మ్యాచుర్డ్ ఆల్కహాల్ అయితే.. చెక్క పీపాల్లో ఏండ్ల తరబడి దాచి ఉంచాలి. ఇది చాలా ఖరీదు (లీటరు పైన5.200 పైన 250). 4 రెట్లు ఎక్కువ ఖరీదైన ముడిసరుకుతో తయారీ ఖర్చు పెరిగిపోతుంది. ఆ భారాన్ని కంపెనీలే భరిస్తే లాభాలు పడిపోతాయి.. లేదంటే ఆ భారాన్ని మద్యం ప్రియులపై వేయాలంటే రేట్లు పెంచాల్సి ఉంటుంది.

# ఆదివాసీ యువతి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

**బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి.. ఆదివాసీ హక్కుల వేదిక డిమాండ్ :**

**రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు దొర**



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఆదివాసీ యువతి తుక్కుగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తూ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, ఆమె మృతికి కారణమైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక డిమాండ్ చేసింది. ఈ ఘటన అత్యంత విషాదకరమైనదని వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు దొర అన్నారు. ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే ఆదివాసీ యువతుల భద్రతపై ప్రభుత్వాలు, ప్రైవేట్ సంస్థల యాజమాన్యాలు ప్రత్యేక బాధ్యత వహించాలని కోరారు. యువతిపై అఘాయిత్యానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఎలాంటి జాప్యం లేకుండా కేసు నమోదు చేసి, అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. యువతి మృతికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కారణమైన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా బాధ్యులను చేసి, చట్టం అనుమతించే అత్యంత కఠినమైన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబం తీవ్ర విషాదంలో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించడంతో పాటు, కుటుంబంలో అర్హత ఉన్న ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఇరప రాజు దొర డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయ సహాయం అందించి, కేసు దర్యాప్తును పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. ఆదివాసీ యువతుల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రైవేట్ ఆసుపత్రులు, ఇతర సంస్థల్లో పనిచేస్తున్న మహిళలకు సురక్షితమైన పని వాతావరణం కల్పించేలా సంబంధిత అధికారులు కఠినమైన పర్యవేక్షణ చేపట్టాలని వేదిక నాయకులు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక అండగా నిలుస్తుందని, అవసరమైతే ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనలు చేపడతామని ఆదివాసీ యువ నాయకులు పాయల కన్నారావు, నూపా కృష్ణ, కుంజా చంటి, శివ, ఆదివాసీ మహిళా జేఏసీ నాయకురాలు బీరబోయిన రాణి, ఇరప అపర్ణ తదితరులు తెలిపారు.

# వృద్ధాప్యంలో ఆసరాగా 'ప్రణామ్'

**దే కేర్ సెంటర్‌లో వృద్ధులతో కలసి అల్పాహారం చేసిన కలెక్టర్ రాజర్షి షా**




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 31 :** వృద్ధాప్యంలో ఒంటరితనానికి దూరంగా ఆహ్లాదకర వాతావరణంలో సమయం గడిపేందుకు 'ప్రణామ్' డే కేర్ సెంటర్లు చక్కటి వేదికగా నిలుస్తున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. వయోవృద్ధులకు సాంత్వన, మానసిక ఉల్లాసం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. వృద్ధులంతా 'ప్రణామ్' సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సోమవారం 'ప్రణామ్' వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ కేంద్రంలోని వసతులను పరిశీలించారు. వృద్ధులకు అందుతున్న సేవలు, కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు.అనంతరం కలెక్టర్ స్వయంగా వృద్ధులకు అల్పాహారం వడ్డించారు. వారితో కలసి అల్పాహారం చేశారు. తమతో కలసి కూర్చొని ఆత్మీయంగా మాట్లాడిన కలెక్టర్‌కు సీనియర్ సిటిజన్లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మారుతున్న జీవన విధానంతో వయోవృద్ధులు ఒంటరితనానికి గురికాకుండా పగటి సమయంలో ఆహ్లాదకర వాతావరణంలో గడిపేందుకు 'ప్రణామ్' డే కేర్ సెంటర్ ఉపయోగపడుతుందన్నారు. వృద్ధులకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలతోపాటు మానసిక ప్రశాంతత, సామాజిక భద్రత కల్పించడమే ఈ కేంద్రాల ప్రధాన ఉద్దేశమని వివరించారు.కేంద్రంలో అందించే రోజువారీ ఆరోగ్య పర్యవేక్షణ, వినోద కార్యక్రమాలు, పరస్పర ఆత్మీయత వృద్ధుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి మిల్కా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ సిటిజన్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై ఇక సమరమే!

**సెప్టెంబర్ 2 నుంచి సమరభేరి.. ప్రజల గొంతుకై ఉద్యమిస్తాం: మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్**



**ఇల్లందు : లోకల్ గైడ్ న్యూస్ , ఆగస్టు 31 :** కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనపై ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2వ తేదీ నుంచి నిర్వహించనున్న 'సమరభేరి' కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ పిలుపునిచ్చారు. కేటీఆర్ పిలుపు మేరకు ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఇల్లందు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలతో హరిప్రియ నాయక్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పోలిస్తే ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన బాధ్యత బీఆర్ఎస్ శ్రేణులపై ఉందన్నారు. సెప్టెంబర్ 2 నుంచి ప్రారంభమయ్యే సమరభేరి కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. పట్టణ, మండల, గ్రామస్థాయిలో కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని హరిప్రియ నాయక్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అంతోటి అచ్చయ్య, సామ మోహన్‌రెడ్డి, మల్లెంపటి శ్రీనివాసరావు, కాట్రాల రాంబాబు, బోడేపూడి బుచ్చిబాబు, బీఆర్ఎస్ సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి అల్లం నాగేశ్వరరావుకు ఘన సన్మానం



**భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ :** భద్రాచలంలోని కరకట్ట వద్ద ఉన్న కమ్మ సత్రంలో ఆర్టీసీలో ఎల్ఐసీగా పనిచేసి పదవీ విరమణ చేసిన అల్లం నాగేశ్వరరావు పదవీ విరమణ సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెన్షనర్ల నాయకులు హాజరై అల్లం నాగేశ్వరరావు దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ఎల్.వి. ప్రసాద్, గౌరవ అధ్యక్షుడు చంద్ర సుబ్బయ్య చౌదరి, కోశాధికారి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు ముగడ హరినాథ్ రాజబాబు, శివ ప్రసాద్, నాలం సత్యనారాయణ, కిషన్ రావు, సూరిశెట్టి కృష్ణ, చలవాది శ్రీనివాసరావు, కన్నయ్యలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదవాలి

**జిల్లా కలెక్టర్ ప్రియాంక.**



**నారాయణపేట ఆగస్టు 31:** ఉన్నత లక్ష్యాలను నిర్దేశిం చుకుని, వాటి సాధన కోసం క్రమశిక్షణతో నిత్యం సాధన చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక విద్యార్థినులకు సూచించారు.సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల గురుకుల బాలికల పాఠశాల/కళాశాలను జిల్లా కలెక్టర్ సందర్శించి ఇంటర్మీ డియట్ విద్యార్థినులతో ముచ్చటించారు.ఈ సందర్భంగావిద్యార్థినులను ఒక్కొక్కరినీ వారి ఇష్టమైన సబ్జెక్టులు, భవిష్యత్ లక్ష్యా ల గురించి అడిగి తెలుసు కున్నారు.ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు సంబంధించి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని కలెక్టర్ సూచిం చారు. ముఖ్యంగా నీట్ కు ఇప్పటి నుంచే పక్కా ప్రణా ళికతో సిద్ధం కావాలని, ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి చదువుతో పాటు పునశ్చరణ, మాక్ టెస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యార్థినులు తమకు ఆసక్తి ఉన్న రంగంలో ఉన్నత స్థాయికి ఎదగ డానికి కష్టపడి పనిచేయాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చదువులో లేదా వసతి, భోజనం, ఇతర సౌకర్యాల కు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.విద్యార్థినులతో కలెక్టర్ స్వయంగా ముచ్చ టించడం పట్ల వారు సంతో షం వ్యక్తం చేశారు.

ఫోటో రైట్ అప్:2.విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

## ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రియాంక.**



**నారాయణపేట ఆగస్టు 31:** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా గుర్తించిన అనామలీస్, నాన్-లింక్డ్ కేసులను నిబంధనల ప్రకారం పరిష్కరించి, ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం కొనసాగుతున్న క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ప్రక్రియ, డ్రాఫ్ట్ ఓటరు జాబితా అనంతరం గుర్తించిన కేసులపై సమీక్షించారు.జిల్లాలో మండలాల వారీగా గుర్తించిన అనామలీస్, నాన్-లింక్డ్ కేసులు, జారీ చేసిన నోటీసులు, నోటీసులు అందించిన వారి వివరాలు, పెండింగ్‌లో ఉన్న కేసుల పూర్తి సమాచారాన్ని సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత తేదీలో అవసరమైన ఆధా రాలతో హాజరయ్యేలా బీ ఎల్ వో లు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఆమోదించ బడిన డాక్యుమెంట్లలో ఏదైనా ఒకదాన్ని సమర్పించినప్పుడు, సంబంధిత పత్రాలను పరిశీలించి స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ ప్రక్రియ ఉద్దేశం అర్హులైన ఓటర్లను తొలగించడం కాదని, అవసరమైన ఆధా రాల ద్వారా వారి వివరాల ను ధృవీకరించడమేనని కలెక్టర్ స్పష్టం చేశారు. వివాహం, వలస, కుటుంబ వివరాల్లో మార్పులు, తల్లి దండ్రుల డాక్యుమెంట్లు అందుబాటులో లేకపోవ డం వంటి ప్రత్యేక కేసులను నిబంధనల మేరకు పరిశీ లించాలని తెలిపారు. ఇప్పటికీ ఆన్‌లైన్‌లో లింక్ చేసుకునే అవకాశం ఉన్న నాన్-లింక్డ్ కేసులను సంబంధిత వ్యక్తులకు తెలియజేసి వెంటనే పూర్తి చేయించాలనిసూచించారుప్రతి బీ ఎల్ వో తమ పరిధిలోని కేసులపై పూర్తి అవగాహన కలిగి ఉండా లని, అవసరమైన డాక్యు మెంట్లు మరియు కేసుల పురోగతితో సిద్ధంగా ఉండా లని కలెక్టర్ ఆదేశించారు. క్లిష్టమైన కేసులను ప్రత్యేకం గా గుర్తించి, అవసరమైన సందర్భాల్లోఉన్నతాధికారుల మార్గదర్శకాలు తీసుకోవాలనిసూచించారు. రాజకీయ పార్టీల ప్రతిని ధులు, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎన్నికల విభా గం అధికారిని జయసుధ, రాజకీయ పార్టీల ప్రతినిధు లు సుదర్శన్ రెడ్డి, మహ్మద్ సలీం, రాఘవ చౌదరి, రాములు, వెంకట్రామ్ రెడ్డి, కెంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:3.సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

# బాలికల ఆరోగ్యం, పరిశుభ్రతకు పెద్దపీట

**83 ఉన్నత పాఠశాలల కు శానిటరీ న్యాప్కిన్ ఇన్సినరేటర్ల పంపిణీ**



**నారాయణపేట ఆగస్టు 31:** బాలికలకు పరిశుభ్రమైన, సురక్షితమైన విద్యా వాతా వరణం కల్పించేందుకు జిల్లా కలెక్టర్ ప్రియాంక ప్రత్యేక చొరవతో జిల్లాలో బాలికల నమోదు ఉన్న 83 ఉన్నత పాఠశాలలకు సోమవారం శానిటరీ న్యాప్కిన్ ఇన్సినరేటర్లను స్వచ్ఛ భారత్ మిషన్ నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాలికల రుతుక్రమ పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు పాఠశాలల్లో అవసరమైన సదుపాయాలు కల్పించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ఇన్సినరేటర్ల వినియోగంతో శానిటరీ వ్యర్థాలను సురక్షితంగా నిర్వీర్యం చేసి పాఠశాలల్లో పరిశుభ్రమైనవాతావరణాన్ని కొనసాగించవచ్చని పేర్కొన్నారు.బాలికలకు వ్యక్తిగత రుతుక్రమ ఆరోగ్యం, శానిటరీ వ్యర్థాల సురక్షిత నిర్వహణపై అవగాహన కల్పించాలనిప్రధానోపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి గోవింద రాజు, అకడమిక్ మానిట రింగ్ ఆఫీసర్ విద్యాసాగర్, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, జెండర్ కోఆర్డినేటర్ సంగీత తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:4.శానిటరీ న్యాక్ పిన్ ఇండినరేటర్లు పంపిణీ చేసిన కలెక్టర్

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## 62వ రోజు కొనసాగిన లయన్స్ క్లబ్ 'అన్నదానం'



**నారాయణపేట, ఆగస్టు వ 29 :** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా సోమవారం 62వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలో కొనసాగింది.నారాయణపేట గురురాఘవేంద్ర సేవా సమితి అన్నదా నాన్ని స్పాన్సర్ చేసి అన్నదాన కార్యక్రమాన్నిప్రారంబించారు.స్వామి వివేకానంద పార్క్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లా డుతూ సమా జంలో అవసరమైన వారికి అండగా నిలవడం, సామాజిక బాధ్యతగా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినారాయణ భట్టా డ్ ,శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, డాక్టర్ సచిన్ రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు హమ్మేష్ చారి, గోపినాథ్,అనంత రావు, శేషు,మురళీధర్ ,వినోద్ ,రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:5.అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

## మద్యం దందాపై 'ప్రజావాణి' లో ఫిర్యాదు.. ఇక ఎక్సైజ్ వంతే!

### సిండికేట్ ఆరోపణలపై సమగ్ర విచారణకు డిమాండ్.. వైన్ షాపులు, బెల్ట్ షాపుల సరఫరాపై నిఘా అవసరం




**కారేపల్లి, ఆగస్టు 31 ( లోకల్ గైడ్ న్యూస్ ) :** మండలంలో కొంతకాలంగా చర్చనీయాంశంగా మారిన మద్యం 'సిండికేట్' ఆరోపణలు తాజాగా ప్రజావాణికి చేరాయి. మద్యం వ్యాపార నిర్వహణలో నిబంధనలు పాటిస్తున్నారా..? అనుమతులు పొందిన వారే దుకాణాల్లో పనిచేస్తున్నారా..? వైన్ షాపుల నుంచి గ్రామీణ ప్రాంతాల్లోని బెల్ట్ షాపులకు మద్యం ఎలా చేరుతోంది..? అనే అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు అందజేశారు. ఎక్సైజ్ ఎస్సై వసంతలక్ష్మి దరఖాస్తును స్వీకరించారు.

సిండికేట్ ఆరోపణలపై విచారణకు డిమాండ్

మండలంలోని మద్యం దుకాణాల నిర్వహణ వెనుక 'సిండికేట్' వ్యవహారం ఉందంటూ వస్తున్న ఆరోపణల్లో వాస్తవమెంత అన్నది తేల్చాలని ఫిర్యాదుదారులు కోరినట్లు సమాచారం. వైన్ షాపుల్లో స్టాక్, విక్రయాలు, సిబ్బంది వివరాలతో పాటు గ్రామీణ ప్రాంతాలకు మద్యం సరఫరా అవుతున్న తీరును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరుతున్నారు.

ప్రైవేటు వ్యక్తుల వ్యవహారంపైనా ఆరోపణలు

ఎక్సైజ్ అధికారులు చేపట్టాల్సిన తనిఖీల తరహాలో కొందరు ప్రైవేటు వ్యక్తులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలను సైతం పరిశీలించాలని ఫిర్యాదులో కోరినట్లు తెలుస్తోంది. ఈ అంశంపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

ఆకస్మిక తనిఖీలు చేస్తారా..?

ప్రజావాణిలో నేరుగా ఫిర్యాదు అందడంతో ఇప్పుడు ఎక్సైజ్ శాఖ తీసుకోబోయే చర్యలపై ఆసక్తి నెలకొంది. ఫిర్యాదును సాధారణ దరఖాస్తుగా పరిగణిస్తారా..? లేక మండలంలోని మద్యం దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారా..? 'సిండికేట్' ఆరోపణల వెనుక వాస్తవాలను వెలికితీస్తారా..? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. వైన్ షాపుల స్టాక్, విక్రయాల రికార్డులు, సిబ్బంది వివరాలు, గ్రామీణ ప్రాంతాలకు మద్యం సరఫరా అవుతున్న తీరుపై తనిఖీలు నిర్వహిస్తే ఆరోపణల్లో నిజానిజాలు తేలే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, అక్రమాలు నిర్ధారణైతే బాధ్యులు ఎవరైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## రేజర్ల గ్రామంలో ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

### మహోత్సవంలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్



సత్తుపల్లి, ఆగస్టు 31: లోకల్ గైడ్:సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గారు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన సాలి బాబురావు గారి నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గారు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, రేజర్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రేవంత్ 1000 రోజుల పాలనలో మోసం తప్పా చేసింది శూన్యం

### టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



నారాయణపేట ఆగస్టు 31:రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సి ఎం రేవంత్ రెడ్డి 6గ్యారంటీలు--420 హామీల పేరుతో ప్రజలను మోసం చేయడం తప్ప చేసిందేమీ లేదనీ నారా యణపేట జిల్లా టి ఆర్ ఎస్ అధ్యక్షుడు గావినోళ్ల శ్రీని వాస్ విమర్శించారు.ఈ సందర్బంగా విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను నమ్మించి ఓట్లు పొంది అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపిం చారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హామీ ఏమైం దనీ ప్రశ్నించారు.బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి, బీసీలకు న్యాయం చేయడంలో మాత్రం ప్రభు త్వం విఫలమైందని అన్నారు.42 శాతం రిజర్వేషన్లు ఎప్పుడు అమలు చేస్తారో స్పష్టం చేయాలనిడిమాండ్ చేశారు.రైతులు, మహిళలు, యువతకు ఇచ్చిన హామీలు ఏమయ్యా యనీమహిళలకు నెలకు 2,500, రైతులకు 15,000 రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు12,000, నిరు ద్యోగులకుఉద్యోగాలు--భృతి హామీలపై ప్రభుత్వం ప్రజలకు పూర్తి లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు.1000 రోజుల పాల నపై శ్వేతపత్రం విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి రావ చ్చు కానీ ప్రజల సమస్యల నుంచి తప్పించుకోలేరనీ ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.

ఫోటో రైట్ అప్:6.గవినోళ్ల శ్రీనివాస్

## విద్యార్థులకు చిన్ననాటి నుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన అవసరం

### జిల్లా కలెక్టర్ ప్రియాంక.

**నారాయణపేట ఆగస్టు 31:** విద్యార్థులకు చిన్ననాటి నుంచే డబ్బు వినియోగం, పొదుపు, పెట్టుబడులు, ఆర్థిక ప్రణాళిక వంటి అంశాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరం అని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లోని ఎర్ర గుట్ట వద్ద గల గురుకుల బాలికల పాఠశా లలో స్వత: ఫాండేషన్ సౌజన్యంతో జిల్లాలోని ఎంఈవో, హెచ్ ఎం లకు ఫైనాన్స్ లిటరసీ, మనీ మంత్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫైనాన్షియల్ లిటరసీ కార్యక్రమానికి జిల్లాలోని 88 ప్రాథమికోన్నత పాఠ శాలలు, ఎంపిక కావడం విద్యార్థులతో పాటు ఉపా ధ్యాయులకు కూడా గొప్ప అవకాశమన్నారు. డబ్బు సంపాదించడం ఎంత ముఖ్యమో, సంపాదించిన డబ్బును సక్రమంగా పొదు పు చేయడం, సరైన విధం గా పెట్టుబడి పెట్టడం, భవి ష్యత్ అవసరాలకు అను గుణంగా ఆర్థిక ప్రణాళిక రూపొందించుకోవడం అంతకంటే ముఖ్యమని తెలిపారు.ప్రస్తుతం సోషల్ మీడియా, టెక్నాలజీ ద్వారా త్వరగా ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే ఆకర్షణీయమైన ప్రకట నలు, తప్పుడు పెట్టుబడి పద్ధతులు విద్యార్థులు, యువతను ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. అత్యాశకు లోనై ఆర్థికంగా నష్టపోయి,




సమస్యలను ఎదుర్కొంటున్న ఘటనలు మనం చూస్తున్నామని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులనునివారించేందుకు విద్యార్థులకు ఆర్థిక విషయాలపై సరైన అవగా హన కల్పించాల్సిన అవ సరం ఉందన్నారు.పాఠశాల స్థాయిలోనే ఆర్థిక అక్షరాస్య తను సాధారణ విద్యా విధా నంలో భాగంగా ప్రవేశపెట్టా ల్సిన అవసరం ఉందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. 12వ తరగతి వరకు చాలా మంది విద్యార్థులు స్వయం గా పెద్ద మొత్తంలో డబ్బు ను నిర్వహించే అవకాశం ఉండదని, భవిష్యత్తులో ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బు చేతికి వచ్చినప్పుడు దానిని ఎలా సక్రమంగా వినియోగించాలో తెలియక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని అన్నారు.స్వతహా ఫౌండే షన్ సహకారంతో జిల్లాలో ఫైనాన్షియల్ లిటరసీ కార్యక్రమం అమలు కావడంఅభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని మరిన్ని పాఠశాల లకు విస్తరించేలా రానున్న రోజుల్లో ప్రణాళిక రూపొంది స్తామని తెలిపారు. ఉపాధ్యాయులు తమ రెగ్యులర్ డే ప్లాన్, సబ్జెక్ట్ ప్లాన్‌లతో పాటు ఫైనాన్షి యల్ లిటరసీకి కూడా ప్రత్యేక సమయం కేటాయిం చాలని కలెక్టర్ సూచించా రు. హెడ్‌మాస్టర్లు ఈ కార్య క్రమాన్ని పాఠశాల స్థాయి లో సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొం దించుకోవాలని కోరారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే భాషలో రూపొందించిన పుస్తకాలు, బోధనా సామగ్రి వెనుక ఎంతోమంది కృషి ఉందని, వాటిని విద్యార్థులకు నాణ్యమైన రీతిలో అందిం చడం ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు. భవిష్యత్తులోపాఠశాలలను ఆకస్మికంగాసందర్శించినప్పుడు ఫైనాన్షియల్ లిటరసీ కార్యక్రమం ఏ విధంగా అమలవుతుందో పరిశీలిస్తానని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే ఈ కార్యక్ర మాన్నిఉపాధ్యాయులందరూ బాధ్యతగా తీసుకొని విజయవంతంగా అమలు చేస్తారనే నమ్మకం తనకు ఉందని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, ఏ ఎం వో విద్యా సాగర్, ఆ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:1.సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి...

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు

**ఖమ్మం, ఆగస్టు- 31: లోకల్ గైడ్:** ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు జిల్లాలో ఉన్న విద్య, వైద్య, ఇతర అంశాలను సూచిస్తూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, జిల్లా పరిధిలో సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామ పంచాయతీకి చెందిన సంతోష్ లకావత్





గ్రామంలో ప్రత్యేక అధికారి పాలన కాలంలో సుమారు 9 లక్షల రూపాయల వరకు జరిగిన బిల్లుల చెల్లింపులపై సమగ్ర విచారణ, ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిప్యూటీ సీఈఓ ఖమ్మంకు రాస్తూ సెప్టెంబర్ 9 నాటికి విచారణ జరిపి రిపోర్టు న మ ర్పిం చా ల్సిం ది గా అదనపు కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలం తాళ్లూరి వెంకటాపురం గ్రామానికి చెందిన పాశం నాగేశ్వరరావు తన కుమార్తె పాశం ప్రియమణిని లంకపల్లి బిసి గురుకులం నుంచి రెబ్బవరం బీసీ గురుకులం పాఠశాలకు మార్చాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్సిఓ బిసి సంక్షేమ అధికారికి రాస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. తిరుమలాయపాలెం మండలం తాళ్లచెరువు గ్రామానికి చెందిన జోగుపర్తి బుచ్చమ్మ తన భర్త మరణించిన తర్వాత తనకు తెలియకుండా భర్త పేరు మీద ఉన్న ఆరు ఎకరాల 30 గుంటల భూమి తన కుమారుడు, కోడలు వారి పేరు మీద పాస్ పుస్తకం చేయించుకున్నారని, ఇప్పుడు తన సంరక్షణకు కూడా ఎటువంటి సహాయం చేయడం లేదని తన పోషణ పరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం చేయండి -- మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపండి... అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు**
**41వ నేత్రదాన పక్షోత్సవాలు**
**మరణించిన 6 నుంచి**
**8 గంటల్లోపు నేత్రదానం చేయాలి**
**ఒకరి నేత్రదానంతో ఇద్దరికి చూపు లభించే అవకాశం**
**కళ్లద్దాలు వాడేవారు, మధుమేహం, బీపీ, ఆస్తమా**
**ఉన్నవారు కూడా నేత్రదానం చేయవచ్చు**
**ఐడీఓసీలో నేత్రదానంపై అవగాహన కార్యక్రమంలో**
**పాల్గొన్న అదనపు కలెక్టర్లు**




**ఖమ్మం, ఆగస్టు -31: లోకల్ గైడ్: :** నేత్రదానం చేయడం ద్వారా మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన నేత్రదాన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు డాక్టర్ పి. శ్రీజతో పాటు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేత్రదాన ప్రాధాన్యత, అర్హతలు, నేత్రదానం సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ఖమ్మం నేత్రనిధి అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 41వ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న నేత్రదాన అవగాహన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "నేత్రదానం చేయండి -- మరోకరి జీవితంలో వెలుగులు నింపండి" అనే సందేశంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. నేత్రదానం ఎవరైనా చేయవచ్చని తెలిపారు. కళ్లద్దాలు వాడేవారు, మధుమేహం, బీపీ, ఆస్తమా వంటి వ్యాధులతో బాధపడేవారు, కంటిశుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారు కూడా నేత్రదానం చేయవచ్చని పేర్కొన్నారు. కామెర్లు, ఎయిడ్స్, బ్లడ్ క్యాన్సర్ కారణంగా మరణించిన వారు నేత్రదానానికి అనర్హులని, ఇతర కారణాలతో మరణించిన వారు ఏ వయస్సులోనైనా నేత్రదానం చేయవచ్చని తెలిపారు. ఒకరి నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు లభించే అవకాశం ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు.




నేత్రదానం వల్ల మృతదేహం ముఖాకృతిలో ఎలాంటి మార్పు ఉండదని, కంటి పై పొర అయిన లికార్నియాను మాత్రమేలి సేకరిస్తారని చెప్పారు. నేత్రదానం చేసిన వ్యక్తి మరణించిన అనంతరం కుటుంబ సభ్యులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, నేత్రదానం ఒక మహత్తర సేవగా గుర్తించాలని కోరారు. మరణించిన వ్యక్తి నుంచి 6 నుంచి 8 గంటల్లోపు నేత్రాలను సేకరించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. మరణించిన వెంటనే కళ్లను మూసి వాటిపై తడి గుడ్డ లేదా ఐస్ ముక్క ఉంచాలని, తల క్రింద రెండు దిండ్లు ఎత్తుగా ఉంచాలని, ఫ్యాన్‌ను ఆఫ్ చేయాలని సూచించారు. మరణం సంభవించిన వెంటనే ఖమ్మం నేత్రనిధికి సమాచారం అందించడం ద్వారా సకాలంలో నేత్రదానం చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.తమ చుట్టుపక్కల ఎవరైనా మరణించి నప్పుడు వారి కుటుంబ సభ్యులను నేత్రదానానికి ప్రోత్సహించి ఖమ్మం నేత్రనిధికి సమాచారం అందించాలని సూచించారు. "సర్వేంద్రియానాం నయనం ప్రధానం -- నేత్రదానం శ్రేష్ఠదానం" అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.నేత్రదానం చేసిన వారి భౌతికకాయాన్ని ఖమ్మం పట్టణంలోని ఆసుపత్రుల నుంచి వారి స్వస్థలానికి తరలించేందుకు ఖమ్మం నేత్రనిధి ఆధ్వర్యంలో ఉచిత వ్యాన్ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. అంతిమయాత్ర సమయంలో వైకుంఠధామం వరకు కూడా ఉచిత వాహన సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. నేత్రదానం చేయదలచిన వారు లేదా నేత్రదానానికి సంబంధించిన వివరాల కోసం ఖమ్మం ఐ బ్యాంక్ సెల్ నంబర్లు 9397191919, 9247571995 నందు సంప్రదించాలని అదనపు కలెక్టర్ సూచించారు. నేత్రదానంపై కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రజలకు అవగాహన కల్పిస్తూ నేత్రదాన ఉద్యమాన్ని మరింత విస్తృతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిబిసిఎస్ డాక్టర్ బి. వెంకట నర్సయ్య, ఆప్తాలమిక్ సిబ్బంది ప్రవీణ్, నరేష్, కౌన్సిలర్ హరిప్రసాద్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

# పొలాల్లో శాస్త్రవేత్తల బృం దం క్షేత్రస్థాయి పరిశీలన



**నారాయణపేట ఆగస్టు 31:** నారాయణపేటమండలంలోని పెరపల్ల, శాసన్‌పల్లి గ్రామాల్లో రైతుల పత్తి, వరి, కంది పంటలను సోమవా రం క్షేత్ర సందర్శనలో భాగంగా డా. ఈటెల సత్య నారాయణ, ఏఆర్ఎస్ తాండూర్ శాస్త్రవేత్తలు స్వాతి, మాణిక్య మిన్ని సందర్శించారు. ఈ సంద ర్భంగా వివిధ పంటల్లో కనిపిస్తున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటికి గల కారణాలను గుర్తించారు.పత్తి పంటలో కొన్ని ప్రాంతాల్లో పారావిల్ట్ ఆకస్మిక వడలు తెగులు లక్షణాలను గుర్తించి పంట లో నీటి నిర్వహణ, నేల పరిస్థితులు,పంట ఆరోగ్యం పై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే వరి పొలాల్లో సల్ఫైడ్ ప్రభావం లక్షణాలను గుర్తించి, నీటి యాజమాన్యం తగిన వ్యవసాయ చర్యలను పాటించాలనిసూచించారు.పంటల ఎదుగుదల, దిగు బడులు మెరుగుపడేందుకు సిఫారసు చేసిన ఎరువుల ను సరైన మోతాదులో, సరైన సమయంలో విని యోగించడం అత్యంత ముఖ్యమని శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. అవసరానికి మించి ఎరు వులు వినియోగించకుండా, పంట దశను బట్టి సమతు ల్య ఎరువుల యాజమా న్యాన్ని పాటించాలని సూచించారు.కంది పంటను కూడా పరిశీలించి, ప్రస్తుతం పంట ఎదుగుదల పరిస్థి తులను బట్టి తగిన యాజ మాన్య చర్యలు చేపట్టాలని రైతులకు సూచనలు చేశారు. పంటల్లో సమస్య లు కనిపించిన వెంటనే శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులను సంప్ర దించి సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని సూచిం చారు.ఈ క్షేత్ర సందర్శన ద్వారా రైతుల పొలాల్లోనే పంట సమస్యలను గుర్తిం చి, శాస్త్రీయ పరిష్కారాల ను అందించడం ద్వారా పంటల ఉత్పాదకతను పెంచేందుకు చర్యలు చేపట్టినట్లు డా. ఈటెల సత్యనారాయణ తెలి పారు.

ఫోటో రైట్ అప్:7.పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

## -- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 31 :** ఉట్నూర్ మండలం లోని జెండాగూడకు చెందిన భగవంత్రావు పటేల్, చెరువుగూడకు చెందిన మారు పటేల్, మొర్రిపేటకు చెందిన మాణిక్ రావు జెలపాత్, దంతలపల్లి గ్రామపంచాయతీకి చెందిన సుభాష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్య వైపు అడుగులు వేయాలి: జోగు రామన్న



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 31 :** అన్నా భాఊ సాఠే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి జోగు రామన్న పిలుపునిచ్చారు. సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌లో నిర్వహించిన అన్నా భాఊ సాఠే జయంతి కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత అన్నా భాఊ సాఠే, లాహుజీ,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానికులు జోగు రామన్నను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో బీసీ, మైనార్టీ తదితర గురుకుల విద్యాసంస్థలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన గురుకులాల ద్వారా ఎంతోమంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి నేడు ఇంజనీర్లు, వైద్యులు, ఇతర ఉన్నత స్థానాల్లో నిలుస్తున్నారని అన్నారు. ఆదిలాబాద్‌లోని కేంద్రీయ విద్యాలయానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది ఎకరాల స్థలాన్ని కేటాయించి విద్యార్థులకు విద్యా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. అన్నా భాఊ సాఠే గొప్ప సాహితీవేత్తగా, సామాజిక చైతన్యవేత్తగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని జోగు రామన్న అన్నారు. అదేవిధంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అందిపుచ్చుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేలా తల్లిదండ్రులు, సమాజంలోని పెద్దలు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, దమ్మపాల్, సచిన్, గైక్వాడ్ యాదవ్, సునీల్ వాగ్మారే, సూర్యవంశీ, శివాజీ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మహాదీక్షను విజయవంతం చేయాలి

**సెప్టెంబర్ 5, 6న ఇందిరాపార్క్ లో ఆందోళన**

**నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్**



**ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, లోకల్ గైడ్ ఆగస్టు 31:** 22ఏ భూముల పేరుతో జరుగుతున్న అక్రమాలను నిరసిస్తూ బీజేపీ ఆధ్వ ర్యంలోసెప్టెంబర్ 5,6 తేదీల్లో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న రెండు రోజుల మహాదీక్షను విజయవంతం చేయాలని నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రితేష్ రాథోడ్ పిలుపుని చ్చారు. సోమవారం ఉట్నూర్లో నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్రెడ్డి చేపట్టనున్న దీక్షకు ఉట్నూర్ మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక మంలో బీజేపీ ఉట్నూర్ మండల అధ్యక్షుడు బింగి వెంకటేష్, జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గాలి శ్రీకాంత్, ఎస్టీ మోర్చా కార్యదర్శి రాథోడ్ శేషరావు, మండల ప్రధాన కార్యదర్శి సాల్గర్ రవీందర్ పాల్గొన్నారు.

# బకాయిలైనా చెల్లించు లేదా అపాయింట్ మెంట్ అయినా ఇవ్వండి..

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 31 :** రేవంత్ రెడ్డికి బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు బహిరంగ లేఖ పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు లేఖ రాశారు.రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయకపోతే 8 లక్షల మంది విద్యార్థులు రాసిన లేఖలను సీఎంకు అందిస్తామని ఇందుకోసం సీఎం అపాయింట్ మెంట్ కోరుతూ లేఖ రాశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనిపై ప్రభుత్వం స్పందిస్తున్న తీరు ఏమాత్రం సానుకూలంగా లేదని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# పేటలో సిరి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంబించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**నారాయణపేట ఆగస్టు 31:** నారాయణపేట జిల్లా కేంద్రంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి సిరి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను సోమవారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి ప్రారంబించారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన పాల మూరు ఎంపీ డీకే అరుణ పాల్గొన్నారు.కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ సి ఎచ్. ప్రియాంక ,జిల్లా ఎస్పీ వినీత్ ,మున్సిపల్ చైర్మన్ శ్వేత సత్య యాదవ్, వైస్ చైర్మన్ మంజుల జీ ఆర్ రెడ్డి,బిజెపి సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,రాష్ట్ర నాయకులు పవన్ కుమార్ రెడ్డి, భరత్ ప్రసాద్,గువ్వల బాలరాజు,పగుడాకుల శ్రీనివాసులు ,బి.కొండయ్య,జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,నాయకులు రఘురామయ్య గౌడ్, జి ఆర్ రెడ్డి,బలరాం రెడ్డి, తిరుపతి రెడ్డి,లక్ష్మీ శ్యామ్ సుందర్, బొక్క బాల్ రెడ్డి, కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఉమేష్, మహబూబ్ అలీ, శ్రీవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:8.ఆస్పత్రిని ప్రారంబించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

# ప్రజాసేవే పరమావధిగా సమగ్ర అభివృద్ధే లక్ష్యం:

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

**అభివృద్ధిలో ఆదర్శంగా ఖమ్మం జిల్లా**

**స్థానిక కాటన్ మార్కెట్ నుండి ప్రకాశ్ నగర్ మీదుగా దంసలాపురం రోడ్డు వరకు బీటీ రోడ్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**



**ఖమ్మం, ఆగస్టు- 31; లోకల్ గైడ్:** సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, స్థానిక ప్రకాశ్ నగర్ లో కాటన్ మార్కెట్ నుండి ప్రకాశ్ నగర్ మీదుగా ఎస్ వి ఎం స్కూల్, దంసలాపురం రోడ్డు వరకు రూ. 12 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, తనకు ప్రజాశ్రేయస్సే ముఖ్యమని, తాను ఎప్పుడూ పదవులను ఆశించలేదని, కేవలం ప్రజల ఆకాంక్షలు, ఒత్తిడి మేరకే రాజకీయాల్లో కొనసాగుతున్నానని తెలిపారు. స్వార్థ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. ఖమ్మం ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి, ఇచ్చిన ఆదరణకు ఎల్లప్పుడూ



రుణపడి ఉంటానని, అభివృద్ధి రూపంలో ఆ రుణం తీర్చుకుంటానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు, రైతు కూలీల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గానికి అవసరమైన విద్యా, వైద్య, రహదారుల నిర్మాణంతో పాటు మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజలు కోరిన, తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు. రాజకీయ వర్గాలు, కులమతాలకు అతీతంగా ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ అందరి సహకారంతో ఖమ్మం రూపురేఖలు మారుస్తామని మంత్రి అన్నారు. ఖమ్మం పట్టణాన్ని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడమే తమ ఏకైక కోరిక అని, నియోజకవర్గంలో రవాణా, తాగునీరు, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ తర్వాత ఆ స్థాయిలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణం ఖమ్మమేనని తెలిపారు. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా, వ్యక్తిగతంగా అభివృద్ధి చెందేలా మౌళిక వసతులు కల్పిస్తామన్నారు. ప్రజలందరూ అంగీకరిస్తే 100 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలకు సరిపడేలా రోడ్ల వెడల్పు, అభివృద్ధి బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి అన్నారు. ఖమ్మం పట్టణంలో మంచినీటి సమస్య లేకుండా చేసేందుకు ముఖ్యమంత్రి రూ. 250 కోట్లు మంజూరు చేశారన్నారు. పట్టణంలో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి, 24 గంటల పాటు మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పట్టణంలో దౌర్జన్యాలు, కబ్జాలు, అక్రమ కేసులకు తావులేకుండా శాంతిభద్రతలను కాపాడాలన్నారు. తప్పు చేసిన వారికి కఠిన శిక్ష పడాలని, అయితే ఎలాంటి తప్పు చేయని అమాయకులు, పేద ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు న్యాయబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ భవనాలు వంటి అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపడుతుందని, వాటిని సక్రమంగా నిర్వహించి సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఖమ్మం ప్రజలపైనే ఉందని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు జలచౌర్యం..!

**నోరు మెదపని బానిస రేవంత్ .!!**

**తెలంగాణ, పాలమూరుకు ప్రధాన శత్రువు కాంగ్రెస్.**

**వరద జలాలే లక్ష్యంగా వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం...**

**వాడుకుంటుంది మాత్రం నికర జలాలు..**

**కృష్ణా వరద జలాలు మాత్రమే వాడుకోవాలని బి.ఆర్.ఎస్ డిమాండ్**

**అవగాహన రాహిత్యంతో నిరాధార ఆరోపణలు చేస్తే తాట తీస్తాం.**

**మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి**





**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 31:** ఆంధ్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు జల దోపిడి చేస్తుంటే బానిస రేవంత్ నోరుమెదపడంలేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు. సోమవారం వనపర్తి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి గార్లతో కలసి ఆయన చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి నుంచి తెలంగాణ, పాలమూరుకు ప్రధాన శత్రువు కాంగ్రెస్ అన్నారు. వరద జలాలే లక్ష్యంగా వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం చేయడం జరిగిందని, మనం వాడుకుం టుంది మాత్రం నికర జలాలని ఆయన గుర్తు చేశారు. కృష్ణా వరద జలాలు మాత్రమే వాడుకోవాలని బిఆర్ఎస్ నుంచి డిమాండ్ చేస్తున్నామన్నారు . ఎవరైన అవగాహన రాహిత్యంతో నిరాధార ఆరోపణలు చేస్తే తాట తీస్తామని మండిపడ్డారు. కృష్ణా నికరజలాలు ఏదెచ్చగా వెలుగొండ ప్రాజెక్టుకు చంద్రబాబు జలచౌర్యం చేస్తున్న బానిస రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డుకోకపోవడం తెలంగాణకు సిగ్గుచేట న్నారు. వెలుగొండ ప్రాజెక్టుకు కేవలం కృష్ణా వరద జలాలు మాత్రమే వాడుకొనే నిబంధన ఉన్నపటికీ మోదీ సహకారంతో,తెలంగాణ ప్రభుత్వ బానిస పోకడలు ఆసరాగా చేసుకొని చంద్రబాబు ఎద్దెచ్చగా నికర జలాలు దోచుకుపోతున్న రేవంత్ రెడ్డి నోరు మెదకపోవడం తెలంగాణకు దుర్దినమ ఆయన దుయ్యబట్టారు. కెసిఆర్ ప్రతి చుక్క ఒడిసిపట్టి తెలంగాణను సస్యశ్యామలం చేస్తే కాంగ్రెస్ వచ్చిన మూడేండ్లలో సాగునీటి వ్యవస్థను సర్వనాశనం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

మా తపన భావితరాల భవిష్యత్తు కోసం సాగిందని , నేటి కాంగ్రెస్ తపన కేవలం ఆంధ్రా ప్రయోజనాలకు పరిమితం అయిందన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదన్నారు . రోజు రెండు టీ ఏం సి లు ఎత్తిపోసేలా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను నిర్మించామన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ఆలస్యానికి కాంగ్రెస్ నాయకులే కారణమని ఆయన విమర్శచారు. పంపింగ్ స్టేషన్లు,4 రిజర్వాయర్,టన్నెల్ లు, నిర్మాణం పూర్తి చేశామన్నారు . 2023 లోనే ప్రాజెక్టు పనులు తొంభై శాతం పూర్తి చేశామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు పనుల్లో పురోగతి లేదన్నారు. రెండున్నర ఏండ్ల తరువాత సీఎం ప్రాజెక్టు విజిట్ చేశారని ఆయన విమర్శించారు. నార్లపూర్ ఏదుల లింక్ కెనాల్ లో మిగిలిన పనులు పూర్తి చేయలేదని, అన్ని రిజర్వా యర్ ల కట్టల పొడవు 120 కిలోమీట ర్లన్నారు. పంపింగ్ కు సంబంధించి మేజర్ పనులు పూర్తి చేశామన్నారు. నీళ్ళు పంపింగ్ చేస్తే పాలమూరు జిల్లాలో యాభై టీ ఏం సి ల నీళ్ళు నిల్వ ఉండే వన్నారు. కేసీఆర్ పెండింగ్ పెడితే తొంభై శాతం పనులు ఎట్లా పూర్తి జరిగేవని ఆయన ప్రశ్నించారు.

**బీ ఆర్ ఎస్ హయాంలో 27 వేల ఎకరాల భూసేకరణ...**

ప్రాజెక్టుల నిర్మించుటకు బీ ఆర్ ఎస్ హయాంలో 27 వేల ఎకరాలు భూసేకరణ చేయడం జరిగిందన్నారు.

802 అడుగుల్లో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను డిజైన్ చేశామని ఆయన వెల్లడించారు.

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ఆలస్యం అయితే ఆంధ్రాకు ప్రయోజనం చేకూరుతుందని, అందు కోసమే ప్రాజెక్టు పూర్తి చేయకుండా పనులుపెండింగ్ లో పెట్టారని ఆయన ఆరోపించారు . కల్వకుర్తి ఎత్తిపోతలతో రోజుకి 0.2 టీ ఏం సి నీళ్ళు మాత్రమే ఎత్తిపోయగలమని, ఏపీ రోజుకి పదకొండు టీ ఏం సి నీళ్ళు తీసుకుపోతున్నారని ఆయన బాదను వ్యక్తం చేశారు. జూరాల కు వరద వచ్చి కిందకుపోతుంటే ఎత్తిపోతల చేయలేదన్నారు. కల్వ వర్తి ఎత్తిపోతల పథకంతో సంవత్సరం మొత్తం నలభై టీ ఏం సి లు మాత్రమే ఎత్తి పోయగలమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ కాంగ్రెస్ నేతల బానిస మనస్తత్వం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందన్నారు . పాలమూరు పచ్చబడటానికి కె.సి.ఆర్ ఆగ్రహించిన ఆయనను మెప్పించి సాగు నీటి ప్రాజెక్టులు తెచ్చి చూపించామని ఉద్వేగభరితంగా తెలిపారు. ఆంధ్రా జలచౌర్యం గూర్చి 2గంటల పాటు కృష్ణా గోదావరి జలాలలో తెలంగాణ,ఆంధ్రా నీటి వాటాల గురించి వైట్ బోర్డుపై దయగ్రాం వేసి ఆయన జర్నలిస్టుల, బీ ఆర్ ఎస్ నేతలకు వివ రించారు. ఈ సమావేశంలో గట్టు యాదవ్, వామన గౌడ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్ ,నందిమల్ల అశోక్, జగదీశ్వర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, కృష్ణా నాయక్, కర్రిస్వామి, యం.వేణుగోపాల్, రాళ్ళకృష్ణయ్య, సామ్యా నాయక్, దిలీప్ రెడ్డి, రాజశేఖర్, శివరామ్ రెడ్డి,శ్రీకర్ గౌడ్, ప్రేమ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కల్పించిన పోలీసు, రెవిన్యూ అధికారులు



**నారాయణపేట ఆగస్టు 31:** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా సోమవారం పలు గ్రామాల్లో చట్టాలపై ప్రజలకు పోలీసు, రెవిన్యూ అధికారులు అవగాహనకల్పించారు. నశ్రీ నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధి లో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాల ను సందర్శించి ప్రతి నెల చివర పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరేగింది. కొన్ని సంవత్స రముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయా లని అన్నారు. కుల నిర్మూల నకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుట కు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వ యంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహిం చడం జరుగుతుంది అని అన్నారు. అన్ని కులాలకు చెందిన వారిని గ్రామాలలో సమావేశం నిర్వహించి చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహ న కల్పించి వారిలో చైత న్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగా హన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళి తుల భూవివాదాలు మహి ళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుం దన్నారు.కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమ న్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా ఐకమత్యశీగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీసు, రెవెన్యూ అధి కారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:9.అవగాహన కల్పిస్తున్న అధికారులు

# ఆర్అండ్‌బీ హద్దులు దాటితే జేసీబీతో తొలగింపు!...ఏఈ ప్రవీణ్ కుమార్

**కారేపల్లి సెంటర్‌లో 40 దుకాణాలు ఆక్రమణలుగా గుర్తింపు.. నిర్ణీత గడువులోపు తొలగించాలి**



**కారేపల్లి : లోకల్ గైడ్ న్యూస్ , ఆగష్టు 31:** కారేపల్లి సెంటర్‌లో ఆర్అండ్‌బీ రహదారి పరిధిని ఆక్రమించి ఏర్పాటు చేసిన షెడ్లు, దుకాణాలను అధికారులు గుర్తించారు. మొత్తం 40 దుకాణాలు ఆర్అండ్‌బీ హద్దులను అతిక్రమించి ఉన్నట్లు గుర్తించినట్లు ఆర్అండ్‌బీ ఏఈ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆక్రమణలకు సంబంధించి దుకాణాల యజమానులు, నిర్వాహకులు నిర్ణీత గడువులోపు స్వచ్ఛందంగా షెడ్లు, దుకాణాలను తొలగించుకోవాలని ఏఈ ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. రహదారి పరిధిలో ఆక్రమణల కారణంగా ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నిర్ణీత గడువు పూర్తయిన తర్వాత కూడా ఆక్రమణలు తొలగించకపోతే ఇక ఎలాంటి అదనపు గడువు ఇవ్వకుండా జేసీబీ సహాయంతో ఆక్రమణలను తొలగిస్తామని ఏఈ ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. ఆర్అండ్‌బీ రహదారి హద్దులను దాటి ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రహదారి పరిధిని ఆక్రమించిన వారు నిర్ణీత గడువులోగా స్వచ్ఛందంగా తొలగించుకుని అధికారులకు సహకరించాలని కోరారు.

# కోఆప్షన్ ఎన్నిక వాయిదా

**ఎమ్మెల్యే పాయల్ శంకర్ భూకబ్జాలపై విచారణ జరిపించాలి**

**ఆ తర్వాతనే కోఆప్షన్ సభ్యుల ఎన్నికలినిర్వహించాలి**

**పోడియం వద్ద కాంగ్రెస్ బీఆర్ఎస్ ఎంఐఎం కౌన్సిలర్ల నినాదాలు**

**సభ జరిగే అవకాశం లేక పోవడంతో వాయిదా వేస్తున్నట్టు మున్సిపల్ చైర్ పర్సన్ వెల్లడి**



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 31 :** ఆదిలాబాద్ : ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో సభ్యుడు పాయల్ శంకర్ భూకబ్జాలపై విచారణ జరిపించిన తర్వాతనే మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వహించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ తో పాటు పాలక పక్ష కూటమి సభ్యులు పోబియం వద్ద నినాదాలు చేసారు.. సోమవారం మున్సిపల్ లో కోఆప్షన్ ఎన్నిక సందర్భంగా కౌన్సిలర్లు బయటకు వచ్చి ఎన్నికను బహిష్కరిచారు.స్థానిక ఎమ్మెల్యే ఎక్స్ అఫిషియో మెంబర్ గా ఉన్న పాయల్ శంకర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ అసైండ్ భూములను కబ్జా చేసి తన భార్య పేరుతో ,అల్లుని పేరు మీద కుటుంబ సభ్యుల పేరు మీద, బినామీల పేర్లతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. బట్టి సావర్గం గ్రామ పరిధిలోని ప్రభుత్వ అసైండ్ భూమి సర్వే నంబర్ 72ల3 లో తన భార్య పేర 5 కోట్ల రూపాయల విలువ చేసే 15 ప్లాట్లు రిజిస్ట్రేషన్, ఇండస్ట్రియల్ కారిడార్ ప్రతిపాదిత ప్రాంతాలైన భోరజ్ మండలం హత్తిఘాట్, గూడ రాంపూర్ ,గిమ్మ గ్రామాల పరిధిలో దాదాపు 500 ఎకరాల భూములు ఈడీ కంట్రోల్లో ఉన్నా కూడా వాటిని అమ్మివేసి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. 500 ఎకరాలు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు బంధువులు బినామీలవే అన్నారు.వీటిపై ప్రముఖ పత్రికలలో కథనాలు కూడా వెలువడ్డాయన్నారు. రిమ్స్ వెనకాల 2/3 సర్వే నెంబర్ లో సుమారు 500 కోట్ల రూపాయల ప్రభుత్వ భూమి కబ్జా చేశారని అదేవిధంగా చిలుకూరి లక్ష్మీ గార్డెన్ , రత్న గార్డెన్ మధ్య సుమారు 9 ఎకరాల ఎఫ్టీఎల్ ల్యాండ్ కబ్జాలో అతని ప్రేయం ఉందన్నారు. వీటన్నిటిపైన పూర్తి విచారణ జరిపించిన తర్వాతనే కోఆప్షన్ ఎలక్షన్కు వెళ్లాలని సభ్యులందరూ చైర్పర్సన్ పోడియం వద్దకు వచ్చి గొడవ చేయడం వల్ల సభను మున్సిపల్ చైర్ పర్సన్ వాయిదా వేస్తున్నట్టు తెలిపారు. తదుపరి కార్యాచరణ పై ప్రభుత్వం దృష్టికి పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం , కాంగ్రెస్ , టిఆర్ఎస్ కౌన్సిలర్లు , ఫ్లోర్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి వారం రోజుల జైలు.

**బంట్వారం ఎస్ఐ విమల.**



**లోకల్ గైడ్/బంట్వారం:** మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి కోర్టు వారం రోజుల జైలు శిక్ష విధించింది. ఆదివారం బంట్వారం పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో బంటు రమేష్ అనే వ్యక్తికి 494/100 మి.లీ. ఆల్కహాల్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. దీంతో పోలీసులు అతడిని సోమవారం కోర్టులో హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయమూర్తి నాయి బ్రహ్మ నరసింహులు వారం రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ విమల తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


# ఉపాధ్యాయుల సేవలు సమాజానికి చిరస్మరణీయం.

-మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి.

పాపిరెడ్డిగూడ హైస్కూల్ హెచ్ఎం కోప్పునూరి శ్రీశైలం పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మానం.



**షాద్ నగర్, ( లోకల్ గైడ్ ):** ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉత్తమమైనదని మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. పాపిరెడ్డిగూడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోప్పునూరి శ్రీశైలం పదవీ విరమణ కార్యక్రమం సోమవారం ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పదవీ విరమణ గావించిన హెచ్ఎం శ్రీశైలంను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఒక ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా శ్రీశైలం అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. పదవీ విరమణ అనేది సేవలకు ముగింపు కాదని, జీవితంలో మరో కొత్త అధ్యాయానికి ప్రారంభమన్నారు. ,శ్రీశైలం అయన శేషాజీవితంలో మరింత సంతోషంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శశిరేఖ యాదయ్య, మహిళా అధ్యక్షురాలు రాణి, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ప్రధానోపాధ్యాయులు కోప్పునూరి శ్రీశైలంకు శుభాకాంక్షలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ అభయ మహా గణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**గండిపేట్, ఆగస్టు 31 లోకల్ గైడ్:** శ్రీ అభయ మహా గణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం ఆల్ మార్క్బిల్డర్ ఆధ్వర్యంలో నిర్మితమైన ప్రతిష్టాత్మకంగా ఆల్ మార్క్ ట్రెజర్ అపార్ట్మెంట్ ప్రాంగణంలో శ్రీ అభయ మహా గణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ఘనంగా నిర్వహించారు. భరద్వాజ ప్రవర్తక, శివాచార్య శిఖామణి, వేదాచార్య గురుకుల జ్ఞాన భాస్కర, వీర శైవ గురుకుల సంస్థాపకులు శ్రీ చంద్రశేఖర శివాచార్య మహా స్వాముల వారి దివ్య ఆశీస్సులతో ఈ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. ఆల్ మార్క్ బిల్డర్స్ అధినేతలు శివ శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి సాంప్రదాయ పద్ధతుల తో ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించి, మహాగణపతి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఈ పుణ్య కార్యం ద్వారా హాల్ మార్క్ ట్రెజర్ నివసించే ప్రతి కుటుంబానికి గ్రామ దేవతల ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వారికి సుఖశాంతులు ఐశ్వర్యం విఘ్నాలు తొలగించి తొలగించి విజయాలను చేకూర్చాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ హెచ్ ఓ డీ లు ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిరీష మృతిపై సమగ్ర దర్యాప్తు జరపాలి

మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్ డిమాండ్

ఆదివాసీ కుటుంబానికి అండగా ఉంటాం

దోషులను కఠినంగా శిక్షించాలి



**లోకల్ గైడ్ : ?అశ్వారావుపేట :** హైదరాబాద్ తుక్కుగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకలపల్లి మండలానికి చెందిన ఆదివాసీ యువతి శిరీష అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంపై అశ్వారావుపేట ఆదివాసీ నాయకులు, మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి నిష్పక్షపాతంగా, సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు, ఉన్నత భవిష్యత్తు కోసం స్వగ్రామాన్ని విడిచి నగరానికి వెళ్లిన ఆదివాసీ బిడ్డ అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. శిరీష మృతికి దారితీసిన కారణాలను లోతుగా విచారించాలని, ఘటనకు ముందు, ఆ సమయంలో, ఆ తర్వాత చోటుచేసుకున్న ప్రతి అంశాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఘటనపై పారదర్శక దర్యాప్తు జరిపి అసలు నిజాలను బహిర్గతం చేయాలని, విచారణలో దోషులు ఎంతటి వారైనా చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని, ప్రైవేట్ ఆసుపత్రులు, ఇతర సంస్థల్లో పనిచేసే మహిళా ఉద్యోగుల రక్షణకు పటిష్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని, తీవ్ర విషాదంలో మునిగిపోయిన శిరీష కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ?బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఆదివాసీ సమాజం తరపున పోరాటం కొనసాగిస్తామని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని నారం రాజశేఖర్ స్పష్టం చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందచేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కౌన్సిలర్ సంతోషి చందులాల్ ఆధ్వర్యంలో



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్‌నగర్: ముఖ్యమంత్రి సహాయనిధి పేద, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తోందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శ్రీనగర్ కాలనీ 18వ వార్డు కౌన్సిలర్ సంతోషి చందూలాల్ ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీకి చెందిన రమేష్ కు రూ.60,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు రమేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం పట్ల ప్రభుత్వానికి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లమోని శ్రీధర్, కౌన్సిలర్ ముబారక్ అలీ, కత్తి చంద్రశేఖరప్ప, తంగేడుపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొందుర్గ్ ప్రజావాణిలో రైతు ఆవేదన..

తన పేరుపై ఫెర్టిలిజర్ షాప్ ఉందని

తనకు ఎరువులు ఇవ్వటం లేదని అధికారులకు మొర..

తనను మోసం చేసిన వారిని గుర్తించి కట్టిన చర్యలు చేపట్టాలని మనవి..






**లోకల్ గైడ్ న్యూస్ 31 కొందుర్గ్.. :** రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలంలోని గంగన్న గూడ గ్రామ నివాసి తగు పత్తి యాదగిరి తండ్రి వెంకయ్య బిసి ,కుర్వ అనే పేద రైతు నాలుగు ఎకరాలలో మొక్క జొన్న. వరిసాగు చేస్తున్నాడు తన పొలానికి ఎరువులు కొందామని ఎరువుల దుకాణముకు వెళ్లగా తన వేలిముద్ర వేయగానే తనకు ఈ పాస్ యంత్రం ,ఎరువుల దుకాణం ఉందని ఎరువుల షాప్ యజమాని చెప్పి తనకు ఎరువులు రావని చెప్పగానే చాలా బాధ కలిగిందని అప్పు చేసి వ్యవసాయం చేస్తున్నాను పంట పండాలంటే ఎరువులు వేయాలి పంటకు సరైన సమయంలో ఎరువులు వేయక పోతే దిగుబడి రాదని తనకు వెంటనే ఏరువుకు అందేలా చర్యలు చేపట్టాలని తన పేరుపై ఈ పాస్ యంత్రం ఎలా నమోదు అయ్యిందో పరిశీలించాలని నా లాంటి పేద రైతులను మోసం చేస్తున్న దగా కోరు దళారులను వెంటనే గుర్తించి కట్టిన చర్యలు చేపట్టాలని మండల ప్రజా వాణి అధికారు లైనా తహసిల్దార్ మీర్ అజమ్ అలీ యం.పి డీ ఓ శ్రీరామ లకు తన బాధను దరఖాస్తు రూపంలో అందజేశారు. పత్తి యాదగిరి.... ఈకార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు ఉన్నారు..

# విముక్తి జాతుల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి.. సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి గ్రేసమ్మ

విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి, సామాజిక భద్రతలో సమాన అవకాశాలు కల్పించాలి

విముక్తి జాతుల హక్కులను పరిరక్షిస్తూ సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలి

యువతకు విద్య, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించి స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సహించాలి

ఖమ్మంలో ఘనంగా విముక్తి జాతుల దినోత్సవ కార్యక్రమం






**ఖమ్మం, ఆగస్టు -31: లోకల్ గైడ్:** వివక్షకు గురైన విముక్తి జాతుల అభివృద్ధికి ప్రభుత్వం, సమాజం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఐ. గ్రేసమ్మ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సముదాయంలోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో విముక్తి జాతుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి మాట్లాడుతూ చారిత్రకంగా వివక్షకు గురైన విముక్తి జాతుల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు సమాజం కూడా తన వంతు బాధ్యతగా సహకరించాలని అన్నారు. విముక్తి జాతుల విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి, సామాజిక భద్రత వంటి రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విముక్తి జాతుల హక్కులను పరిరక్షిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ముఖ్యంగా యువతకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడం ద్వారా వారు స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. యువతలో విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధిపై అవగాహన పెంచి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలు సమన్వయంతో పనిచేసినప్పుడే విముక్తి జాతులు, సంచార, అర్ధ సంచార వర్గాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వల్లపు సోమరాజు, డాక్టర్ కె.వి. కృష్ణారావు, దేరంగుల బ్రహ్మం, పొదిలి నరసింహ రావు, షేక్ మస్తాన్, పఠాన్ బడే ఖాన్, బత్తుల గోపాల్, ఒర్సు కృష్ణ, మల్లూరు కృష్ణయ్య, బాలేఘాట్ నరసింహ రావు, సిహెచ్ వెంకన్న, షేక్ ఉస్మాన్, ఎస్కే మస్తాన్, బి .నాగేశ్వరరావు, జి రాము, వి.ఉపేందర్, ఎస్కే షకీలా, చెల్లా మల్లాద్రి, బత్తుల నాగరాజు, కే సురేష్, వేముల వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్ల వినియోగానికి అడ్డుకట్ట ఎప్పుడు?

వైరా లో మచ్చుకైనా కనిపించని క్లాత్ సంచుల వినియోగం

అధికారుల దాడులు..

అవగాహన కార్యక్రమాలు ఉన్నా మారని పరిస్థితి

**ఖమ్మం జిల్లా వైరా ఆగస్టు:31: లోకల్ గైడ్:** ప్లాస్టిక్ కవర్ల వినియోగం రోజురోజుకూ పెరుగుతుండటంతో పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోంది. ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన ఉన్నప్పటికీ ప్రజలు వాటిని విచ్చలవిడిగా వినియోగిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఖమ్మం వంటి నగరాల్లో ప్లాస్టిక్ సంచులు వినియోగం తగ్గినా, వైరా లో మాత్రం డ్రైనేజీల ను ముంచెత్తుతున్నాయి, వైరా లో సగం డ్రైనేజ్ సమస్య ఈ ప్లాస్టిక్ సంచులతోనే మార్కెట్లు, కిరాణా దుకాణాలు, కూరగాయల విక్రయ కేంద్రాల్లో ప్లాస్టిక్ కవర్ల వినియోగం సాధారణంగా మారింది. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని నియంత్రించేందుకు అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ.. నిషేధిత కవర్లను స్వాధీనం చేసుకుని జరిమానాలు విధిస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితం కనిపించడం లేదు. అధికారులు రైడ్లు నిర్వహించిన సమయంలో కొంతకాలం కవర్ల వినియోగం తగ్గుతున్నా.. ఆ తర్వాత మళ్లీ యథావిధిగా కొనసాగుతున్న పరిస్థితి నెలకొంది.



### ఆరోగ్యానికి.. పర్యావరణానికి ముప్పు

ప్లాస్టిక్ కవర్లు భూమిలో త్వరగా కలిసిపోకపోవడంతో చెత్తగా పేరుకుపోతున్నాయి. కాలువల్లో పడేయడంతో మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోంది. పశువులు వాటిని తినడం వల్ల వాటి ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం వల్ల వాతావరణంలోకి హానికరమైన పొగలు విడుదలయ్యే ప్రమాదం ఉంది.

### ప్రత్యామ్నాయాల వైపు అడుగులు

ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బట్ట సంచులు, జూట్ బ్యాగులు, కాగితపు సంచులు, పునర్వినియోగ సంచులు ఉపయోగించాలని పర్యావరణవేత్తలు సూచిస్తున్నారు. ఒకసారి ఉపయోగించి పడేసే కవర్లకు బదులుగా ఇంటి నుంచి సంచులు తీసుకెళ్లే అలవాటును ప్రజలు పెంపొందించుకోవాలని కోరుతున్నారు.

### భవిష్యత్ తరాల కోసం మార్పు అవసరం

ప్లాస్టిక్ వినియోగం నేటి సమస్య మాత్రమే కాదని.. భవిష్యత్ తరాలపై కూడా దీని ప్రభావం పడే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల అమలుతో పాటు ప్రజల్లో బాధ్యతాయుతమైన వినియోగంపై అవగాహన పెరగాల్సిన అవసరం ఉంది. 'ప్లాస్టిక్ వద్దు.. పర్యావరణమే ముద్దు' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా తీసుకోవాలని కోరుతున్నారు.

# వాజేడు మండలం ప్రజావాణిలో చెరుకూరు గ్రామ సమస్యలపై వినతిపత్రం.

మౌలిక వసతులు, తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తుల విజ్ఞప్తి.

**వాజేడు,లోకల్ గైడ్ ప్రతినిధి :- ములుగు జిల్లా :** వాజేడు మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో చెరుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని చెరుకూరు, రేగులపాడు, మోతుకూలగూడెం, బయ్యారం కాలనీ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు గ్రామస్తులు, ఆదివాసీ నాయకులు కలిసి ఎంపీ.డి.ఓ కీ వినతిపత్రం అందించడం జరిగింది. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వీధిలైట్లు, తాగునీరు, బోరు పంపులు, డ్రైనేజీ, మురుగు కాల్వలు, పారిశుద్ధ్యం, విద్యుత్ భద్రత వంటి సమస్యలను వినతిపత్రంలో వివరించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత మరియు దైనందిన అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని కోరారు. చెరుకూరు గ్రామంలో గత మూడు నెలలుగా పనిచేయని వీధిలైట్లను మరమ్మతు చేసి పునరుద్ధరించాలని, మోతుకూలగూడెం వాటర్ ట్యాంక్ ద్వారా తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. గ్రామంలో పాడైన బోరు పంపులను గుర్తించి మరమ్మతులు చేసి ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శ్రీరామ ఫెర్టిలైజర్ షాప్ నుంచి వెళ్లే సీసీ రోడ్డు చివర అవసరమైన డ్రైనేజీ తూమును ఏర్పాటు చేయాలని కోరారు. చెరుకూరు సెంటర్‌లో పాఠశాల ముందు భాగంలో మురుగునీరు నిల్వ ఉండటంతో దోమలు, విషపురుగులు పెరుగుతున్నాయని, ప్రజలు మరియు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని మురుగు కాల్వలను క్రమం తప్పకుండా శుభ్రం చేయడం, చెత్తను తొలగించడం, ప్రతి వార్డులో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమలు మరియు విషపురుగుల నివారణకు అవసరమైన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా వర్షపు నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి నీరు సక్రమంగా వెళ్లేలా డ్రైనేజీ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి తొలగించాలని కోరారు. గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న పాడుబడిన బావులను గుర్తించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసీ నాయకుల పాల్గొనడంప్రజావాణిలో ఆదివాసీ నాయకులు మండల అధ్యక్షులు మోడెం. నాగరాజు ఎట్టి విద్యాసాగర్ జిల్లా అధ్యక్షులు పాయం జానకిరావు, వాసం సంతోష్ కుమార్ పాల్గొని గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారితో పాటు గ్రామస్తులు పాయం ఆంజనేయులు, యాలం ఆదిత్య, పీర్ల రాంబాబు, కోరం మనోజ్ కుమార్, పీర్ల రవిరాజు, యాలం అశోక్, వాసం ఈశ్వరరావు, వాసం నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల సమస్యలను అధికారులు సానుకూలంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, అత్యవసర సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. చెరుకూరు గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ మరియు ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.



# ఎస్పీ గారు అటెన్షన్ ప్లీజ్!

అశ్వారావుపేటలో అసాంఘిక రాజ్యమా?

అధికారుల నిఘా వైఫల్యమా?

టాస్క్‌ఫోర్స్ రంగంలోకి దిగేవరకు స్థానిక యంత్రాంగం నిద్రపోతోందా?

పేకాట, ఇసుక, మట్టి మాఫియాల అడ్డాగా సరిహద్దు మండలం!

ప్రశ్నల వర్షం కురిపిస్తున్న ప్రజలు!






**లోకల్ గైడ్ : ?అశ్వారావుపేట :** రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు డ్రగ్స్, జూదం, మద్యం వంటి మహమ్మారులను కూకటివేళ్ల సహా పెకిలించాలని ఆదేశాలు జారీ చేస్తుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. అశ్వారావుపేట మండలం వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న భారీ పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడి చేసి 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 1,22,310 నగదు, 2 కార్లు, 16 ద్విచక్ర వాహనాలు, 16 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని ఎస్ఐ టి. యయాతి రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడి అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించినప్పటికీ, స్థానిక ప్రజల్లో మాత్రం వ్యవస్థ తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహ జ్వాలలు రగిలిస్తోంది.

?నిఘా వ్యవస్థ గాడి తప్పిందా?స్థానిక పోలీసులకు తెలియదా?

అంత పెద్ద ఎత్తున, కార్లు, బైకులతో అటవీ ప్రాంతంలో పేకాట స్థావరం నడుస్తుంటే జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు వచ్చేవరకు స్థానిక నిఘా ఇంటిలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోంది? అనేది ఇప్పుడు అసలైన ప్రశ్న. దట్టమైన అటవీ ప్రాంతంలో దర్జాగా స్థావరాలు ఏర్పాటు చేసుకునేంత ధైర్యం వారికి ఎలా వచ్చింది? అధికార యంత్రాంగంలో ఎవరి కనుసన్నల్లో ఈ జూద క్రీడలు సాగుతున్నాయి? పట్టుబడిన లెక్కలకు, క్షేత్రస్థాయిలో చేతులు మారిన అసలు మొత్తానికి పొంతన ఉంటోందా? లేక తెరవెనుక అసలు కథానాయకులను తప్పించి కేవలం తొత్తులను మాత్రమే తెరపైకి తెస్తున్నారా? అంటూ స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

?మాఫియాల ముఠాకు అడ్డాగా సరిహద్దు!

అశ్వారావుపేట మండలంలో కేవలం పేకాట మాత్రమే కాదు. వరుస అక్రమాలు నిరాటంకంగా సాగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ?ఇసుక, మట్టి మాఫియా ప్రకృతి వనరులను నిలువునా దోచుకుంటున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న వైనం కనిపిస్తుందని, కోడిపందాలు, గుట్కా వ్యాపారం, నిషేధిత గుట్కాలు, అక్రమ కోడిపందాలు యథేచ్ఛగా సాగుతున్నా మొక్కుబడి తనిఖీలే దిక్కవుతున్నాయని, దొంగనోట్ల దందా, సరిహద్దుల గుండా సాగే అసాంఘిక కార్యకలాపాలపై పూర్తిస్థాయి ఉక్కుపాదం లోపించిందని, తూతూమంత్రపు దాడులు, రాజీ మార్గాలతో సరిపెట్టడం వల్లే నేరస్తులకు భయం లేకుండా పోతోందని ప్రజలు మండిపడుతున్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి విధుల్లో చేరిన అధికారులు కొందరు అక్రమార్కులతో చేతులు కలపడం వల్లే నిత్యం ఏసీబీ దాడుల్లో అధికారులు పట్టుబడుతున్నా తీరు మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ?ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, అశ్వారావుపేటను అసాంఘిక శక్తుల రహిత ప్రాంతంగా మార్చాలంటే ఉన్నతాధికారులు లోతైన విచారణ జరపాలని, క్షేత్రస్థాయి అధికారుల చిత్తశుద్ధిని పరీక్షించి, అక్రమార్కులకు కొమ్ముకాసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజలకు అంకితభావంతో ఉద్యోగుల సేవలు శాశ్వతం గా గుర్తు ఉంటాయి

జిల్లా కలెక్టర్ ప్రియాంక.

**నారాయణపేట ఆగస్టు 31:** ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల కు అంకితభావంతో అందిం చే సేవలు ఎప్పటికీ గుర్తుం డిపోతాయని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు. జిల్లా కేంద్రంలోని శాసన్ పల్లి రోడ్ మార్గంలోగల లక్ష్మి గార్డెన్స్ లో సోమవారం జిల్లా కలెక్టరేట్సూపరింటెండెంట్, తహసిల్దార్ అఖిల ప్రసన్న పదవి విరమణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. 40 సంవ త్సరాల సుదీర్ఘ ప్రభుత్వ సేవను పూర్తి చేసుకుని పదవీ విరమణ పొందుతు న్న అఖిల ప్రసన్న పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నారాయణపేట జిల్లాలో ప్రజలకు అవస రమైన సేవలను అందిస్తూ, వారి సమస్యలను పరిష్క రించినప్పుడు కలిగే సంతృ ప్తి ఎంతో ప్రత్యేకమైనదని కలెక్టర్ అన్నారు. నిజంగా అవసరమైన వారికి ప్రభు త్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు వేగంగా అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతతో పనిచే యాలని సూచించారు. అఖిల ప్రసన్న 40 సంవ త్సరాల సుదీర్ఘకాలం ప్రభు త్వ సేవలో కొనసాగుతూ పరిపాలనా వ్యవస్థలో వచ్చిన అనేక మార్పులకు ప్రత్యక్ష సాక్షిగా నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. సాంకే తిక పరిజ్ఞానం, కార్యాల యాల నిర్వహణ, పని విధానాల్లో వచ్చిన మార్పు లకు అనుగుణంగా విధుల ను సమర్థవంతంగా నిర్వ హించారనిఅభినందించారు. తనకు అఖిల ప్రసన్న తో కొద్ది నెలల పరిచయం ఉన్నప్పటికీ, పని పట్ల ఆమెకు ఉన్న అంకిత భావం, బాధ్యతను ప్రత్య క్షంగా గమనించినట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యం గా ఎస్సీ, ఎస్టీ తదితర సంక్షేమ పథకాలకు సంబం ధించిన ఫైళ్లను ఆలస్యం చేయకుండా పరిష్కరించి, అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం త్వరగా అందేలా కృషి చేశారని ప్రశంసించారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పను లను వేగంగా పూర్తి చేయ డంలో అఖిల ప్రసన్న పని తీరు ఇతర ఉద్యోగులకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ అన్నారు. 40 సంవత్సరాల సుదీర్ఘ సేవలను విజయ వంతంగా పూర్తి చేసిన అఖిల ప్రసన్నకి ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ శుభా కాంక్షలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. అనంతరం పదవి విరమణ పొందిన అఖిల ప్రసన్న దంపతులను జిల్లా కలెక్టర్ శాలువా,పూలమాల తో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్వో రాజేశ్వరి, ఆర్డీఓ రమేష్, కలెక్టరేట్ ఏఓ అనిల్ కుమార్, డీపీ ఆర్ వో రషీద్, ఎస్సీ కార్పొ రేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, జిల్లాకు చెందిన తహసీ ల్దార్లు, కలెక్టరేట్ అధికా రులు, ఉద్యోగులు, సిబ్బం ది, అఖిల ప్రసన్న కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ఫోటో రైట్ అప్:10.అఖిల ప్రసన్న దంపతులను సన్మానించిన కలెక్టర్

## ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట ఆగస్టు 31:** ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి వీలైనంత త్వరగా వాటిని పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజా వాణి సమావేశ మందిరం లో సోమవారం నిర్వహించి న ప్రజావాణి కార్యక్రమానికి 5 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యల ను జిల్లా కలెక్టర్ కు విన్నవి స్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్ట కుండా సత్వరం పరిష్కరిం చాలన్నారు. శాఖల వారీగా ఆయా అర్జీలను ఎప్పటిక ప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. అదనపు కలెక్టర్ శ్రీను, డి.ఆర్.ఓ.రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:11.ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

## కొత్తకాలని సమస్యలు పరిష్కరించాలి



**నారాయణపేట ఆగస్టు 31:,**మాగనూరు మండల కేంద్రంలోని కొత్త కాలనీ సమస్యలు పరిష్కరిం చాల ని కోరుతూ సోమవారం జరిగిన ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1988లో 200 పైచిలుకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు కాలనీలో ఏలాంటి అభివృద్ధి పనులు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించా రు.వర్షాకాలం వచ్చిందంటే విషపురుగులు పాములు ఇళ్లలోకి వచ్చే పరిస్థితి ఉంది .పాము కాటుకు గురై మహిళ మరణించడం జరిగింది.గుంతలు ఏర్పడి రోడ్డు కాలిబాటతో నడవ లేని పరిస్థితి ఉంది.చిన్న పిల్లలు ఆడుకోవడానికి బయట తిరిగే పరిస్థితి కూడా లేదు పిచ్చి మొక్క లు పెరిగి చెత్తచెదారంతో ఎక్కడి నీళ్లు అక్కడ ఆగి బురద మయంగా మారిం ది. కాలనీ సమస్యలు దృష్టిలో ఉంచుకొని వెంటనే సిసి రోడ్లు, డ్రైనేజీలు విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఎం పి ఓ కళ్యాణికి ప్రజావాణిలో వినతి పత్రం సమర్పిం చారు .ఈ కార్యక్రమంలో పుంజనూర్ ఆంజనేయు లు, పాటి మీది వెంకట య్య ,ట ప్ప రమేష్, లంగటి శేఖర్, పుంజనూర్ మహదేవ్,ఆంజనేయులు ,మారెప్ప రాజు, వాబయ్య , తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:12.వినతి పత్రం ఇస్తున్న కాలని వాసులు

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### పాల్గొన్న సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు





షాద్ నగర్ ఫరూక్నగర్ మండలం బూర్గుల గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు షాద్నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. బూర్గుల గ్రామానికి చెందిన చాకలి శ్రీను 60000, కావలి మహేందర్ కు 48000 కుమ్మరి నర్సింహులు 16,000 రూపాయలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాం కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం రిలీఫ్ ఫండ్ నిరంతరం జరిగే ప్రక్రియ అని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డికి మరియు షాద్నగర్ శాసనసభ్యులు విల్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కుమ్మరి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ బూర్గుల సర్పంచ్ చిల్కమర్రి రాజగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇబ్రహీం ఆశన్న గౌడ్ గోపి నాయక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రయోగాత్మక విజ్ఞానాన్ని అందించేందుకు 'సైన్స్ ల్యాబ్ ఆన్ వీల్స్' ప్రారంభం





**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విజ్ఞానశాస్త్రాన్ని ప్రయోగాత్మకంగా, ఆసక్తికరంగా నేర్పించాలనే లక్ష్యంతో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 'సైన్స్ ల్యాబ్ ఆన్ వీల్స్ (స్లో )' కార్యక్రమాన్ని బుర్గులలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా ఫరూఖ్‌నగర్ మండలంలోని 13 జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలకు మొబైల్ సైన్స్ ల్యాబ్ వాహనం చేరుకుని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాల్లోని సైన్స్ అంశాలను ప్రత్యక్ష ప్రయోగాల ద్వారా అర్థం చేసుకునే అవకాశం కల్పించనుంది. ఈ వాహనం ప్రతిరోజూ ఒక పాఠశాలను సందర్శిస్తూ విద్యార్థులకు వివిధ సైన్స్ ప్రయోగాలను స్వయంగా నిర్వహించేలా, చేసి నేర్చుకునే (లెర్నింగ్ బై డూయింగ్ ) విధానాన్ని ప్రోత్సహిస్తుంది. సైన్స్ ప్రయోగాలతో పాటు, విద్యార్థులకు క్లిష్టమైన శాస్త్రీయ భావనలను సులభంగా అర్థం చేసుకునేలా వర్చువల్ రియాలిటీ ( వి ఆర్ ) సాంకేతికతను కూడా ఈ కార్యక్రమంలో వినియోగించనున్నారు. తద్వారా గ్రామీణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆధునిక సాంకేతికతతో కూడిన, నాణ్యమైన శాస్త్ర విద్యను వారి పాఠశాలల వద్దకే అందించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సైన్స్ అధికారి వై. శ్రీనివాస్ రావు, ఫరూఖ్‌నగర్ మండల విద్యాధికారి మనోహర్, యం వి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ డా. వెంకట్ రెడ్డి, జాతీయ అవార్డు గ్రహీత, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జనార్ధన్, ప్రగతి వెల్ఫేర్ సొసైటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ చంద్రశేఖర్, ప్రాజెక్టు మేనేజర్ అరుణ్, బుర్గుల ఉప సర్పంచ్ శివలీల మరియు వార్డు సభ్యులు, బుర్గుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ మరియు ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ప్రీతి బాల, ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, గ్రామస్తులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు సైన్స్ ల్యాబ్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రయోగాత్మక విద్యను అందించడం ద్వారా వారిలో శాస్త్రీయ ఆలోచనా విధానం, పరిశీలనా నైపుణ్యాలు మరియు సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ విద్యార్థులకు 'సైన్స్‌ను చదవడం మాత్రమే కాకుండా, స్వయంగా చేసి తెలుసుకునే అవకాశం' కల్పించడమే ఎస్ ఎల్ ఓ డబ్లు కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు తెలిపారు.

# విద్యకు ప్రాధాన్యతనిస్తు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను డిసిపి ఎ భాస్కర్,జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య,మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్,మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,సింగరేణి సంస్థ అధికారులు బుద్ధ ప్రకాష్,రాధాకృష్ణ,హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు సత్య చంద్ర దాస్,కాంతయ్యదాస్,వ్యవసాయ కమిటీ చైర్మన్ భానేష్,కార్పొరేటర్లు చిలువేరు జ్యోతి,శేరు శ్రీలక్ష్మి లతో కలిసి ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు.అనంతరం పద్మనాయక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తు నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలలో బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రవేశపెట్టి,విద్యార్థులకు అల్పాహారం అందించి ఏకాగ్రతతో విద్యను అభ్యసించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యా బోధన అందిస్తుందని,ప్రీ ప్రైమరీ పాఠశాల నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం,మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు తెలిపారు.సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి సంస్థ 8కోట్ల రూపాయల సిఎంఆర్ నిధులను అందించడం అభినందనీయమని తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ఈ విద్యా సంవత్సరం 7శాతం విద్యార్థుల నమోదు పెరిగిందని,ప్రైవేట్ పాఠశాలల నుండి దాదాపు 4వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరారని,వచ్చే విద్యా సంవత్సరంలో మరింత పెంపొందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతు కొడంగల్,మధిర,మంథని తరువాత మంచిర్యాలలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ కిచెన్



నిర్వహణ బాధ్యతలు చేపట్టి జగిత్యాల,మంచిర్యాల,పెద్దపల్లి జిల్లాల్లోని17మండలాల పరిధిలో 691ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 42వేల 450మంది విద్యార్థులకు,13ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చదువుతున్న 6వేల 654మంది విద్యార్థులకు ప్రతిరోజు నాణ్యమైన,పరిశుభ్రమైన,పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు.హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ అమలు భాగస్వామిగా వ్యవహరిస్తుండగా,సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా కిచెన్ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.ప్రభుత్వం కేటాయించిన సుమారు12వేల చదరపు అడుగుల షెడ్‌లో ఈ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించినట్లు,ఆహార నాణ్యత,పరిశుభ్రత,భద్రతా ప్రమాణాలను అత్యున్నత స్థాయిలో నిర్వహించేందుకు ఫుడ్ ల్యాబ్,మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్,ఆర్ఓ వాటర్ ప్లాంట్,బాయిలర్ ప్లాంట్,సెంట్రల్ గ్యాస్ బ్యాంక్,ఆటోమేటిక్ వెజిటబుల్ వాషింగ్ అండ్ కటింగ్ యూనిట్ వంటి ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల,బెల్లంపల్లి,జన్నారం,మందమర్రి,లక్సెట్టిపేట,దండేపల్లి,కాసిపేట,నెన్నెల,హాజీపూర్,నస్పూర్,భీమారం మండలాలు,జగిత్యాల జిల్లాలోని వెల్లటూరు,ఎండపల్లి మండలాలు,పెద్దపల్లి జిల్లాలోని రామగుండం,పెద్దపల్లి,అంతర్గాం,పాలకుర్తి మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలకు,జూనియర్ కళాశాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.విద్యార్థులు ఉదయం పూట ఆకలితో పాఠశాలలు,జూనియర్ కళాశాలలకు వెళ్లకుండా ఆరోగ్యకరమైన,పోషకాహారంతో కూడిన అల్పాహారం తీసుకుని ఉత్సాహంగా విద్యను అభ్యసించేలా చేయడం స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రాం ప్రధాన లక్ష్యమని తెలిపారు.విద్యార్థుల నమోదులో మంచిర్యాల రాష్ట్రంలో 3వ స్థానంలో నిలిచిందని ప్రథమ స్థానంలో నిలిచే విధంగా కృషి చేస్తామని తెలిపారు.లక్షెట్టిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాలలు రాష్ట్రంలోని అత్యున్నతంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.విద్యారంగ అభివృద్ధిపై దాదాపు 27వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని,ఈ చర్యలతో ప్రభుత్వ విద్యా సంస్థలపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని తెలిపారు.ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని,ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టినట్లు,జిల్లా కేంద్రంలో కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అదేవిధంగా మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతు మంచిర్యాల జిల్లాలో చారిత్రాత్మకమైన ఘట్టాలు చోటు చేసుకున్నాయని,ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారం అందించేందుకు సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభించడం శుభప్రదం అని,గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేసేందుకు భూమి పూజ చేసినట్లు తెలిపారు.మంచిర్యాలలో రాష్ట్రంలో ప్రథమంగా శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.ఏర్పాట్లకు12కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని,జిల్లాలోని మిగతా ఘాట్లకు16కోట్ల 70లక్షల రూపాయలు,గూడెంలో పుష్కర ఘాట్ ఏర్పాటుకు 9కోట్ల 50లక్షల రూపాయలు,58కోట్ల రూపాయలతో గూడెంలోని సత్యనారాయణ స్వామి ఆలయం,మంచిర్యాలలోని విశ్వనాథ ఆలయం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.పుష్కర స్నానానికి వచ్చే భక్తులకు మూత్రశాలలు,బట్టలు మార్చుకునే గదులు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.దాదాపు 20లక్షల నుండి 25లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.పోలీస్,మున్సిపాలిటీ,వైద్య ఆరోగ్య శాఖల అధికారులు,సంబంధిత శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు.అనంతరం హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధి మాట్లాడుతు సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా ఈ ప్రాంతంలో దాదాపు 50వేల మంది విద్యార్థులకు ప్రతి ఉదయం సకాలంలో వేడిగా అల్పాహారం



అందించేందుకు అక్షయపాత్ర ఫౌండేషన్ తో కలిసి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కిచెన్‌లో ఏర్పాటు చేసిన ఆటోమేటెడ్ స్టీమర్లతో గంటకు 5వేల 400ఇడ్లీలు,ఆటోమేటిక్ దోశ మెషీన్‌తో గంటకు 2వేల దోశలు,ఆటోమేటిక్ పూరీ మెషీన్‌తో గంటకు 3వేల పూరీలు,సాంబార్,కూరల తయారీ యూనిట్ల ద్వారా 2గంటలలో 5వేల మంది విద్యార్థులకు సరిపడా ఆహారం,రైస్ కుకింగ్ పరికరాల ద్వారా కేవలం15నిమిషాలలో 1వేయి మందికి సరిపడా అన్నం తయారు చేసే సామర్థ్యం ఉందని తెలిపారు.అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటిస్తు ప్రతిరోజు వేలాది మంది విద్యార్థులకు అల్పాహారం అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం,పోషకాహారం,ఏకాగ్రత,విద్యాభ్యాసంపై సానుకూల ప్రభావం చూపుతుందని తెలిపారు.రాష్ట్రంలో దాదాపుగా 4లక్షల మంది విద్యార్థులకు అందించనున్నామని,ఇందులో సుమారు 20శాతం సింగరేణి సంస్థ నిధులు సమకూర్చినట్లు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించేందుకు ఫౌండేషన్ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.అదేవిధంగా మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మాట్లాడుతు ప్రభుత్వం విద్య,వైద్య రంగాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు.అనంతరం మంచిర్యాల పట్టణంలోని గోదావరి తీరంలో పుష్కర ఘాట్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు.గోదావరి పుష్కరాలు 2027లో భాగంగా జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో పుష్కర ఘాట్,గూడెం శ్రీసత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి,రహదారుల విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.టైర్ 2లో లక్షెట్టిపేటలో పుష్కర ఘాట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించామని,ఏర్పాట్లకు అవసరమైన నిధులు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని పుష్కర ఘాట్ల వద్ద సుమారు 6లక్షల మంది భక్తులకు అవసరమైన ఏర్పాట్లు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.పుష్కర ఘాట్ల ఏర్పాటుకు ప్రభుత్వం1వేయి కోట్ల రూపాయలు కేటాయించామని,ప్రజలకు అవసరమైన ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు,హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్,అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జర్నలిస్టు మధు గౌడ్ కూతురు అద్విక పుట్టినరోజు వేడుకలు

### హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్,చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

### చిన్నారి అద్వికను వెల్కమ్ చెప్తూ కళాకారుల ఆటపాటలు

### పెద్ద ఎత్తున హాజరైన నేతలు, అధికారులు,జర్నలిస్టులు






**కొత్తూరు ఆగస్టు 31 (లోకల్ గైడ్) :** కొత్తూరు సీనియర్ జర్నలిస్ట్ జవ్వాజి మధుసూదన్ గౌడ్ కుమార్తె అద్విక మొదటి పుట్టినరోజు వేడుకలను ఆదివారం ప్రిన్స్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్,చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కాజా పాషా, మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీలు రవీందర్ యాదవ్,శివశంకర్ గౌడ్,మధుసూదన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసిలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు,ఎమ్మె శ్రీలత సత్యనారాయణ,మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ హాజరై చిన్నారి అద్వికకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు చిన్నారి అద్విక నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దీవించారు.అలాగే ప్రయోజకురాలై మధుసూదన్ గౌడ్ దంపతులకు మంచి పేరు తేవాలని ఆశీర్వాదాలు అందించారు.అయ్యప్ప టెంపుల్ సమీపంలోని ప్రిన్స్ ఫంక్షన్ హాల్ లో పుట్టినరోజు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారిని వెల్కమ్ చెప్తూ కళాకారులు చేసిన నృత్యాలు అతిథులను అలరింప చేశాయి.ఈ వేడుకలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మేకగూడ పిఎస్సిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్,సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ,సర్పంచులు గబ్రు చౌహాన్,దయానంద్ గుప్తా,ఎర్రోళ్ల జగన్,బోకుల శ్రీరాములు,గొల్లపల్లి అశోక్, నరసింహారెడ్డి,లలిత గోపాల్ నాయక్,గోవింద్ నాయక్, నాయకులు మొర్ర క్రాంతి రెడ్డి, ఇందూరి శ్రీనివాస్,వైస్ చైర్మన్ డోలి రవీందర్,యువ నాయకుడు నవీన్ చారి,కడల శ్రీశైలం,వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు.

--- పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని రాజీవ్‌చౌక్‌లో నిరాహార దీక్ష.

--- ప్రైవేట్ కళాశాలల లెక్చరర్ల సంఘం మద్దతు.

---- బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ బొక్క బాల్‌రెడ్డి .



**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 31 :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దని వెంటనే పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని వనపర్తి జిల్లా బీజేపీ ఇంచార్జీ బొక్క బాల్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని బీజేపీ,బీజేవై ఎం ఆధ్వర్యంలో రాజీవ్‌చౌక్‌లో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.15 వేల కోట్ల ఫీజు బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. బకాయిలు విడుదల చేయకుంటే అసెంబ్లీ ముట్టడిస్తామన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాలేజీల్లో విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిచిపోవడం వల్ల ఉన్నత విద్యను కొనసాగించేందుకు, ఉద్యోగ అవకాశాలను పొందేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులపై ఆర్థిక భారం మరింత పెరుగుతోందన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి భారీ ఉద్యమాలు చేపడతామని, అవసరమైతే తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని బొక్క ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలనే డిమాండ్‌తో బీజేపీ నిర్వహిస్తున్న పోరాటానికి ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు వినోద్ కుమార్, రమేష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లికార్జున్, అమరేందర్, రాజేష్, సైదులు, రవి, విజయకుమార్ తదితరులు దీక్షకు మద్దతు ప్రకటించారు. అదే విదంగా వివిధ ప్రజా సంఘాలు, రాజకీయాలకు అతీతంగా దీక్ష మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వనపర్తి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అరవింద్ , నాయకులు సబిరెడ్డి వెంకటరెడ్డి, మున్నూరు రవీందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అనుజ్ఞా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని

### ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

### ప్రధానోపాధ్యాయులు కొప్పునూరి శ్రీశైలం పదవీ విరమణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్‌నగర్ పట్టణంలోని కేకేఆర్ ఫంక్షన్ హాల్‌లో పాపిరెడ్డిగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొప్పునూరి శ్రీశైలం గారి పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది.ఈ వేడుకకు హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పదవి విరమణ అవుతున్న శ్రీశైలం గారు విద్యా రంగానికి మరియు విద్యార్థుల అభ్యున్నతికి చేసిన సుదీర్ఘ సేవలను ప్రత్యేకంగా కొనియాడారు.సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.అనంతరం శ్రీశైలం సార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, వారి శేష జీవితం సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మెన్ నరేందర్,కౌన్సిలర్ బీఎస్ సుధీర్,మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,తోటి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

RNI No. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


# విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)** : ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారి పి చందయ్యతో కలిసి కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాధికారులు,సిఆర్ పి లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు.తల్లితండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థలపై నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలలలో చేరుస్తున్నారని తెలిపారు.జిల్లాలో సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రతి రోజు అల్పాహారం అందించడంతో ప్రభుత్వ పాఠశాలలలో హాజరు శాతం తప్పకుండా పెరుగుతుందని తెలిపారు.పిల్లలు అభ్యాసన సామర్థ్యం పెంచే బాధ్యత విద్యాధికారులు,ఉపాధ్యాయులదే అని,త్వరలో జిల్లాలో విద్యార్థుల హాజరు,నేర్చుకునే సామర్థ్యం తదితర అంశాలతో యాప్ ఏర్పాటు చేసి వారాంతపు నివేదికలు సేకరించనున్నట్లు తెలిపారు.విద్యార్థులకు మల్టీ గ్రేడ్,మల్టీ లెవెల్ టీచింగ్ అమలు చేయాలని,మండల విద్యాధికారులు,కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తరచు పాఠశాలను సందర్శించి విద్యార్థుల పోటీతత్వం ఆధారంగా తరగతుల విభజన,సీటింగ్ పొజిషన్ సక్రమంగా చేయాలని తెలిపారు.పాఠశాల సందర్శన సమయంలో విద్యార్థులతో మాట్లాడాలని,సంబంధిత ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు.సరైన టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ ద్వారా ఎఫ్ఎల్ఎన్ శాతాన్ని పెంపొందించాలని తెలిపారు.విద్యార్థులను నిశితంగా పరిశీలించడం,ఉపాధ్యాయులతో విద్యార్థులు సామర్థ్యాల గురించి సమీక్షించడం,తరగతుల ప్రణాళిక పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.సంబంధిత కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మమండల విద్యాధికారులు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ పై అవగాహన కలిగి ఉండాలని,పాఠశాలలను తరచు సందర్శించాలని తెలిపారు.మౌలిక వసతుల కల్పనలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని,అవసరం మేరకు వసతులు కల్పించనున్నట్లు తెలిపారు.విద్యార్థుల పఠన శక్తిని వృద్ధి చేసి నేర్చుకునే సామర్థ్యం పెంపొందించాలని తెలిపారు.

# నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

**అత్తాపురం మహేందర్ రెడ్డి**

**బిజెపి కొత్తూరు మండల అధ్యక్షులు**

**ప్రజాస్వామ్యంలో దాడులకు, బెదిరింపులకు తావులేదు**

**లోకల్ గైడ్ తెలంగాణ రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం**



నాంపల్లిలోని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయడం సహజం. అయితే రాజకీయ విభేదాలకు దాడులు, బెదిరింపులు పరిష్కారం కాదని స్పష్టం చేస్తున్నాం.ఎమర్జెన్సీ ముగిసి దశాబ్దాలు గడిచినా, ప్రశ్నించే గొంతులను అణచివేయాలనే ధోరణి ఎక్కడ కనిపించినా దానిని ప్రజాస్వామ్యవాదులంతా వ్యతిరేకించాలి. భావజాలాన్ని భావజాలంతోనే ఎదుర్కోవాలి దాడులతో కాదు. బీజేపీ కార్యాలయాలపై దాడులు చేయడం ద్వారా మా కార్యకర్తలను భయపెట్టగలమని ఎవరైనా భావిస్తే అది వారి భ్రమ మాత్రమే. దాడులకు లొంగకుండా ప్రజాస్వామ్య పద్ధతుల్లో మా ప్రశ్నలను కొనసాగిస్తాం.రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ, ప్రజాస్వామ్య విలువలు, చట్టపరమైన వ్యవస్థ, పరస్పర గౌరవం కాపాడటం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.ప్రజాస్వామ్యాన్ని బలపరచేది దాడులు కాదు ప్రజల తీర్పు, చట్టబద్ధమైన పోరాటం, సుస్థిరమైన ప్రజాభిప్రాయం.

# ఫీజు రియంబర్స్మెంట్ పూర్తి బకాయిను వెంటనే చెల్లించాలి

**జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం**




**ఖమ్మం,ఆగస్టు,31: లోకల్ గైడ్:** బీసీ ఎస్సీ , ఎస్టీ జేఏసి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జక్కుల రాజేష్ అధ్యక్షతన జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది . ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు మాట్లాడుతూ నేటి రేవంత్ ప్రభుత్వం మరియు గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా పేద వర్గాలను చదువుకు దూరం చేయడశీ వెనక పెద్ద కుట్ర దాగి ఉందని డబ్బులు లేక కాదు , కావాలనే ఈ ఆదిపత్య కులాలు దళిత బహుజన పేద విద్యార్థులను చదువుకు దూరం చేసి వారిని కార్మికులుగా బానిసలుగా చేయాలన్నదే వారి లక్ష్యం అని ఆరోపించారు . తక్షణమే రూ.1400 వందల కోట్ల బకాయిను ఈ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోతే సెప్టెంబర్ 7న రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ప్రారంభిస్తామని అన్నారు . జిల్లా కన్వీనర్ కేతవరపు కృష్ణారావు మాట్లాడుతూ పాలకవర్గమంతా ఆధిపత్య కులాలు ఉండబట్టే ఈరోజు దళిత బహుజన విద్యార్థులను అవహేళన చేస్తూ వారిని చదువుకు దూరం చేస్తూ అవమానపరుస్తూ మాయమాటలతో ఈ రాజ్యాన్ని కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి తక్షణమే మేల్కొని మా విద్యార్థులకు చదువు ను దూరం చేయొద్దని కోరారు . జేఏసీ జిల్లా నాయకులు లిక్కి కృష్ణారావు యాదవ్ మాట్లాడుతూ ప్రైవేట్ యాజమాన్యం పేద విద్యార్థులపై చాలా కఠినంగా ఉందని వారి సర్టిఫికెట్స్ కూడా ఇవ్వకుండా వారిని చదువుకు దూరం చేస్తుందని తక్షణమే వారి సర్టిఫికెట్స్ ఇచ్చేలా ఓ జీవోను రిలీజ్ చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు శివరాత్రి కృష్ణ , అనిక నాగేశ్వరరావు , నాసబోయిన నరేష్ , పి ఆర్ దేవి , హమీద్ , శివన్ మహారాజ్ , సత్యవతి తదిరులు పాల్గొన్నారు .

# విముక్తి జాతుల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి..

## సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి గ్రేసమ్మ

**విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి, సామాజిక భద్రతలో సమాన అవకాశాలు కల్పించాలి**




**ఖమ్మం : లోకల్ గైడ్: :** వివక్షకు గురైన విముక్తి జాతుల అభివృద్ధికి ప్రభుత్వం, సమాజం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఐ. గ్రేసమ్మ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సముదాయంలోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో విముక్తి జాతుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి మాట్లాడుతూ చారిత్రకంగా వివక్షకు గురైన విముక్తి జాతుల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు సమాజం కూడా తన వంతు బాధ్యతగా సహకరించాలని అన్నారు.విముక్తి జాతుల విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి, సామాజిక భద్రత వంటి రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.విముక్తి జాతుల హక్కులను పరిరక్షిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ముఖ్యంగా యువతకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడం ద్వారా వారు స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. యువతలో విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధిపై అవగాహన పెంచి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలు సమన్వయంతో పనిచేసినప్పుడే విముక్తి జాతులు, సంచార, అర్ధ సంచార వర్గాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వల్లపు సోమరాజు, డాక్టర్ కె.వి. కృష్ణారావు, దేరంగుల బ్రహ్మం, పొదిలి నరసింహ రావు, షేక్ మస్తాన్, పఠాన్ బడే ఖాన్, బత్తుల గోపాల్, ఒర్సు కృష్ణా, మల్లూరు కృష్ణయ్య, బాలేఘాట్ నరసింహ రావు, సిహెచ్ వెంకన్న, షేక్ ఉస్మాన్, ఎస్కే మస్తాన్, బి .నాగేశ్వరరావు, జి రాము, వి.ఉపేందర్, ఎస్కే షకీలా, చెల్లా మల్లాద్రి, బత్తుల నాగరాజు, కే సురేష్, వేముల వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ సమరశంఖం

**బికుత్బుల్లాపూర్‌లో విస్తృతస్థాయి సమావేశం.. ఉద్యమ కార్యాచరణకు నేతల సమాయత్తం**

**బిహాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, శంభీపూర్ రాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత జాలిగం రాకేష్**




**కుత్బుల్లాపూర్, ఆగస్టు 31(: లోకల్ గైడ్ ప్రతినిధి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకుబీఆర్ఎస్పార్టీసమరానికిసిద్ధమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గాల వారీగా విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహిస్తూ భవిష్యత్ కార్యాచరణపై పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు.ఈ క్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చించారు. ప్రభుత్వ హామీలు, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, వాటి అమలు తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పాలనపై ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో జాప్యం జరిగిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలు, రైతులు, మహిళలు, యువత, పేదలు, ఉద్యోగులు తదితర వర్గాలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు.1,000 రోజుల పాలనను ప్రభుత్వం విజయంగా ప్రచారం చేసుకుంటున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వేరుగా ఉన్నాయని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. ఈ అంశాలను ప్రతి డివిజన్, ప్రతి బస్తీ, ప్రతి కాలనీకి తీసుకెళ్లి ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాల్సిన అవసరం ఉందని అన్నారు.వివేకానంద్ నాయకత్వంలో కుత్బుల్లాపూర్‌లో బలోపేతంకుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ వివేకానంద్ గౌడ్ నియోజకవర్గంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతులు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ఆయన అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పార్టీ కార్యకర్తలు మరింత చురుగ్గా పనిచేయాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు స్థానిక సమస్యలపై ప్రజల తరపున పోరాడాలని సమావేశంలో నాయకులు సూచించారు.శంభీపూర్ రాజు దిశానిర్దేశంమేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కూడా కుత్బుల్లాపూర్నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆయన గతంలోనూ స్పష్టం చేశారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం

**– రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కె చంద్రారెడ్డి.**



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తులు పరిశీలించి సాధ్యమైనంత త్వరలో వాటిని పరిష్కరిస్తామని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కే . చంద్రా రెడ్డి అన్నారు. సోమవారం కొంగర కలాన్లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (70) ఫిర్యాదులు అందాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిరంతరం సమీక్షిస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 47, ఇతర శాఖలకు 23, మొత్తం 70 దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక శాస్త్ర విభాగ పరిశోధకుడుగా మేకల సాగర్



గండిపేట్, ఆగస్టు 31 (లోకల్ గైడ్): తెలంగాణ యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ హైదరాబాదులో ఆర్థిక శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధకుడు మేకల సాగర్ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పిహెచ్డి డిగ్రీ అర్హత సాధించాడు. అంతర్గత వలసల, తోరణాలు, నమూనాలు, వేతన వ్యత్యాసాలు, తెలంగాణ నుంచి అనువాసిక ఆధారాలు అనే అంశంపై ఆయన పరిశోధన నిర్వహించారు. ఆయన పరిశోధనకు డాక్టర్ వై శ్రీనివాసులు పర్యవేక్షకులుగా వ్యవహరించారు. తెలంగాణ యూనివర్సిటీ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ కార్యాలయం విడుదల చేసిన అధికారిక ప్రెస్ నోట్ ప్రకారం మేకల సాగర్ ఆర్థిక శాస్త్రంలో పీహెచ్డీ డిగ్రీ అర్హతగా సోమవారం ప్రకటించారు. సాగర్ తన పరిశోధనలో తెలంగాణలో అంతర్గత వలసలు వలసల దోరణాలు వేతన వ్యత్యాసాలు ఉపాధి అవకాశాలు కార్మిక ఆర్థిక పరిస్థితులు తదితర అంశాలను విశ్లేషించారు. ముఖ్యంగా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వేతన వ్యత్యాసాలు కార్మిక మార్కెట్ పరిస్థితులు వలసల ప్రభావం వంటి అంశాలపై ఆయన పరిశోధన ఆసక్తిని కొనసాగిస్తున్నారు. తన పరిశోధన ప్రయాణంలో భాగంగా వేతన వ్యత్యాసాలు, అంతర్గత వలసలు కార్మిక మార్కెట్ తదితర అంశాలపై అంతర్జాతీయ జర్నల్ పలు పరిశోధన వ్యాపారాలు ప్రచురించారు. అంతేకాకుండా సమాధిత అంశాలపై అనేక పుస్తకాలు అధ్యయనాలు కూడా రచించారు. సి ఈ ఎస్ ఎస్ పరిశోధన చేస్తూ పిహెచ్డి సాధించిన మేకల సాగర్ ను పరిశోధన పర్యవేక్షకుడిగా డాక్టర్ పై శ్రీనివాసులు అధ్యాపకులు పరిశోధకులు మిత్రులు శ్రేయోభిలాషులు అభినందించారు. ఈ పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టర్ రేట్ సాధించడం పట్ల సాగర్ సంతోషం వ్యక్తం చేశారు.

# కొందుర్గ్ మండల నూతన ఎస్సై ఎస్, ఎస్ వర ప్రసాద్ ను సన్మానించిన బిఆర్ఎస్ శ్రేణులు..

**ప్రజా శాంతి భద్రతలసేవలో మరింత మేలైన సేవలు కోరిన నాయకులు..**

**మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ మాజీ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ..**




**లోకల్ గైడ్ న్యూస్ 31 కొందుర్గ్.. :** రంగారెడి జిల్లా కొందుర్గ్ మండల కేంద్రానికి బదిలీపై వచ్చిన కొందుర్గ్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్ ఎస్ వర ప్రసాద్ ను నేడు మండల బిఆర్ ఎస్ శ్రేణులు చాలా ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ నూతనంగా ఎస్ హెచ్ ఓ గాకొందుర్గ్ మండలంలో శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో మీ నాయకత్వం విజయవంతం కావాల నీ ప్రజల భద్రతే ప్రథమ కర్తవ్యం ప్రజా సేవే పరమ ధ్యేయం.గా సేవా కాలం విజయవంతంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఘన స్వాగతం పలికారు కార్యక్రమంలో కొందుర్గ్ బిఆర్ ఎస్ పార్టీ అద్యక్షుడు శ్రీదర్ రెడ్డి ,కొందుర్గ్ మాజి వైస్ ఎంపీపీ రాజెశ్ పటెల్ ,కొందుర్గ్ మాజి జడ్పీటీసీ రామకృష్ణ ,సర్పంచులు మహదేవ్ పూర్ సర్పంచి అనుష రవిందర్ రెడ్డి విశ్వనాథ్ పూర్ సర్పంచి శ్రీలత రాములు ,మాజి ఎంపిటీసీ మణయ్య మాజి డైరెక్టరు జగదీశ్వర్ గౌడ్ ,మాజి సర్పంచులు చెరుకుపల్లి ప్రేమ్ కుమార్ ,గంగన్న గుడెం గొల్ల శేకర్ ,బిఆర్ ఎస్ యుత్ అద్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ ,ఎస్సి సెల్ బిఆర్ ఎస్ అధ్యక్షులు నర్సిములు వార్డు మెంబర్లు కొందుర్గ్ వాసురి ,తంగెళ్లపల్లి ప్రవీణ్ , వెంకటేశ్ యదవ్ ,మహదేవ్ పూర్ గణేష్ నాయకులు కరుకొండ యదయ్య రవి గౌడ్ రవిందర్ గౌడ్,శేకర్ గౌడ్. చెన్నయ్య, కిష్టయ్య ,బాలకిష్టయ్య ,కృష్ణయ్య ,జంగం గొపాల్ ,నాగం కృష్ణ ,కావలి సత్యం ,బైండ్ల యదయ్య శ్రీరంగ పూర్ రాజు పాల్గొన్నారు

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేది అధ్యాపకులే

**ఉద్యోగులకు పదవి విరమణ సహజం**

**ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు**

**చింతకుంట విజయ రమణారావు**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాల్వ రామచంద్ర రెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వవిప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ అధ్యాపకులు నిత్యం విద్యార్థుల వలె వ్యవహరిస్తూ విద్యార్థుల చక్కటి జీవితానికి బంగారు బాటలు వేస్తారని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతూ వారు అనుకున్న స్థాయికి చేరుకునేలా విద్యాబోధన చేస్తూ వారిని చక్కటి స్థాయికి చేరుకునేలా విద్య బోధన చేస్తూ సహకరిస్తారని అన్నారు. నిబద్ధత కలిగిన ప్రిన్సిపాల్ రామచంద్ర రెడ్డి పదవి విరమణ పొందడం బాధాకరమే అయిన ఉద్యోగులకు విరమణ తప్పదని అన్నారు.త్వరలో సుల్తానాబాద్ లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు. అని ప్రిన్సిపాల్ కాల్వ రాంచంద్రారెడ్డి కి అవకాశం ఉంటే తప్పకుండా ముఖ్యమంత్రితో చర్చించి అవకాశం కల్పించే విధంగా కృషి చేస్తానని అన్నారు. విద్యతోపాటు క్రీడ రంగాలలో ప్రాముఖ్యతను ఇస్తూ వారికి జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించేలా గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. సుల్తానాబాద్ లో విద్యాబోధన చేసిన అనేకమంది నేడు వివిధ హోదాలలో ఉన్నారని క్రీడాకారులు గా ఉద్యోగులు గా రాజకీయ రంగాలలో స్థిరపడ్డారని అలాంటి చక్కటి ప్రాముఖ్యత ఉన్న కళాశాల సుల్తానాబాద్ కళాశాల అని వివరించారు. ఈ కళాశాలలో తాను విద్య బోధన చేశానని విద్యార్థులకు ఎప్పుడు అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన ప్రిన్సిపాల్ కాల్వ రామచంద్ర రెడ్డి రమాదేవి ల ను కార్యక్రమానికి హాజరైన అతిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిఐఓ కల్పన, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, కరీంనగర్ టిఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత లతోపాటు రామచంద్ర రెడ్డి కుటుంబ సభ్యులు వివిధ జిల్లాల నుండి వచ్చిన కళాశాల ప్రిన్సిపాల్, స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు అధ్యాపక బృందం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పురపాలక సంఘ సాధారణ సమావేశం






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 (లోకల్ గైడ్) :** పురపాలక సంఘ సాధారణ సమావేశం కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనైనది.ఈ సమావేశంలో 44 అంశాలపై చర్చించి ఏకగ్రీవముగా ఆమోదించి తీర్మానించినారు. ఇందులో భాగంగా పట్టణ పరిధిలో మూడు (3) వర్షపు నీటి ఇంకుడు గుంతలను (రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్ ) నిర్మించుటకు, రాబోవు వినాయక నిమర్జనంనకు తగు ఏర్పాట్లు చేయుటకు, ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా దోమలు ప్రభలకుండ వార్డులలో మలాథియాన్ ఫాగింగ్ చేయుటకు, మురుగునీటిపై టెమొపాస్ స్ప్రే చేతకు కొనుగోలు చేయుటకు, పట్టణ పరిధిలో త్రాగునీటి లీకేజీలను అరికట్టి, నీటి వృధాను నివారించడానికి. అవసరమైన నీటి సరఫరా సామగ్రిని కొనుగోలు చేయుటకు తీర్మానించినారు. పట్టణములో లో ఓల్టేజ్ ప్రాబ్లెం నివారించుటకు న్ పీడీసీల్ ఏఈ ని కోరగా నూతనముగా 08 ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు మరియు పట్టణములో ఎలాంటి అంతరాయం లేకుండా కరెంటు సరఫరా చేయుటకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా సుల్తానాబాద్ పరిధిలో గల కుంటలు అన్యాక్రాంతం అగుచున్నశీదున ఇరిగేషన్ మరియు రెవెన్యూ సిబ్బంది చే ఉమ్మడి సర్వే చేయించి హద్దులు నిర్ణయించుటకు గాను కౌన్సిల్ సభ్యులు ఇరిగేషన్ అధికారులకు తెలుపగ అట్టి ప్రక్రియ పూర్తి చేసి నివేదికలు సమర్పిస్తామని తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఛైర్మన్ బిరుదు రాధా కృష్ణ , వైస్ చైర్ పర్సన్ శ్రీమతి అంతటి పుష్ప లత, మున్సిపల్ కమిషనర్ రమేష్, కౌన్సిలర్లు శ్రీమతి ఈర్ల స్వరూప, శ్రీ గాజుల రాజమల్లయ్య, శ్రీమతి కందునూరి సమత, శ్రీ బాకం సాయి కిరణ్,వర ప్రదీప్ ఊట్ల,చింతల రాజు, తొర్రికొండ ప్రభాకర్, శ్రీమతి కల్వల శంకరమ్మ,సిద్ధ తిరుపతి, శ్రీమతి వేగోళం పద్మ , శ్రీమతి గాదాసు మంజుల, న్ పీడీసీల్ ఏఈ , ఇరిగేషన్ ఏఈ , అమృత్ మిషన్ భగీరత సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడీ అధికారులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న శివారెడ్డి



**నారాయణపేట ఆగస్టు 31:**నారాయణపేట మండలంలో సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి వివిధ అభి వృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని పలు పనులను ప్రారంబిం చారు.జలాల్ పూర్ గ్రామం లో సర్పంచ్ మహాలింగప్ప ఆధ్వర్యంలో కొత్త రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణి చేశారు.అనంతరం బండ గొండ,కోటకొండ గ్రామాల్లో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.శాసన పల్లి లో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంబించారు. కార్యక్రమం లో గ్రామ ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి, గ్రామ పరిపాలన అధికారి నర్సమ్మ, వార్డ్ సభ్యులు తమ్మప్ప,లలితమ్మ నర్సప్ప గారు,నాగమ్మ తిమ్మప్ప, డీలర్ జగనాథ్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు, వార్డుసభ్యులు,నాయకులు,గ్రామ పెద్దలు యువకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:13.స్మార్ట్ రేషన్ కార్డుల ను పంపిణీ చేసిన శివారెడ్డి

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి స్వాగతం పలికిన కలెక్టర్



**నారాయణపేట ఆగస్టు 31:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి ప్రారంభోత్సవానికి సోమవారం ముఖ్య అతి థిగా విచ్చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి మర్యాద పూర్వకంగా నారాయణ పేట జిల్లా కలెక్టర్ సి ఎచ్ ప్రియాంక పూల బొక్కే ను అందజేసి స్వాగతం పలికారు.

ఫోటో రైట్ అప్: 14.కేంద్ర మంత్రి కి స్వాగతం పలికిన కలెక్టర్

# చదువుతో పాటు క్రీడల్లో నూ రాణించి జీవితంలో విజయం సాధించాలి

**జిల్లా కలెక్టర్ ప్రియాంక.**



**నారాయణపేట ఆగస్టు 31:** చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతనిస్తూ, నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్ట ర్ ప్రియాంక విద్యార్థులు, క్రీడాకారులకుసూచించారు. జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఇటీవలే జిల్లాలోని ప్రభు త్వ,ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలలకు చెందిన కౌమార దశ బాలికలకు నిర్వహించిన క్రీడా పోటీల లో గెలుపొందిన విజేతలకు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం జిల్లా క్రీడల అభివృధి శాఖ నేతృత్వం లో బహుమతుల ప్రధానో త్సవ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమా నికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇటీవలే జిల్లా కేంద్రంలో నిర్వహించిన క్రీడా పోటీల కార్యక్రమంలో పాల్గొన్న విజేతలు, రన్నర్స్‌తో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడిని కలెక్టర్ అభినందించారు. క్రీడా పోటీలలో క్రీడాకారులు ఎంతో ఉత్సాహంతో, క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొన్నారని ఆమె ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూనారాయణపేట జిల్లా నుంచి జాతీయ స్థాయి క్రీడాకారులు, రాష్ట్ర స్థాయి ఛాంపియన్లు ఉండటం ఎంతోసంతో షంగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే పట్టుదలతో క్రీడాకారులు ముందుకు సాగడం అభినందనీయమన్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు, పీఈటీలు, ఉపాధ్యాయులు, డీవైఎస్ఓ, డీడబ్ల్యూఓతో పాటు క్రీడా విభాగం సిబ్బందిని ఆమె అభినందించారు. క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జిల్లాలో క్రీడల అభివృద్ధికి ఇంకా అనేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తించినట్లు తెలిపారు. జిల్లాలోని స్టేడియాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన నిధులను సమీకరించి, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు వెళ్లే క్రీడాకారులకు రవాణా తదితర అవసరాలకు ప్రభుత్వ నిబంధనల మేరకు సాధ్యమైనంత సహకారం అందిస్తామని చెప్పారు. పోటీలకు వెళ్లే క్రీడాకారుల వివరాలను ముందుగానే జిల్లా పరిపాలన దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు.

బాలల అభివృద్ధికి క్రీడలు, విద్య రెండూ అవసరం

బాలల అభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. గతంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణ, బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి తిరిగి విద్యలోకి తీసుకురావడం వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులను కోరారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారికి విద్యతో పాటు క్రీడల్లోనూ అవకాశాలు కల్పించాలని సూచించారు. అవసరమైన అదనపు సిబ్బంది, ఇతర సహకారాన్ని జిల్లా యంత్రాంగం తరఫున అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలి చదువులో అయినా, క్రీడల్లో అయినా, జీవితంలో అయినా విజయం సాధించాలనే లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ నిర్దేశించుకోవాలని కలెక్టర్ సూచించారు. లక్ష్యాన్ని చేరుకునేందుకు నిరంతరం ప్రణాళిక వేసుకుని కష్టపడాలని అన్నారు. మన జీవితం 30 సంవత్సరాల తర్వాత ఎలా ఉండాలనుకుంటున్నామో ఇప్పుడే నిర్ణయించుకోవాలన్నారు. ఈరోజు మనం చేస్తున్న పని భవిష్యత్తులో మన లక్ష్యాన్ని చేరుకోవడానికి ఉపయోగపడుతుందా లేదా అనే విషయాన్ని ప్రతిరోజూ ఆలోచించుకోవాలి" అని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు మంచిగా చదువుకోవడంతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. క్రీడా పోటీల్లో విజయం సాధించిన విజేతలకు మరోసారి అభినందనలు తెలిపారు. అనంతరం జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొని ప్రతిభ చాటిన క్రీడాకారులు, ఇటీవలే నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులను అందజేసి, శాలువా తో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ అధికారి వెంకటేష్ శెట్టి, డీపీఆర్ వో రషీద్, ఎస్ జీ ఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, పీడీలు సాయి నాథ్, బాల్ రాజ్, రామకృష్ణ రెడ్డి, వెంకటప్ప, రూప, ఫర్విన్ బేగం, రామ్ మోహన్ గౌడ్, రెజ్లింగ్ కోచ్ శ్రీనివాస్, వాలీబాల్ కోచ్ రాఘవేంద్ర, పీఈటీలు, డబ్ల్యు ఓ కార్యాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్: 15.క్రీడాకారులను అభినందించిన కలెక్టర్

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి:

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 31 :** ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్దేశిత గడువులోగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను ఓపికగా విన్నారు. ప్రజలు అందజేసిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి తక్షణమే పరిష్కారం చూపాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, దరఖాస్తుదారులకు సత్వర న్యాయం అందేలా ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. మండలాల వారీగా వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను సమీక్షించి, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో వాటిని పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు ప్రజావాణికి హాజరై తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా విద్య, వైద్య సదుపాయాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ఆసరా పింఛన్లు, భూ సంబంధిత సమస్యలపై ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం ట్రెజరీ అండ్ అకౌంట్స్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామచంద్ర రాజు పదవీ విరమణ సందర్భంగా కలెక్టర్ ఆయన దంపతులను ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. ప్రభుత్వ సేవల్లో ఆయన అందించిన సేవలను అభినందించిన కలెక్టర్, భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం 'పోషణ్ అభియాన్'లో భాగంగా 'పోషణ్ చర్చా యాప్'పై రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, డి.ఆర్.ఓ. స్రవంతి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

**- అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డ్ అందజేస్తాం.**

**- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం:**

**- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**




**లోకల్ గైడ్/తాండూర్:** ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం పెద్దేముల్ మండలం కందనెల్లి జిపిఆర్ కార్డేన్లో లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క పేద కుటుంబానికి రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల లోనే పేదలకు అందరికీ రేషన్ కార్డులో అందజేశామన్నారు. అంతే కాకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు.గతంలో బీఆర్ఎస్ కూడా అనేక హామీలు ఇచ్చిందని, వాటి అమలుపై ప్రజలు నిలదీయాలని సూచించారు. మాటలు చెప్పడం సులభమని, ఆచరణలో చూపించడమే అసలైన పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు.కాగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.రైతుల సంక్షేమానికి రుణమాఫీ కింద సుమారు రూ.22 వేల కోట్ల మేర రుణాలను మాఫీ చేశామని, రైతు భరోసా ద్వారా రైతులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.పరీక్షల నిర్వహణలో పారదర్శకతగత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేకసార్లు ప్రశ్నపత్రాల లీకేజీలతో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందని ఆరోపించారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో డీఎస్సీ, టెట్‌తో పాటు వివిధ పోటీ పరీక్షలను సజావుగా నిర్వహిస్తున్నామని తెలిపారు.నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షల నిర్వహణలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు.అదేవిధంగాప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, పాలు, రాగిజావ, పూరీ వంటి పోషకాహారాన్ని అందించడంతో పాటు దుస్తులు, స్పోర్ట్స్ కిట్లు, చదువుకు అవసరమైన వసతులను కల్పిస్తున్నామని చెప్పారు.పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇన్ని రకాల అభివృధి చేస్తుంటే పని బాట లేని వారు బలుపు మాటలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్, తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్, మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, రేషన్ కార్డు లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలి

**బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షుడు వాగ్మర్ ప్రశాంత్**



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 31 :** విద్యార్థులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలి బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షుడు వాగ్మరే ప్రశాంత్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరం లో ప్రజా ఫిర్యాదుల భాగంగా వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు మరియు విద్యా నిపుణులతో విస్తృతంగా చర్చించకుండా జారీ చేసిన కీలక నిర్ణయాలను తక్షణమే సవరించాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (దీ=ాఎ) ఆదిలాబాద్ జిల్లా అధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యార్థుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం +.ా. ౯. చీశీ.1239 ద్వారా ఉన్నత విద్యా కమిటీకి సంబంధించిన అంశాలను పరిశీలించి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే +.ా. వీం. చీశీ.97ను పూర్తిగా రద్దు చేయాలని దీ=ాఎ డిమాండ్ చేసింది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు మరియుపరిధిలోకి తీసుకువచ్చే +.ా. వీం. చీశీ.97ను తక్షణమే రద్దు చేయాలని, అలాగే పాలిటెక్నిక్ విద్యార్థులకు ూా×జుజు డిప్లొమా గుర్తింపు, ౧+ జుజజు ద్వారా ఎంట్రీ, స్కాలర్‌షిప్‌లు మరియు ఇతర విద్యా అవకాశాలకు పూర్తి రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది.

# "జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నారాయణ విద్యార్థుల ప్రతిభ"





**ఖమ్మం : లోకల్ గైడ్:నారాయణ పాఠశాల విద్యార్థులు :** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో నిర్వహించిన ఏ సి ఈ పి ఆర్ ఓ స్టేట్ లెవెల్ ఇన్విటేషన్ రోలర్ స్కేటింగ్ కాంపిటీషన్స్ లో నారాయణ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పలు బహుమతులు సాధించారు . ఈ పోటీలలో ఎం.డి.అర్మాన్ ఖాన్ అండర్-10 విభాగంలో 400 మీటర్ల రింక్ స్కేటింగ్ పోటీలో ప్రథమ బహుమతి సాధించి తన ప్రతిభను చాటుకున్నాడు . అలాగే బి.విశ్వ కార్తీక్ అండర్ -12 విభాగంలో 400 మీటర్ల రింక్ స్కేటింగ్ పోటీలో ప్రథమ స్థానం సాధించి నారాయణ పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు . అదేవిధంగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన స్విమ్మింగ్ పోటీలలో అండర్ -8 విభాగంలో నారాయణ విద్యార్థినులు కె.ప్రణుతి మరియు కె. వినుతి పాల్గొని ద్వితీయ , తృతీయ బహుమతులు గెలుచుకొని తమ ప్రతిభను నిరూపించారు . ఈ సందర్భంగా విజేత విద్యార్థులను నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ , జి .నవీన్ కుమార్ అభినందించారు . క్రీడల్లోనూ , విద్యలోనూ విద్యార్థులు అత్యుత్తమ విజయాలు సాధించేలా నారాయణ పాఠశాల ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు పీఈటీలు చందు , పావని పాల్గొన్నారు .

# విమానాశ్రయ భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**తుది మ్యాప్ ఆధారంగా శాఖల సమన్వయంతో పనులు**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 31 :** జిల్లా కేంద్రంలో ప్రతిపాదిత విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆ దే శిం చా ం౯ ౨ . విమానాశ్రయ నిర్మాణ పనుల పురోగతి, భూసేకరణ, సామాజిక ప్రభావ అంచనా సర్వే తదితర అంశాలపై కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సోమవారం వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి 2,009 ఎకరాల తుది మ్యాప్ సిద్ధమైనందున, దానినే ప్రామాణికంగా తీసుకుని సంబంధిత శాఖలు తమ పరిధిలోని పనులను చేపట్టాలని సూచించారు. నీటిపారుదల, విద్యుత్, ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, బీఎస్ఎన్ఎల్ తదితర శాఖలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ అవసరమైన మౌలిక వసతుల అంశాలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.విలీన గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న భూసర్వే పనులను వెంటనే పూర్తి చేసి, భూసేకరణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి నిర్వాసితులు, భూయజమానులకు ఎలాంటి సందేహాలు, అపోహలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.అవసరమైన చోట గ్రామసభలు నిర్వహించి ప్రాజెక్టు స్వరూపం, భూసేకరణకు సంబంధించిన వివరాలు, సర్వే ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా సమాచారాన్ని స్పష్టంగా వివరించి, భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు.విమానాశ్రయ ప్రాజెక్టుకు సంబంధించిన పనుల్లో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో తలెత్తే సమస్యలను అధికారులు పరస్పరం సమన్వయంతో వెంటనే పరిష్కరించి, పనుల్లో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో జగదీశ్వర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ ప్రభాకర్, ఇరిగేషన్ ఎస్ఈ ప్రభుకళ్యాణ్, విద్యుత్ శాఖ ఎస్ఈ సుభాష్, వివిధ శాఖల అధికారులు, సంబంధిత తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు

# ఆదివాసి ఆడబిడ్డకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతం -గొండ్వానా సంక్షేమ పరిషత్.

**నిందితులను ఉరి తీయాలి...**

**ప్రజాపాలనలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఆదివాసీ మహిళలుకు రక్షణన లెకుండా పోతుంధి..**



**వాజేడు, లౌకల్ గైడ్ :-** 79 వసంతాలు పూర్తి చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన పేరు చెప్పుకొని పబ్బం గడుపుతుంది తప్ప ,ఆదివాసి మహిళలకు రక్షణ లేకుండా పోయిందని గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి అన్నారు.వాజేడు మండల కేంద్రంలో సోషల్ మీడియా వేదికగా గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ. ము ల కలపల్లి మండలం,చౌటుగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి బిడ్డ ఊయిక శిరీష అత్యాచారం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని పూనెం సాయి డిమాండ్ చేశారు.79 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఒక ఆదివాసి మహిళకు స్వతంత్రంగా తిరిగే అవకాశ లేదని అన్నారు. ప్రజా పాలన అని పేరు చెప్పుకొని,ఈరాష్ట్ర ప్రభుత్వం పబ్బం గడుపుతుంది తప్ప, ఈరోజు జరిగిన ఈ చర్యకు ఈ రాష్ట్ర ప్రభుత్వం తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశార.,ఒక ఆదివాసి మహిళ పై అత్యాచారం జరిగితే,ఆదివాసి ప్రజా ప్రతినిధులు ఇంత వరకు ప్రభుత్వం పై. ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదని సూటిగా ప్రశ్నించారు.గతం లో ప్రియంకారెడ్డి అనే మహిళ పైన మనభంగం చెసినా వారి పైన పోలీస్ అధికారి సజ్జనార్ ఎలా అయ్యితే ఎన్‌కౌశీటర్ చెసారో, ఆలానే ఆదివాసి బిడ్డ పైన మానభంగం చెసి చశీపివేసిన షాన్ దుల్లాఖాన్ అనే మానవమృగశీ నీ ఎన్కౌటర్ చేయాలని డిమాండ్ చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలో రేపు జరగబోయే నిరసన కార్యక్రమానికి ఆదివాసి ప్రజలు యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఘనంగా చెన్నకేశవ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన.

**పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు.. ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి.**



**లోకల్ గైడ్/తాండూర్:** పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామంలో వెంకట చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మూడు రోజులుగా కొనసాగిన ఉత్సవాల్లో భాగంగా సోమవారం చెన్నకేశవ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉత్సవాల్లో భాగంగా తొలి రెండు రోజులు ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉన్న చెన్నకేశవ స్వామి విగ్రహాన్ని డప్పు వాయిద్యాల నడుమ గ్రామంలో ఊరేగించారు. అనంతరం విగ్రహానికి జలాధివాసం, ధాన్యాధివాసం కార్యక్రమాలను నిర్వహించారు. చివరి రోజైన సోమవారం మూలమంత్ర హోమం, శయ్యాధివాసం, యంత్ర స్థాపన తదితర వైదిక కార్యక్రమాలను నిర్వహించి చెన్నకేశవ స్వామి విగ్రహాన్ని ఆలయంలో ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హాజరై చెన్నకేశవ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ ఆవరణలో నాగదేవత విగ్రహాన్ని కూడా ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆడపడుచులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో గాజీపూర్ గ్రామంలో సందడి నెలకొంది. ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హేమాలత లాల్ రెడ్డి, గ్రామ పెద్దలు నారాయణరెడ్డి, నసీర్, లాల్ రెడ్డి,వీరప్ప,వెంకటేష్ చారి, ప్రకాష్ రెడ్డి,యువకులు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ యువజన సంఘం నూతన కార్య వర్గ ఎన్నిక ఏకగ్రీవం

**- మాజీ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కమిటీ ఎన్నిక**

**నూతన కార్యవర్గ అధ్యక్షులు బట్టా ఈశ్వర్**



**లోకల్ గైడ్, వికారాబాద్ :** నవాబుపేట్ మండల పరిధిలోని ఎక్ మామిడి గ్రామంలో నవోదయ యువజన సంఘం కార్యవర్గ ఎన్నిక కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులు బట్ట ఈశ్వర్ ఉపాధ్యక్షులు నర్సింలు కార్యవర్గ సభ్యులు కుమార్ సహాయ కార్యవర్గ సభ్యులు ఎం అరుణ్ కోశాధికారి పి నర్సింలు క్రీడల శాఖ రాజ్ కుమార్ కార్యవర్గ సభ్యులు మాజీ యువజన సంఘం అధ్యక్షులు, మాజీ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఎం లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ ముక్కు దేవయ్య ముక్కు శీను ముక్కు నర్సింగ్ ఆలూరు చిట్టయ్య ప్రభాకర్ మొగుల్ జాల కృష్ణ నాకిరి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.50 లక్షలతో కంపోస్టింగ్ షెడ్ నిర్మాణానికి శ్రీకారం..

**పారిశ్యుద్ధ కార్మికులను ప్రోత్సహించాలి..**

**కౌన్సిలర్లు అందరూ అభివృద్ధి వైపు దృష్టి సారించాలి..**

**ప్రజలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా ఉండాలి..**

**రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 (లోకల్ గైడ్) :** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో రూ. 50 లక్షల నిధులతో పెద్దపల్లి మండలం రాఘవాపూర్ వద్ద నూతనంగా నిర్మించబోయే కంపోస్టింగ్ షెడ్ కు శంకుస్థాపన చేసి అనంతరం మున్సిపల్ పారిశ్యుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసి వన మహోత్సవంలో బాగంగా మొక్కలను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులకు పట్టణ కౌన్సిలర్లకు పెద్దపల్లి పట్టణ అభివృద్ధి పట్ల పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణానికి సంబందించి రాఘవపూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ వద్ద స్టేట్ ఫైనాన్స్ కమిషన్ (సాఫ్సీ ) నిధుల ద్వారా రూ.50 లక్షలతో డి.ఆర్.సి.సి కంపోస్టింగ్ షెడ్ నిర్మాణం కోసం టెండర్లు పూర్తి చేసుకొని ఈరోజు సోమవారం రోజున నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగింది అని అలాగే రాబోయే ఆరు మాసాల్లో అట్టి నిర్మాణాన్ని ప్రారంభించుకునేలా మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించి పేదల సొంతింటి కళను నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ ఇందిరమ్మ ఇండ్లును మంజూరు చేస్తుందని ఆ పథకంలో బాగంగా పెద్దపల్లి పట్టణంలో నిర్మాణం పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించుకోవడం జరిగింది అని అన్నారు. రానున్న రోజుల్లో రెండో విడుత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే అర్హులైన ఆర్పీలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పెద్దపల్లి పట్టణంలో ఇప్పటి వరకే చాలా అభివృద్ధి పనులను పూర్తి చేసుకున్నామని పట్టణ ప్రజల సహకారంతో జెండా చౌరస్తా నుండి మసీద్ చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు పనులు చేయడం జరుగుతుందని దసరా వరకు రోడ్డు పనులు పూర్తి చేస్తామని అభివృద్ధి కోసం ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## కొందుర్గ్ మండల నూతన ఎస్సైని సన్మానించిన టేకులపల్లి నాయకులు..

**శాంతిభద్రత ప్రజా రక్షణలో తన వంతు పాత్ర మరువ లేనిదుగా ఉండాలని కోరిన బిఆర్ఎస్ ,ఎస్సీ సెల్ నాయకులు బుడ్డోనీ నర్సింలు..**




**లోకల్ గైడ్ న్యూస్ 31 కొందుర్గ్.. :** రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా నూతనంగా కడ్తాల్ నుండి కొందుర్గ్ కు బదిలీపై వచ్చిన ఎస్ ఎస్ వర ప్రసాద్ ను టేకులపల్లి గ్రామ నాయకులు ,కొందుర్గ్ మండల బిఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు బుడ్డోని నర్సింలు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కలిసి ఆయనకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈసందర్భంగా.వారు మాట్లాడుతూ ప్రజా రక్షణ శాంతి భద్రతల విషయంలో. పోలీస్ శాఖ వారు గ్రామీణ ప్రాంతాలకు ప్రత్యేక సమయం కేటాయించి మెరుగైన సేవలు అందించాలని వారు ఎస్ హెచ్ ఓ ను ప్రత్యేకంగా కోరారు.. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ కొందుర్గ్ మండలం అధ్యక్షులు బుడ్డోని నర్సింలు మామిడి పల్లి బాల కిష్టయ్య నక్కపల్లి కిష్టయ్య, పద్మారం కృష్ణయ్య,మేడిపల్లి వెంకటయ్య. ఉన్నారు..

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను 1000 రోజులు పూర్తి అయిన నెరవేర్చని ప్రజా ప్రభుత్వం..



**వాజేడు, లొకల్ గైడ్ :-** బి.ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్రం లో నిర్వహించే 7 రోజులు నిరసన కార్యక్రమాలు, కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డ్ ప్రజలకు పంపే కార్యక్రమం ను ఉద్దేశించి ఈ రోజు ములుగు జిల్లా వాజేడు మండలం మురుమూరు గ్రామపంచాయతీ లో బి.ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కుర్సం రాంబాబు,మాజీ సర్పంచ్ పూసం నరేష్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ గౌరారపు కోటేశ్వరరావు,సొసైటీ డైరెక్టర్ పాయం శంకర్ దయాళ్, పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు, హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రాష్ట్ర అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి, హామీలను నెరవేర్చకుండా పబ్బం గడుపుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దొంగ హామీలను గ్రామ గ్రామాన ప్రజలలో తీసుకెళ్ళి వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బోదెబోయిన మోహనరావు,గారపు అనిల్,వెంకటేశ్ ,దారయ్య, మల్లయ్యా, కృష్ణారావు, తిరుపతయ్య, కన్నయ్య, వినోద్, నాగేశ్వరరావు, భీమయ్య, వేణు, ప్రసాద్, కాంతారావు, ముత్యారావ్,ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉయిక శిరీషకు న్యాయం చేయాలని చెరుకూరు సెంటర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ



**వాజేడు,లొకల్ గైడ్ ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకలపల్లి మండలం, చౌటుగూడెం గ్రామానికి చెందిన ఉయిక శిరీష హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం పట్ల ఆదివాసీ నవ నిర్మాణ సేన తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. శిరీష ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె కుటుంబానికి న్యాయం జరగాలని కోరుతూ వాజేడు మండలం చెరుకూరు సెంటర్‌లో ఆదివాసీ నవ నిర్మాణ సేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ యువత, గ్రామస్తులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తులు చేతబట్టి ఉయిక శిరీషకు నివాళులర్పించారు. శిరీష మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపి, ఘటనకు సంబంధించిన వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులెవరైనా ఉంటే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాలీ అనంతరం చెరుకూరు సెంటర్‌లో ఐదు నిమిషాల పాటు మౌనం పాటించి, ఉయిక శిరీష ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి, వారికి న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఆదివాసీ నవ నిర్మాణ సేన నాయకులు మాట్లాడుతూ, “ఉయిక శిరీష మృతిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిజానిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలి. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో మా పోరాటం కొనసాగుతుంది” అని పేర్కొన్నారు.

## నవోదయ యువజన సంఘం నూతన కార్య వర్గ ఎన్నిక ఏకగ్రీవం

**– మాజీ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కమిటీ ఎన్నిక**


**నూతన కార్యవర్గ అధ్యక్షులు బట్టా ఈశ్వర్**



**లోకల్ గైడ్, వికారాబాద్ :** నవాబుపేట్ మండల పరిధిలోని ఎక్ మామిడి గ్రామంలో నవోదయ యువజన సంఘం కార్యవర్గ ఎన్నిక కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులు బట్ట ఈశ్వర్ ఉపాధ్యక్షులు మొగుల్ జల నర్సింలు కార్యవర్గ ప్రధాన కార్యదర్శి ముక్కు కుమార్, కోశాధికారి పెండ్లి మడుగు నరసింహులు సహాయ కార్యదర్శి ముక్కు అరుణ్ నియమితులయ్యారు కార్యవర్గ సభ్యులు మాజీ యువజన సంఘం అధ్యక్షులు, మాజీ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఎం లక్ష్మయ్య, ముక్కు నారాయణ ముక్కు శీను ముక్కు నర్సింగ్ ఆలూరు చిట్టయ్య ప్రభాకర్ మొగుల్ జాల కృష్ణ నాయకుడి నర్సిములు మార్పల్లి ఆనంద్ ముక్కు రవి తదితరులు పాల్గొన్నారు.

## 32 మంది ప్రయాణికులతో వస్తున్న విమానానికి బాంబ్ బెదిరింపు..

# అహ్మదాబాద్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్




సౌదీ అరేబియాలోని దమ్మామ్ నుంచి ఢిల్లీ వెళు _న్న ఎయిర్ ఇండియా విమానం అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండ్ అయింది. విమానంలో బాంబు ఉందంటూ ఏటీసీకి సమాచారం రావడంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు విమానాన్ని ఎయిర్‌పోర్టులో సురక్షితంగా దించారు. అనంతరం బాంబ్ స్క్వాడ్ వచ్చి తనిఖీ చేయగా ఎలాంటి అనుమానాస్పద వస్తువులు దొరకకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.దేశంలోని విమానాలకు వరుస బాంబు బెదిరింపు ఘటనలు కలకలం రేపుతున్నాయి. తాజాగా మరో ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు రావడంతో విమానాన్ని అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఉదయం 10.25 గంటలకు సుమారు 32 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియాకు చెందిన విమానం సౌదీ అరేబియాలోని దమ్మామ్ నుంచి ఢిల్లీకి బయల్దేరింది. అయితే విమానం మార్గమధ్యంలో ఉండగా, అందులోని వాష్‌రూమ్‌లో “విమానంలో బాంబు ఉంది” అని రాసి ఉన్న ఒక చిన్న చీటీ సిబ్బందికి దొరికింది. దీంతో వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఏటీసీకి సమాచారం అందించడంతో విమానాన్ని వెంటనే అహ్మదాబాద్ విమానాశ్రయానికి మళ్లించి ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయించారు. అనంతరం విమానంలోని ప్రయాణికులందరినీ సురక్షితంగా టెర్మినల్-2కు తరలించి, ప్రత్యేక భద్రతా ప్రాంతంలో ఉంచారు. విమానంలో బాంబు ఉందేమోనని రంగంలోకి దిగిన భద్రతా సిబ్బంది, బాంబ్ స్క్వాడ్ క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదని స్పష్టం చేశారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# శిరీష హత్యపై భగ్గుమన్న మన్యం!

**అశ్వారావుపేటలో మిన్నంటిన న్యాయపోరాటం!**

**ఆదివాసీ బిడ్డకు న్యాయం చేయాలంటూ రగిలిన కొవ్వొత్తుల ర్యాలీ**

**పాలకుల ఉదాసీనతపై సర్వత్రా ఆగ్రహం**

**రాజకీయాలకు అతీతంగా కదంతొక్కిన ప్రజా సంఘాలు, యువత.**






**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** బతుకుదెరువు కోసం నగరానికి వెళ్లి, నర్సుగా సేవలందిస్తూ దారుణ హత్యకు గురైన ములకలపల్లి మండల ఆదివాసీ యువతి శిరీష ఉదంతం ఏజెన్సీ ప్రాంతంలో తీవ్ర ఆగ్రహజ్వాలలు రగిల్చింది. కంటికి రెప్పలా కాపాడాల్సిన వ్యవస్థల వైఫల్యంపై మన్యపు గడ్డ కన్నెర్రజేసింది. నిందితులను కఠినంగా శిక్షించి, బాధితురాలి కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అశ్వారావుపేట మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాలు, విద్యార్థి లోకం, వివిధ రాజకీయ పక్షాల ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల ప్రదర్శన మిన్నంటింది. ?కదంతొక్కిన మన్యం బిడ్డలు రాజకీయ రంగులు, విభేదాలను పక్కనబెట్టి వేలాది మంది ప్రజలు శిరీషకు న్యాయం జరగాలనే ఏకైక లక్ష్యంతో రోడ్లపైకి వచ్చారు. చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని అశ్వారావుపేట పురవీధుల్లో నిర్వహించిన ర్యాలీతో పట్టణం స్తంభించింది. శిరీష మృతికి న్యాయం చేయాలి, హంతకులను ఉరితీయాలంటూ నిరసనకారులు చేసిన నినాదాలతో పురవీధులు దద్దరిల్లాయి.మహిళా భద్రతపై పాలకుల డొల్లతనం ఆడబిడ్డల రక్షణపై ప్రభుత్వాలు చేస్తున్న ప్రకటనలు కేవలం ప్రచారానికే పరిమితమవుతున్నాయని, క్షేత్రస్థాయిలో భద్రత శూన్యమని వక్తలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మారుమూల గిరిజన పల్లె నుంచి నర్సింగ్ విద్యనభ్యసించి, కుటుంబానికి ఆసరాగా నిలిచేందుకు హైదరాబాద్ వెళ్లిన నిరుపేద ఆదివాసీ యువతిని పొట్టనబెట్టుకుంటే, ప్రభుత్వాలు మరియు దర్యాప్తు సంస్థలు వేగంగా స్పందించకపోవడం దారుణమని ధ్వజమెత్తారు. బాధితులు బలహీనులైతే న్యాయం కూడా ఆలస్యమవుతుందా అని ప్రజా సంఘాల నాయకులు ప్రశ్నించారు. ఆదివాసీ సమాజం ప్రధాన డిమాండ్లు శిరీష హత్య కేసుకు సంబంధించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి, నిందితులకు ఉరిశిక్ష లేదా కఠిన యావజ్జీవ శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని?, అన్యాయంగా కడుపుకోత మిగిలిన శిరీష నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే భారీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, నగరాల్లో ఉద్యోగాలు, విద్య కోసం వెళ్లే ఆదివాసీ, బలహీన వర్గాల యువతుల భద్రతపై కఠిన చట్టాలను అమలు చేయాలని, ?ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దునిద్ర వీడి శిరీష కుటుంబానికి పూర్తి న్యాయం చేయకపోతే, ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మారుస్తామని ఆదివాసీ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కేపీ 9వ పాట విడుదల చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

**కేపీ అంటేనే ఓ అద్భుతం.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**జర్నలిస్టు కేపీకి అభిమానుల కళాభివందనం..**

**యుగంధర్ చిత్రంలోని ఒరబ్బా వేసుకున్నా కిల్లి..**

**పాటతో దుమ్ము దులిపిన కేపి**

**అద్భుతంగా చిత్రీకరించిన రాజు మాస్టర్..**

**ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, బాబర్ ఖాన్, తాండ్ర విశాల తదితరులు..**

**పాటకు నిర్మాతగా కేపీ సతీమణి శ్యామల**





**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** ఓ రబ్బా వేసుకున్నా కిళ్ళి.. 70వ దశకంలో విడుదలైన యుగంధర్ చిత్రంలో ఎన్టీఆర్ పాడిన ఈ పాటను ఎవరు మర్చిపోరు.. అలాంటి పాటకు మరోసారి తన అభినయంతో ప్రాణం పోస్తూ జర్నలిస్ట్ కేపీ తన 9వ పాటను విడుదల చేశాడు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై మొబైల్ అడ్డాలో మొదటిసారి పాటను తెరపైన చూపించారు. డాన్స్ మాస్టర్ రాజు నిర్వహణలో గతంలో జర్నలిస్టు కేపీ చేసిన పాటలన్నీ జనాదరణ పొందాయి. అదే రీతిలో వెలుగులోకి వచ్చిన ఈ పాట కూడా చూపర్లను విపరీతంగా ఆకట్టుకుంది. ఈలలు వేస్తూ పాటను చూసి అతిథులు ఆనందాన్ని పొందారు. కెపి సతీమణి శ్యామల ఈ పాటకు నిర్మాతగా వ్యవహరించగా, వర్ధమాన నటి మీను జయసుధ పాత్రలో కనిపించింది. చక్కటి సెట్టింగ్ ల మధ్య పాత తరహాలో కాకుండా ఇప్పటి జనరేషన్ ను ఆకట్టుకునేలా పాటను రూపొందించడం విశేషం. మొబైల్ అడ్డాలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీల నాయకులు, జర్నలిస్టులు, కేపీ మిత్రులు పాల్గొన్నారు.

కేపీ అంటేనే ఓ అద్భుతం..

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ బెదురిపోకుండా ఒకవైపు జర్నలిస్టుగా తన అక్షరాలతో చైతన్యం తెస్తూ, మరోవైపు తరచూ తనలోని కళాకారుడికి పదును పెడుతూ పాట.. మాట.. ఆట.. ఇలా అన్ని రంగాలలో తనదైన ముద్ర వేస్తున్న కేపీ రూటే వేరని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఎన్నో కార్యక్రమాలు ఉన్నప్పటికీ ఈ పాటను తెరమీద చూస్తున్నప్పుడు అన్ని మరిచిపోయి ఆస్వాదించానని పేర్కొన్నారు. ఎందరో మహానటులు నటించి మెప్పించిన పాత పాటలను కొత్తగా చిత్రీకరించి నేటితనానికి అందిస్తున్న కెపికి ఆయన అభినందనలు తెలిపారు, కొందరు కొన్ని మాత్రమే చేయగలరు.. నేను మాట్లాడగలను.. పాట పాడలేను.. కానీ కెపి తలుచుకుంటే ఏదైనా చేయగలడు. అది జర్నలిస్టు కేపీ కి మాత్రమే సాధ్యం.. అంటూ అభినందించారు. ఈ పాటకు నిర్మాతగా వ్యవహరించిన కేపీ సతీమణి శ్యామలను కూడా ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. నిరంతరం కష్టపడి జీవితాన్ని సాగించే కేపీ కుటుంబం ఎప్పుడూ బాగుండాలని కోరుకుంటానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఇలాంటి మంచి మంచి పాటలు కేపీ నుంచి భవిష్యత్తులో కూడా ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

## 7.8 శాతం జీడీపీ వృద్ధి.. ప్రధాని మోదీ నిర్ణయాత్మక విధానాలతోనే సాధ్యమైంది



2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో భారత్ +ఇూ వృద్ధి 7.8 శాతంగా నమోదైంది. ప్రపంచ అనిశ్చితులు, చమురు ధరల ఒడిదుడుకుల మధ్య ఈ వృద్ధి సాధించడం ఆర్థిక వ్యవస్థ బలానికి నిదర్శనమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం 3.6 శాతం, సెకండరీ సెక్టార్ 8.6 శాతం, సర్వీసెస్ 10 శాతం వృద్ధి సాధించాయని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ భారత్ ఆర్థిక వ్యవస్థ వేగంగా ముందుకు సాగుతోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ వాస్తవ జీడీపీ (+ఇూ) 7.8 శాతం వృద్ధి నమోదు చేయడం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి, దేశ ఆర్థిక వ్యవస్థ బలానికి నిదర్శనమని పేర్కొన్నారు.

6.9 శాతం నుంచి 7.8 శాతానికి

2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో నమోదైన 6.9 శాతం వృద్ధితో పోలిస్తే, 2026-27 తొలి త్రైమాసికంలో +ఇూ వృద్ధి 7.8 శాతానికి పెరిగిందని కిషన్‌రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ అనిశ్చితులు, చమురు ధరల ఒడిదుడుకులు, సరఫరా వ్యవస్థలో అంతరాయాలు ఉన్నప్పటికీ భారత్ ఈ స్థాయి వృద్ధిని సాధించడం కీలక పరిణామమని అన్నారు. తొలి త్రైమాసికంలో 7.8 శాతం వృద్ధి సాధించడం గొప్ప విజయమని, ఇది ప్రధాని మోదీ నిర్ణయాత్మక విధానాలపై ఏర్పడిన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

కీలక రంగాల్లోనూ వృద్ధి

దేశ ఆర్థిక వృద్ధి ఒక్క రంగానికే పరిమితం కాలేదని మంత్రి తెలిపారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు 3.6 శాతం వృద్ధిని నమోదు చేయగా, సెకండరీ సెక్టార్ ఏకంగా 8.6 శాతం వృద్ధి సాధించిందన్నారు. సర్వీసెస్ రంగం 10 శాతం వృద్ధితో మరింత ముందంజలో ఉందని తెలిపారు. ముఖ్యంగా ఫైనాన్షియల్, రియల్ ఎస్టేట్, ఐటీ, ప్రొఫెషనల్ సర్వీసెస్ రంగాలు 12.1 శాతం వృద్ధిని నమోదు చేయడం సేవల రంగానికి ఊతమిచ్చిందని చెప్పారు.

వ్యవసాయ రంగంపై ప్రత్యేక ప్రశంసలు

ఎల్‌నినో ప్రభావం సహా ప్రతికూల వాతావరణ పరిస్థితుల మధ్య కూడా వ్యవసాయ రంగం 3.6 శాతం వృద్ధిని సాధించడం సానుకూల పరిణామమని కిషన్‌రెడ్డి అన్నారు. సాగు కార్యకలాపాలు, విత్తనాల వేయడం వంటి ప్రక్రియలు కొనసాగుతున్న నేపథ్యంలో రెండో, మూడో త్రైమాసికాల్లో వ్యవసాయ రంగం మరింత మెరుగైన పనితీరు కనబరిచే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

విమర్శకులకు +ఇూ గణాంకాలే సమాధానం

మౌలిక వసతులు, తయారీ, వ్యవసాయం, సేవలు, పెట్టుబడులు, డిజిటలైజేషన్, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై కేంద్ర ప్రభుత్వం పెట్టిన దృష్టి ఫలితంగానే ఆర్థిక వ్యవస్థ బలపడుతోందని మంత్రి అన్నారు. భారత్ పురోగతిని విమర్శించే వారికి తాజా +ఇూ గణాంకాలు సమాధానమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాజకీయ కథనాల కంటే గణాంకాలు బలంగా మాట్లాడతాయి అని పేర్కొంటూ, దేశ ఆర్థిక పురోగతిని తక్కువ చేసి చూపించే ప్రయత్నాలకు 7.8 శాతం వృద్ధి తగిన సమాధానమని అన్నారు.

వికసిత్ భారత్ లక్ష్యంపై విశ్వాసం

దేశీయ డిమాండ్, మౌలిక వసతుల అభివృద్ధి, సంస్కరణలు, వ్యవసాయ రంగం మెరుగైన పనితీరు కొనసాగితే భారత్ అధిక వృద్ధి బాటలోనే కొనసాగుతుందని కిషన్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. 7.8 శాతం వృద్ధి ఒక్క త్రైమాసిక విజయమే కాదని, 2047 నాటికి వికసిత్ భారత్ సాధించాలన్న ప్రధాని మోదీ లక్ష్యానికి ఇది మరో కీలక అడుగు అని పేర్కొన్నారు.

## కరవు సీమకు కృష్ణమ్మ పరుగులు.. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ ప్రారంభించిన సీఎం





మూడు దశాబ్దాలుగా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలు ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు కల సాకారమైంది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను సీఎం చంద్రబాబు జాతికి అంకితం చేశారు. దోర్నాల మండలం గంటవానిపల్లె వద్ద నల్లమల కొండల్లోని జంట సొరంగాల నుంచి వెలువడిన కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జల హారతి ఇచ్చి స్వాగతించారు. తర్వాత ప్రాజెక్టు తొలిదశ ప్రారంభోత్సవానికి సూచికగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం తన జీవితంలో భావోద్వేగ సందర్భమని చంద్రబాబు పేర్కొన్నారు. 1996 మార్చి 5న ముఖ్యమంత్రిగా తానే ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేశానని, సరిగ్గా 30 ఏళ్ల తర్వాత 2026 ఆగస్టు 31న ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభిస్తున్నానని చెప్పారు. ఆ రోజు చేసిన సంకల్పం.. ఈ రోజు నల్లమల సాగర్‌లో జలసిరిగా మారిందని ఆయన అన్నారు. ఇది భగీరథ ప్రయత్నం.. కొండలు అడ్డు వచ్చినా తొలిచి ముందుకు వెళ్లాం, కరువు నేలకు కృష్ణమ్మను తీసుకొచ్చాం. శ్రీశైలం మల్లన్న సన్నిధి నుంచి బయలుదేరిన కృష్ణమ్మ.. మార్కాపురం చెన్న కేశవుడు కొలువైన నేలకు జలహారతి ఇస్తోందని తెలిపారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించుకుని జల సిరులతో ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు తొడిగామన్నారు. వెలిగొండ బంగారు కొండ అవుతుందని.. ఈ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. మార్కాపురం గడ్డకు, కరువుతో పోరాడిన రైతన్నలకు, ఫ్లోరైడ్ బాధలు భరించిన కుటుంబాలకు, నీటి కోసం ఎదురు చూసి అలసిపోయిన తరాలకు కృష్ణా జలాలతో కొత్త ఊపిరి ఇస్తున్నాం అని సీఎం అన్నారు.

నిర్వాసితుల త్యాగాలకు పాదాభివందనం

వెలిగొండ ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు, గ్రామాలను త్యాగం చేసిన 11 గ్రామాల ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానని సీఎం అన్నారు. రైతుల త్యాగం లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. ప్రాజెక్టు వల్ల లబ్ధి పొందేవారు ఎంత సంతోషంగా ఉంటారో.. నిర్వాసితులు కూడా అంతే సంతోషంగా ఉండాలి. కేవలం 48 రోజుల్లో 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారం అందించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నిర్వాసితుల బాధలు, అవసరాలను గుర్తించి అదనంగా మరో రూ.169 కోట్లు చెల్లిస్తున్నామన్నారు. కటాఫ్ తేదీని పెంచి 18 ఏళ్లు నిండిన యువతకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున అందించామని తెలిపారు.రూ.10,200 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టులో ఇప్పటివరకు రూ.7,983 కోట్లు ఖర్చు చేసి మొదటి దశను పూర్తి చేశాం. 18.8 కిలోమీటర్ల మేర జంట సొరంగాలు, 21.8 కిలోమీటర్ల ఫీడర్ కాలువల పనులు పూర్తి అయ్యాయి. తొలిదశలో భాగంగా నల్లమల సాగర్‌కు 10.70 టీఎంసీల నీటిని తరలిస్తామన్నారు. 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందుతుంది. వెలిగొండ పూర్తయితే ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 30 మండలాల్లో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందుతుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 3.36 లక్షల ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 84 వేల ఎకరాలు, కడప జిల్లాలో 27 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.తీగలేరు కాలువ కింద 62 వేల ఎకరాలు, గొట్టిపడియ కాలువ కింద 9,500 ఎకరాలు, తూర్పు ప్రధాన కాల్వ కింద 3.70 లక్షల ఎకరాల ఆయకట్టు సుస్థిరం అవుతుంది. కృష్ణమ్మ రాకతో పశ్చిమ ప్రకాశంలో ఫ్లోరైడ్ అనే పదం గత చరిత్రగా మిగిలిపోతుంది. వెలిగొండ అంటే ఫ్లోరైడ్ కష్టాలకు ముగింపు. కరువు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర అని ముఖ్యమంత్రి అభివర్ణించారు.మార్కాపురంలోనూ 2028 కృష్ణా పుష్కరాలువెలిగొండ ప్రాజెక్టు మొత్తం పూర్తికావడానికి మరో రూ.1,900 కోట్ల పనులు చేయాల్సి ఉందని చంద్రబాబు తెలిపారు. వెలిగొండ ఫేజ్-2ను కూడా 2028 నాటికి పూర్తి చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారు. మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశామని, రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌లో మార్కాపురాన్ని భాగం చేశామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతాన్ని సమానంగా అభివృద్ధి చేయడమే ఎన్డీఏ విధానమని, రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి సాధిస్తామని స్పష్టం చేశారు.దేశం ఎదుర్కొంటున్న నీటి సమస్యలకు నదుల అనుసంధానమే పరిష్కారమని చంద్రబాబు అన్నారు. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని, 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను అనకాపల్లికి తరలిస్తున్నామని, తదుపరి వంశధార వరకూ తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. దక్షిణ భారతదేశంలో గోదావరి-కావేరి అనుసంధానం జరగాలని, మహానది-గంగానదులను అనుసంధానిస్తే దేశం సుభిక్షంగా మారుతుందని ఆకాంక్షించారు. వచ్చే మూడేళ్లలో 36 ప్రాజెక్టులను పూర్తి చేసేలా ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించామని చెప్పారు. ప్రతి వర్షపు నీటి చుక్కను పొదుపు చేసి భూగర్భజలంగా మార్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 2028లో జరిగే కృష్ణా పుష్కరాలను మార్కాపురంలోనూ వైభవంగా నిర్వహించుకుందామని చంద్రబాబు అన్నారు. గోదావరి జలాలు నల్లమల సాగర్ వరకూ రావాలని, అందుకోసం ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని తెలిపారు. ఓట్లు ఆశించి కాదు.. మార్పు ఆశించి పనిచేస్తున్నామని.. ఎన్నికల కోసం కాదు.. ప్రజల జీవితాలను మార్చేందుకు, భవిష్యత్ తరాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని సీఎం స్పష్టం చేశారు.

# శ్రీముఖి ఆ ఖాళీని భర్తీ చేయగలదా?



బుల్లితెరపై తన చురుకుదనం, ఎనర్జీతో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన శ్రీముఖి, తాజాగా రిలీజైన మా ఇంటి బంగారం సినిమాతో మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. యాంకర్‌గా ఇప్పటికే భారీ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకున్న ఆమె, సినిమాల్లో మాత్రం ఇప్పటివరకు పెద్దగా గుర్తింపు పొందిన క్యారెక్టర్లను అందుకోలేకపోయింది. కానీ ఈ సినిమా పరిస్థితి కొంత భిన్నంగా కనిపిస్తోంది. ఈ సినిమాలో శ్రీముఖికి దక్కిన పాత్ర పెద్దది కాక పోయినా, కథలో తన ఉనికిని స్పష్టంగా చాటు కునేలా ఉండటం విశేషం. ముఖ్యంగా కుటుంబ నేపథ్యంలో సాగే సన్నివేశాల్లో ఆమె చూపించిన నేచురల్ యాక్టింగ్ ఆడియన్స్ ను ఆకట్టు కుంటోంది. గతంలో తెరపై కనిపించినప్పుడు ఎక్కువగా తన టెలివిజన్ ఇమేజ్ ప్రభావం కనిపిం చేదనే అభిప్రాయం ఉండేది. కానీ ఈ సినిమాలో మాత్రం పాత్రకు తగ్గట్టుగా తనను పూర్తిగా మార్చు కుని కనిపించిందనే ప్రశంసలు వినిపిస్తున్నాయి. ఇది శ్రీముఖి కెరీర్‌కు పెద్ద మలుపు అవుతుందా అనే ప్రశ్నకు ఇప్పుడే సమాధానం చెప్పడం కష్టమే కానీ, ఈ సినిమా చూశాక డైరెక్టర్లు, రైటర్స్ కు ఆమె గురించి కొత్త ఆలోచన కలిగించే అవకాశం మాత్రం ఉంది. ముఖ్యంగా ఫ్యామిలీ స్టోరీస్, మధ్యతరగతి నేపథ్య పాత్రలు లేదా హీరోహీరోయిన్ల చుట్టూ తిరిగే ప్రామినెంట్ సపోర్టింగ్ రోల్స్ కోసం శ్రీముఖిని పరిశీలించే అవకాశాలు పెరగొచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇక్కడ మరో ఆసక్తికరమైన అంశం కూడా ఉంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో బలమైన మహిళా క్యారెక్టర్ ఆర్టిస్టుల కొరత గురించి తరచూ చర్చ జరుగుతోంది. ఒకప్పుడు ఫ్యామిలీ మూవీస్ లో కీలకంగా కనిపించిన వారు ఇప్పుడు వయసు పెరిగి పెద్ద వారవడంతో పరిమితంగా మాత్రమే సినిమాలు చేస్తున్నారు. కొత్త తరం నుంచి కూడా ఆ స్థాయిలో గుర్తింపు పొందిన క్యారెక్టర్ ఆర్టిస్టులు పెద్ద సంఖ్యలో కనిపించడం లేదు. దీంతో డైరెక్టర్లు తరచూ ఒకే ముఖాలపై ఆధారపడాల్సి వస్తోంది. అలాంటి సమయంలో ప్రేక్షకులకు పరిచయమైన, నటనపై పట్టున్న, కుటుంబ ప్రేక్షకుల్లో మంచి ఇమేజ్ కలిగిన శ్రీముఖి వంటి నటి ఇండస్ట్రీకి ఉపయోగపడే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆమెకు గ్లామర్ ఇమేజ్ మాత్రమే కాకుండా కామెడీ, ఎమోషనల్ సీన్స్, కుటుంబ కథలలో సహజంగా ఒదిగిపోయే సామర్థ్యం కూడా ఉందని ఈ సినిమా ద్వారా మరోసారి రుజువైందని విశ్లేషకులు చెబుతున్నారు. అందుకే మా ఇంటి బంగారం సినిమా శ్రీముఖికి సక్సెస్ కు మించి, ఆమెను ఓ యాంకర్ గా కాకుండా నటిగా మళ్లీ ఇండస్ట్రీ ముందుకు తీసుకొచ్చి, ఆమెలోని నటనను ప్రూవ్ చేసేలా చేసింది. సరైన పాత్రలు, సరైన దర్శకులు దొరికితే టాలీవుడ్‌లో మహిళా క్యారెక్టర్ ఆర్టిస్టుల విభాగంలో శ్రీముఖి ఒక ప్రత్యేక స్థానం సంపాదించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల్లో చర్చ మొదలైంది. ఈ సినిమా ఆ ప్రయాణానికి తొలి అడుగు అవుతుందేమో చూడాలి.

# 'సేవ్ ద టైగర్స్-3' వెబ్ సిరీస్

రివ్యూ నటీనటులు: ప్రియదర్శి- అభినవ్ గోమఠం- చైతన్యకృష్ణ- పావని గంగిరెడ్డి-జోర్దార్ సుజాత- దేవయాని శర్మ- గంగవ్వ- వెన్నెల కిషోర్- గుండు సుదర్శన్- శ్రీకాంత్ అయ్యంగార్- మిర్చి కిరణ్ తదితరులు.
సంగీతం: వెంకటస్వామి
ఛాయాగ్రహణం: ఎస్. వి.విశ్వేశ్వర్
రచన-ప్రదీప్ అద్వైతం-విజయ్ నమోజు- జి.ఎస్.గౌతమ్
నిర్మాతలు: శివ మేక- సాహితి చింతలపూడి




దర్శకత్వం: శ్రీరామ్ ఎరగం భార్యా బాధితుల కష్టాల నేపథ్యంలో తెలుగులోనే కాదు వివిధ భాషల్లో బోలెడన్ని సినిమాలు వచ్చాయి. పెళ్లిని ఒక బూచిలా.. పెళ్లయిన మహిళల్ని రాకాసుల్లా చూపిస్తూ వినోదాన్ని పండించడం రచయి తలు -దర్శకులకు అలవాటైన వ్యవహారమే. ఐతే ఈ పాత కథా వస్తువునే ఎంచుకున్నప్పటికీ.. జోక్స్ ఎక్కడా హద్దులు దాటకుండా.. మహిళలు సైతం ఎంజాయ్ చేసేలా.. వాళ్ల వైపు నుంచి నుంచి కథను బ్యాలెన్స్ చేస్తూ.. చాలా వరకు లైట్ హార్టెడ్ హ్యూమర్ తో సన్ని వేశాలను నడిపిస్తూ.. అక్క డక్కడా కొంచెం ఎమోషన్ కూడా జోడించి ప్రేక్షకు లను మెప్పించిన సిరీస్.. 'సేవ్ ద టైగర్స్'. ఈ తరహా కథలకు రెండో సీజన్ తీయడానికి ఏముంటుంది అనిపిస్తుంది కానీ.. ఈ టీం మాత్రం సీజన్-2ను సైతం బోర్ కొట్టించకుండానే నడిపించింది. కానీ దీనికి మూడో సీజన్ అంటే.. వర్కవుట్ చేయడం కష్టమే అని.. ఓవర్ డోస్ అయిపోతుందనే సందేహాలే కలిగాయి. కానీ ఈ సారి కథకు ఫాంటసీ ఎలి మెంట్ జోడించి.. మరోసారి ఎంగేజ్ చేసింది టీం. కథ పరంగా వైవిధ్యం తోడవడం.. స్క్రీన్ ప్లేతోనూ మ్యాజిక్ చేయడం.. జోకులు ఎప్పట్లాగే పేలడంతో మరోసారి 'సేవ్ ద టైగర్స్'తో జర్నీ మంచి కాలక్షేపాన్నిస్తుందిట. వ్యాటే సర్ ప్రైజ్ పశు వుల కొట్టానికి అనుకుని ఉండే ఇల్లొద్దు.. గేటెడ్ కమ్యూనిటీకి వెళ్దామని పోరు పెట్టే భార్యతో కొట్లాడే ఘంటా రవి (ప్రియదర్శి).. తాను రైటింగ్ లో కొనసాగాలని అనుకుంటున్నప్పటికీ భార్య అభీష్టం మేరకు అయిష్టంగా ఐటీ ఉద్యోగం చేస్తున్న రాహుల్ (అభినవ్ గోమఠం).. తనకు అక్రమ సంబంధం ఉందని అనుమానించే భార్యతో పోట్లాడుతున్న విక్రమ్ (చైతన్య కృష్ణ)..

ఈ ముగ్గురి జీవితాలు సీజన్-3లో కొత్త మలుపు తీసుకుంటాయి. పెళ్లి అనే బంధంలో తమను ఇరికించాడంటూ స్వర్గలోకంలో ఉన్న ఇంద్రుడిని ఈ ముగ్గురూ తిట్టుకోవడంతో.. వాళ్ల ఆకాంక్షలకు తగ్గట్లే జీవి తాలుంటే ఎలా ఉంటుందో వారికి పరిచయం చేస్తాడు ఇంద్రుడు. మరి ఆ ఆ జీవితాలు వారికి నచ్చాయా.. దాని వల్ల వాళ్ల సంసారాలు బాగు పడ్డాయా.. ఆ జీవితాలనే వారు కోరుకున్నారా లేక పాత వాటికే పరిమితం అయ్యారా అన్న నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. చాలా ఏళ్ల కిందట తమిళంలో '12 బి' అనే సినిమా ఒకటి వచ్చింది. 'కిక్' శ్యామ్ అందులో హీరో. ఒక ఇంటర్వ్యూ కోసం బయల్దేరిన హీరో బస్సు మిస్సయినందుకు ఫీలవుతాడు. ఐతే ఒకవేళ అతనా బస్సు ఎక్కి ఉంటే జీవితం ఎలా ఉండేదో చూపిస్తూ.. ఎక్కకపోవడం వల్ల తన లైఫ్ ఎలా ఉండేదో రెండు కోణాల్లో చూపిస్తాడు అందులో దర్శకుడు. ఇలాంటి కాన్సెప్ట్ హాలీవుడ్ సినిమాల్లోనూ ఉన్నాయి. 'సేవ్ ద టైగర్' రైటర్స్ వాటి నుంచి స్ఫూర్తి పొందారో ఏమో కానీ.. స్ప గమ్మత్తయిన ఆ పాయింటునే ఈ సిరీస్ కు అప్లై చేశారు. దీని వల్ల సిరీస్ కు ఒక కొత్తదనం వచ్చింది. ఏడు ఎపిసోడ్ల పాటు బోర్ కొట్టకుండా ఈ కథను నడిపించడానికి తగ్గ మంచి ముడిసరుకును ఎంచుకున్న రైటర్లు ప్రదీప్ అద్వైతం.. విజయ్ నమోజు.. జి.ఎస్.గౌతమ్ దాని చుట్టూ ఇంట్రెస్టింగ్ సీన్లు రాసుకున్నారు. గత సీజన్లలో మాదిరే మంచి ఫన్ ఉన్న డైలాగులు జోడించారు. ఆర్టిస్టులు అందరూ తమకు అలవాటైన పాత్రల్లో చాలా కాన్ఫిడెంటుగా నటించడం.. మంచి టైమింగ్ తో డైలాగులను పేల్చడంతో సిరీస్ ఎక్కడా బోర్ కొట్టకుండా సాగిపోతుంది. దర్శకుడు శ్రీరామ్ ఎరగం తొలి రెండు సీజన్ల ఫ్లోను అలాగే కంటిన్యూ చేశాడు. తక్కువ నిడివితో సాగిపోయే ఎపిసోడ్లు మంచి కాలక్షేపాన్ని ఇస్తాయి. ఈ సిరీస్ లో సన్నివేశాలు.. డైలాగులు ఎంత లైట్ హార్టెడ్ గా..

ట్రెండీగా ఉంటాయంటే ఇంద్రుడు చిత్రగుప్తుడిని మిస్టర్ గుప్తా అని సంబోధిస్తాడు. ల్యాప్ టాప్ ముందు పెట్టుకుని తన టైంలైన్లోకి వచ్చే వీడియోల గురించి ప్రస్తావిస్తాడు. పురాణ పాత్రలను కూడా ట్రెండీగా ప్రెజెంట్ చేయడం ద్వారా ఎక్కడా ఫన్ తగ్గకుండా చూశారు మేకర్స్. ఐతే కేవలం వినోదంతో సరిపెట్టకుండా.. భార్యాభర్తల మధ్య చిన్న చిన్న సర్దుబాట్లతో ఎలా కాపురాలు చక్కబడతాయనే విషయాన్ని కూడా ప్రభావవంతంగా చెప్పారు. సంబంధిత సన్నివేశాల్లో మెలోడ్రామాతో పిండేయకుండా సింపుల్ సీన్లతోనే ఇవ్వాల్సిన సందేశాన్ని ఇచ్చారు. మొదటి మూడు ఎపిసోడ్లలో కామెడీ ఆకర్షణ అయితే.. చివరి రెండు ఎపిసోడ్లలో ఎమోషన్ బాగా వర్కవుట్ అయింది. అక్కడక్కడా కొన్ని సన్నివేశాలు నెమ్మదించిన భావన కలగడం.. హీరోల డూప్లికేట్లు వచ్చాక కొన్ని చోట్ల సన్నివేశాల్లోని గందరగోళం.. కొన్ని చోట్ల శ్రుతి మించిన బూతులు ఈ సిరీస్ లో చెప్పుకోదగ్గ మైనస్ పాయింట్లు. వాటిని మినహాయిస్తే 'సేవ్ ద టైగర్స్-3' బాగా ఎంగేజ్ చేస్తుంది. కథ పరంగా గత సీజన్ల కంటే ఇది కొత్తగా.. థ్రిల్లింగ్ గా ఉంటుంది. ఆర్టిస్టుల్లో అందరూ పోటీ పడి పెర్ఫామ్ చేశారు. హీరోల పాత్రల గురించైతే చెప్పాల్సిన పని లేదు. ప్రియదర్శి.. అభినవ్.. కృష్ణచైతన్య ముగ్గురూ కూడా తమ పాత్రలతో చెడుగుడు ఆడేశారు. కామెడీ టైమింగ్ విషయంలో ఎవరికి వారే అన్నట్లు అదరగొట్టారు. ముగ్గురూ మంచి సింక్ లో సాగుతూ చేసిన అల్లరి ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తుంది. అందరిలోకి అభినవ్ జోకులు బాగా పేలాయి. పని మనిషితో అతడి కాంబినేషన్ మరోసారి పేలింది. కథానాయికలు జోర్దార్ సుజాత.. పావని గంగిరెడ్డి.. దేవయాని శర్మ కూడా మంచి పెర్ఫామెన్స్ ఇచ్చారు. వెన్నెల కిషోర్ పాత్రను ఇంకొంచెం పొడిగించి ఉంటే బాగుండేదనిపిస్తుంది. గుండు సుదర్శన్.. శ్రీకాంత్ అయ్యంగార్.. మిర్చి కిరణ్ సహా మిగతా ఆర్టిస్టులంతా బాగా చేశారు. రైటర్లతో పాటు దర్శకుడి పనితనానికి ప్రశంసలు దక్కుతాయి. వెంకటస్వామి మ్యూజిక్.. విశ్వేశ్వర్ ఛాయాగ్రహణం బాగా కుదిరాయి. నిర్మాణ విలువలకు ఢోకా లేదు. గత రెండు సీజన్లలాగే 'సేవ్ ద టైగర్స్' మూడో సీజన్ కూడా చక్కటి కాలక్షేపమే.

**చివరగా: టైగర్స్ మళ్లీ గర్జించారు**

**రేటింగ్ - 3/5**



# షోల్డర్ లెస్ అందాలతో గత్తర లేపుతున్న పవన్ కళ్యాణ్ హీరోయిన్!

ప్రముఖ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన యాక్షన్ ఓరియెంటెడ్ చిత్రం ఓజీ. ఈ సినిమాలో కన్మణి పాత్రతో పవన్ కళ్యాణ్ సరసన తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది ప్రియాంక మోహన్. ఈ సినిమాతో పవన్ కళ్యాణ్ హీరోయిన్ గా మరింత పాపులారిటీ సొంతం చేసుకుంది. అలాంటి ఈ ముద్దుగుమ్మ ఒకవైపు వరుస సినిమాలలో అవకాశాలు అందుకుంటూనే మరొకవైపు సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ ఫాలోవర్స్ ను పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగానే ఎప్పటికప్పుడు ఒకవైపు ట్రెడిషనల్ గా మరొకవైపు గ్లామర్ టచ్ తో అటు ఫ్యాషన్ ప్రియులను కూడా ఆకర్షిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా మరో లేటెస్ట్ ట్రెండీ ఔట్ఫిట్ తో ఆడియన్స్ ముందుకు వచ్చింది. షోల్డర్ లెస్ ఫ్రాక్ ధరించి తన అందాలతో మరింత హొయలు పోయింది. ఖారా కపాస్ బ్రాండ్ కి చెందిన ఎల్ వేర్ ఫాల్ 25 కలెక్షన్స్ నుండి ఎంపిక చేసిన స్ట్రక్చర్డ్ ఆక్స్ఫర్డ్ కాటన్ తో డిజైన్ చేసిన నుబ్రా మ్యాక్సీ డ్రెస్ ధరించి తన డ్రెస్ తో అందరి దృష్టిని ఆకట్టుకుంది. మిరమిట్లు గొలిపే ఎరుపు రంగు పూల ప్రింట్లతో డిజైన్ చేసిన ఈ షోల్డర్ లెస్ బ్లాక్ కలర్ మ్యాక్సీ డ్రెస్ ఈమె అందాన్ని ప్రకటింపు చేసింది. ఇకపోతే ఈమె ధరించిన ఈ డ్రెస్ మార్కెట్ రేటు ప్రకారం సుమారుగా రూ.9,770 నుండి రూ.10,855 మధ్య ఉంటుంది. డ్రై క్లీన్ మాత్రమే చేయగలిగే ఇలాంటి లేటెస్ట్ ఔట్ఫిట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చి ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. మొత్తానికి అయితే ప్రియాంక షేర్ చేసిన ఈ లేటెస్ట్ అవుట్ ఫిట్ చూపరులను విపరీతంగా అలరి స్తోంది. ఇకపోతే ఈ మధ్యకాలంలో ప్రియాంక మోహన్ రేంజ్ గ్లోబల్ స్థాయికి పాకి పోయిందని చెప్పాలి. వరుసగా పలు చిత్రాలు చేస్తూ అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆడియన్స్ ను ఆకట్టుకునే ప్రయత్నం




చేస్తున్న ఈమెను కొరియా టూరిజం ఆర్గనైజేషన్ కొరియా టూరిజంకి గౌరవ రాయబారిగా నియమించింది. ముఖ్యంగా కొరియన్ సంస్కృతిని అనుభవ పూర్వక ప్రయాణాలను ప్రోత్సహించడానికి, సౌత్ ఇండియాలో ప్రియాంక మోహన్ కి ఉన్న ప్రజాదారణను ఉపయోగించుకొని.. కొరియా టూరిజంను అభివృద్ధి చెందించడం కోసం దక్షిణ కొరియా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యం గా ఈ ఎంపిక ఈమె నటించిన క్రాస్ కల్చరల్ నెట్ ఫ్లిక్స్ ప్రాజెక్ట్ మేడ్ ఇన్ కొరియా తర్వాతే ఇండియా -దక్షిణ కొరియా మధ్య సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడానికి జరిగినట్లు సమాచారం. ఇక ప్రియాంక మోహన్ చిత్రాల విషయానికి వస్తే.. మేడ్ ఇన్ కొరియా తరువాత తమిళ యాక్షన్ చిత్రం అరసన్ తో పాటు కన్నడ ప్రాజెక్టు 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ వంటి చిత్రాలలో ఈమె నటిస్తోంది.

# నేపోకిడ్ నోరు జారిన ఫలితం.. సోషల్ మీడియాలో పంచ్‌లే పంచ్‌లు!



సామాజిక మాధ్యమాలలో సహజంగానే నేపోకిడ్స్ లేదా నటవారసురాళ్లపై తీవ్ర వ్యతిరేకత నెలకొంది. ప్రతిభావంతులైన ఔట్ సైడర్స్ కి అవకాశాలు రాకపోవడానికి కారకులు అంటూ విమర్శల్ని ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు నేపోకిడ్ ఆలియా చేసిన ఓ కామెంట్ తీవ్ర దుమారం రేపుతోంది. జనం ఆలియాపై రివర్స్ పంచ్‌లతో విరుచుకుపడుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.... బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ తాజాగా ఒక పబ్లిక్ వేదికపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. భారతదేశంలో మహిళా ప్రాధాన్యత కలిగిన యాక్షన్ సినిమాలకు తానే -పయనీర్- (ఆద్యురాలు) అన్నట్లుగా మాట్లాడిన ఒక వీడియో క్లిప్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. సామాజిక మాధ్యమాల వేదికగా ఈ వీడియోపై నెటిజన్లు రకరకాల పంచ్‌లు, సెటైర్లతో దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. వైరల్ అవుతున్న ఈ వీడియోలో ఆలియా భట్.. భారతదేశంలో మహిళా సెంట్రిక్ యాక్షన్ సినిమాలకు తానే పునాది వేసినట్లుగా సోషల్ మీడియాల్లో వచ్చే కామెంట్లను తాను ఎంతో సంతోషంగా అంగీకరించింది. దీంతో నెటిజన్లు నేపో క్వీన్ అంటూ ఎద్దేవా చేస్తున్నారు. యాక్షన్ జానర్‌లో తనకు మించిన వారు లేరన్నట్లుగా ఆలియా ప్రవర్తించడం చూసి... తోటి - సీనియర్ నటీమణులను గౌరవించడం ఆలియాకు అస్సలు తెలియదంటూ నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ సందర్భంగా భారతీయ చలనచిత్ర పరిశ్రమలో యాక్షన్ సినిమాలతో మెప్పించిన ఎందరో దిగ్గజ నటీమణుల పేర్లను నెటిజన్లు గుర్తుచేస్తున్నారు. బ్లాక్ అండ్ వైట్ కాలంలోనే అదిరిపోయే యాక్షన్, భీకరమైన స్టంట్స్‌తో అదరగొట్టిన -ఫియర్‌లెస్ నాడియా- మొదలుకొని... హేమమాలిని, శ్రీదేవి, రేఖ వంటి సీనియర్ స్టార్ల వరకు ఎందరో మహిళా ప్రాధాన్యత కలిగిన చిత్రాల్లో రాణించారని గుర్తుచేస్తున్నారు. ఆలియా కంటే ముందే వీరంతా ఇండస్ట్రీలో సరికొత్త చరిత్ర సృష్టించారని కామెంట్స్ పెడుతున్నారు. అంతేకాకుండా... సమకాలీన నటీమణులైన ప్రియాంక చోప్రా, కంగనా రనౌత్, దీపికా పదుకోన్, సోనాక్షి సిన్హా, కత్రినా కైఫ్, తాప్సీ వంటి వారు కూడా కళ్ళు చెదిరే యాక్షన్ సీన్లతో ప్రేక్షకులను అలరించారని సోషల్ మీడియాలో నెటిజన్లు ఉదాహరణలతో సహా వివరిస్తున్నారు. వీరెవ్వరూ కానట్టు కేవలం ఆలియా భట్ మాత్రమే యాక్షన్ చిత్రాలకు ఆద్యురాలిగా క్రెడిట్ తీసుకోవాలని చూడటం హాస్యాస్పదంగా ఉందని మండిపడుతున్నారు. సాధారణంగానే ఇండస్ట్రీలో నెపోటిజం (వారసత్వం)పై వచ్చే విమర్శల వల్ల ఆలియా భట్ తరచూ వార్తల్లో నిలుస్తుంటుంది. ఇప్పుడు ఏకంగా బాలీవుడ్ చరిత్రనే మార్చేసి... తానే యాక్షన్ సినిమాలకు పయనీర్ అని చెప్పుకోవడం ఈ నేపోకిడ్ అహంకారానికి నిదర్శనమని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. సినిమా ఇండస్ట్రీలో ఎంతో మంది సీనియర్లు సాధించిన విజయాలను కనీసం గుర్తించకుండా ఆలియా ఇలా నోరు జారడంపై సోషల్ మీడియా వేదికగా జనం పంచ్‌ల మీద పంచ్‌లు వేస్తున్నారు. ఆలియా భట్ నటించిన యాక్షన్ ఎంటర్ టైనర్ -ఆల్ఫా- జూలై 3న విడుదల కానుంది. ప్రతిష్ఠాత్మక యష్ రాజ్ ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మించింది. ప్రస్తుతం ప్రమోషన్స్ లో బిజీగా ఉన్న ఆలియా కొన్నిసార్లు హోస్ట్ ప్రశ్నలకు తడబడుతూ ఇలా దొరికిపోతోందన్నమాట!

# గ్లామర్‌కు కొత్త అర్థం... అమైరా బాల్కనీ ఫోటోషూట్ వైరల్!



బాలీవుడ్ నటి అమైరా దస్తూర్ తన సరికొత్త గ్లామరస్ ఫోటోషూట్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. బాల్కనీలో నిలబడి ఆమె ఇచ్చిన మైండ్ బ్లోయింగ్ పోజులు కుర్రకారు గుండెల్లో మంటలు పుట్టిస్తున్నాయి. కేవలం అందంతోనే కాకుండా, "నేను రాయలేని కవిత్వాన్ని జీవిస్తున్నాను" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ కూడా నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫొటోల్లో ఆమె ఎక్స్‌ప్రెసివ్ కళ్లు, నేచురల్ గ్లామర్ చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ఆ విశేషాలు చూద్దాం. అదిరిపోయే అవుట్‌ఫిట్.. కళ్ళు తిప్పుకోలేరు: ఈ హాట్ ఫోటోషూట్‌లో అమైరా వేసుకున్న దుస్తులు చాలా స్టైలిష్‌గా ఉన్నాయి. ఆమె సింపుల్‌గా ఉండే తెల్లటి స్లీవ్‌లెస్ క్రాప్డ్ బ్రాలెట్‌తో పాటు, హై-వేస్టెడ్ లైట్-వాష్ డెనిమ్ షార్ట్స్ ధరించింది. ఈ షార్ట్స్‌కు ఉన్న రగ్గడ్ డిజైన్, పెద్ద పాకెట్స్ ఆమె లుక్‌కు మరింత బోల్డ్ అండ్ ట్రెండీ టచ్ ఇచ్చాయి. ఇక దీనికి తోడు సింపుల్ గోల్డ్ హూప్ ఇయర్ రింగ్స్ పెట్టుకుని, తన వేవీ హెయిర్‌ను వదిలేసి అమైరా దేవకన్యలా మెరిసిపోతోంది. ~ాశ్రీంశీ =ముఁ - మొదటిసారి మెగా క్లిన్ కారా ఫేస్ రివీల్.. వ్యాటే సర్ ప్రైజ్~ాఁజవతీఱంవవఎవత్ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ కామెంట్ల వర్షం: అమైరా ఈ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయడమే ఆలస్యం, నిమిషాల్లోనే వైరల్‌గా మారిపోయాయి. ఆమె లుక్‌కు ఫిదా అయిన అభిమానులు లైకులు, కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. "సూపర్ స్టైల్", "అద్భుతమైన అవుట్‌ఫిట్", "చాలా అందంగా ఉన్నావు", "అమేజింగ్ లుక్" అంటూ నెటిజన్లు రకరకాలుగా కామెంట్లు పెడుతూ సోషల్ మీడియా పేజీలను నింపేస్తున్నారు. ఇక ఈ బాల్కనీ పిక్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ ట్రెండ్ అవుతున్నాయి. ధనుష్ సరసన సూపర్ హిట్ బ్రేక్: అమైరా కెరీర్‌లో అతిపెద్ద బ్రేక్ వచ్చింది మాత్రం సౌత్ సినిమాతోనే. 2015లో కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ సరసన 'అనేగన్' అనే రోమాంటిక్ థ్రిల్లర్‌లో నటించి బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఇక ఈ సినిమాలో ఆమె నటనకు గాను బెస్ట్ డెబ్యూటెంట్ విభాగంలో ప్రతిష్టాత్మక 'సైమా' అవార్డు కూడా దక్కింది. ఆ సినిమాతో సౌత్‌లో ఆమెకు ఫ్యాన్ బేస్ బాగా పెరిగింది. అన్ని భాషల్లోనూ సత్తా చాటుతూ: అమైరా కేవలం హిందీ, తమిళ సినిమాలకే పరిమితం కాలేదు. తెలుగు, పంజాబీ భాషల్లోనూ వరుస సినిమాలు చేస్తూ బిజీగా మారింది. ఇక తెలుగులోనూ మెరిసిన ఈ బ్యూటీ, నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్ మూవీ 'జోగి', ప్రభుదేవాతో 'బఘీర' మరియు 'బంబై మేరీ జాన్' వంటి పాపులర్ వెబ్ సిరీస్‌లలో వైవిధ్యమైన పాత్రలు పోషించి వర్సటైల్ యాక్ట్రెస్‌గా పేరు తెచ్చుకుంది. అలాగే 'పుర్తీలా' వంటి పంజాబీ సినిమాలతో అక్కడి ప్రేక్షకులను కూడా అలరించింది. గ్లామర్ రోల్స్ మాత్రమే కాదు, నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను కూడా చేయగలనని అమైరా దస్తూర్ నిరూపించుకుంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ అటు గ్లామర్ డోస్ పెంచుతూనే, ఇటు కెరీర్‌లో విభిన్న ప్రాజెక్టులతో దూసుకుపోతోంది. ఈ బాల్కనీ ఫోటోషూట్ ద్వారా తనే ఒక కవిత్వంలా మారిపోయిన అమైరా, ముమ్ముందు మరెన్నో మంచి సినిమాలతో ప్రేక్షకులను అలరించాలని, మరిన్ని విజయాలు అందుకోవాలని ఆశిద్దాం.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\